# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES.
## OFFICIAL REPORT

*Twenty third day of the Third Session of*
*The Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 17th September, 1969.
The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### LOANS BY LAND MORTGAGE BANKS

611—

* 1607 Q.—Sri Dhanenkula Narasimham (Udayagiri) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the various purposes for which loans are being advanced through the Land Mortgage Banks at present ; and

(b) whether there is any proposal to reduce the rate of interest on the said loans ?

[The Minister for Finance deputised the Chief Minister and Answered the question.]

Sri K. Vijayabhaskara Reddy :—(a) The purposes for which the Land Mortgage Banks are generally granting loans to the agriculturists are :

(1) Sinking of new wells (dug wells and tube wells) ;

(2) Installation of oil engines including laying pipe lines and other constructions needed for better utilisation of water and construction of sheds ;

(3) Installation of electric motors including pipe lines and other constructions needed for better utilisation of water and construction of sheds ;

(4) Payment of deposit to the Andhra Pradesh State Electricity Board for securing agricultural service connections ;

(5) Tractors and power tillers, other agricultural machinery like mechanical sprayers, sugarcane crushers etc;

(6) Conversion of dry land into wet or irrigable dry under minor and medium irrigation projects and new wells sunk with the loans from the Bank;

(7) Development of old wells, sinking of bores in existing wells and conversion Kutcha wells into pucca wells:

(8) Raising of fruit gardens;

(9) Construction of tobacco barns;

(10) Purchase of sugarcane crushers; mechanical sprayers and Rahats.

(11) Levelling and bunding in wet lands application of pati earth and contour bunding.

(b) No, Sir.

శ్రీ ఆర్. మహానంద (సర్పి):— ఈ అప్పుల పై యింటరెస్టు రేటు ఏమైనా తగ్గించే ఆలోచన వున్నదా? రెండవది— యీ ఫ్రూట్ గార్డెన్స్, యిటు వంటి గార్డెన్స్ పెంచుకోవడానికి అవకాశం కల్పిస్తారా? మూడవది — వారు యిచ్చిన అప్పుతో ఫలానా వస్తువు, ఫలానాచోట కొనుక్కోవాలనే నిబంధన పెట్టకుండా ఎక్కడయినాసరే, ఏ రిక్వైర్డ్ కంపెనీలోనయినాసరే కొనుక్కునే అవకాశం కల్పిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— వడ్డీలేకుండా యిప్పుడు అప్పు యివ్వడం లేదు. తోటలు పెంచుకొనడానికి యిప్పుడు అవకాశం యిస్తున్నారు. మూడవది— నేను యింతకుముందు మనవిచేశాను. డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కన్సల్టేషన్‌తో లాండ్ మార్ట్‌గేజు బాంక్‌వారు అప్రూవ్డ్ లిస్టు తయారు చేస్తారు. అందులో నుండి, ఎవరివద్ద నుండి కొన్నా సరిపోతుంది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :— లాండ్ మార్ట్‌గేజు బాంక్‌వారు డి. సి. లాండ్స్‌లో అయా షెడ్యూల్డు తెగలవారు గత 40 సంవత్సరాల నుండి వారు సాగుచేసుకుంటూ వున్నప్పటికి, వారికిమాత్రం అప్పు యివ్వడంలేదు. ఈ డి. సి. లాండ్స్‌పై గూడ లాండ్ మార్ట్‌గేజు బాంక్స్‌వారు ఋణాలు యిచ్చే ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో వున్నదా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—డి. సి. లాండ్స్‌పై యిప్పుడు కూడ యివ్వకూడదని లేదు. నేను యింతకుముందు చెప్పాను— వాటి సేల్స్ విషయంలో కొంత రెస్ట్రిక్షన్ వున్నది. తిరిగి షెడ్యూల్డు కులాలవారికే అమ్మాలి. పొలాలు మంచివే అయినప్పటికి, ధరలు అంతగా లేవు. ఇప్పుడు వారికి యిస్తున్నారు ఆ పొలాలు, బాగుచేసుకోవడానికి. అది సరిపోవడం లేదు, యింకా ఎక్కువ యివ్వడానికి అవకాశం వున్నదా, గవర్నమెంటు గ్యారంటీ యిచ్చినా? అనేది ఆలోచిస్తుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— మీరు యిచ్చిన లిస్టులో చెప్పిన ప్రకారం యిప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు, పైప్ లైన్ వేసుకోవడానికి యితరత్రా లాండ్ మార్ట్‌గేజు బాంకువారు ఋణాలు యిస్తున్నారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఇప్పుడు యిస్తున్నారు. పైప్‌లైన్స్, లిఫ్ట్ ఇరిగేషను మొదలైనవాటికన్నింటికి యివ్వటకు యిస్తున్నాం.

శ్రీ పి వెంకటరెడ్డి (కనిగిరి) :— మామూలుగా రైతులు నేరుగా డబ్బు యిచ్చి కొనుక్కున్నదానికి, లాండ్ మార్టుగేజు బాంక్‌వారు చెప్పినచోట కొనుక్కున్నదానికి రేటులో నాలుగైదు వందలు భేదం కనబడుతున్నది. గవర్నమెంటు డబ్బు యిచ్చి కొనుక్కోమంటే రైతులు కొనుక్కోకుండా తినేస్తారు అంటున్నారు. నూటికి పదిమంది అట్లా చేశారేమోగాని, చాలామంది రైతులకు యివి అవసరం, వాటిని కొనుక్కోనడానికే వారు అప్పు అడుగుతున్నారు. కాని యీ పద్ధతి వలన వారు చాలా నష్టపడుతున్నారు. ఆ విషయం ఆలోచిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— ఇందులో రైతుకు వచ్చే నష్టమేమున్నదండి? ఏ ఉద్దేశంతో రైతు తీసుకుంటున్నాడో ఆ ఉద్దేశం నెరవేరడం కొరకే యీ పద్ధతి వున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—బావులకు యిస్తున్నాం అన్నారు. నల్గొండవంటి ఎక్కువ బావులు వున్న జిల్లాకు చాలా కొద్దిమొత్తం దీనికొరకు యిచ్చారు. రెండు మూడేళ్ళుగా అక్కడ అప్లికేషన్సు పెండింగుగా వున్నాయి. అటువంటిచోట్ల ఎక్కువ మొత్తం యివ్వడానికి ఆలోచించారా? రెండవది,— యీ ఆయిల్ యింజన్సుకు యితర్రా యిచ్చేదానిలో ఎటువంటి అవాంఛనీయమైన పద్ధతులు లేకుండా త్వరగా వారికి శాంక్షన్ చేసి చెక్ యిచ్చే పద్ధతి ఆలోచిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—త్వరగా యిచ్చే పద్ధతి ఏర్పాటు చేయాలనే మా ఉద్దేశం.

ఒక గౌరవ సభ్యుడు:— పాటినున్న తోలుకోవడానికి ఎంత యిస్తున్నారు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఆ వివరాలు నావద్ద లేవు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం):— కొన్ని రికగ్నయిజు కంపెనీలను చెప్పి, వాటినుండి కొనుక్కోమంటే యీ ఎక్స్‌ప్లాయిటేషను చాలావరకు పోతుంది. లేకపోతే అక్కడవున్న ప్రెసిడెంటు ఆ కంపెనీలతో లాలూచీపడి. చేయడం వలన, రైతులు రెండు మూడు వందల వరకు నష్టపోవడం జరుగుతున్నది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అదే ఆలోచించాము. డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఇంకా కొంతమంది టెక్నికల్ పీపుల్ు ఆలోచించి ఒక లిస్టు అప్రూవ్ చేశారు. సుబ్బయ్యగారు చెప్పింది క్షేము తీసుకుంటాము, కాని అదే విధంగా తక్కిన సభ్యులు చెప్పిన అభిప్రాయాలు కూడా వున్నాయిగదా. రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా అక్కడక్కడ కొన్ని కంప్లైయింట్సు వస్తున్నవి. అవి రాకుండా వుండే పద్ధతి అమలు చేయడం జరుగుతుంది.

శ్రీ టి. సి. రాజన్ (వలమనేరు) :—మంత్రిగారు చెప్పినట్లుగా ఒక లిస్టు అప్రూవ్ చేసినమాట నిజమే. కాని ఆ కంపెనీల రేట్లకు, బయట రేట్లకు నాలుగైదు వందలు తేడా వున్నది. కనీసం దానినైనా కంట్రోలు చేసి ఎటువంటి తేడా లేకుండా వాస్తవమైన రేటుకు వారికి యిచ్చేట్లు చూస్తారా? ఆ ప్రయత్నమైనా చేస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—తప్పకుండా చేస్తారు. ఆ విధంగా వుండడం ఎప్పుడూ న్యాయం కాదు. వారు చెప్పినది వాస్తవమైనట్లయితే తగ్గించడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):— ఇప్పుడు లాండ్ మార్టిగేజ్ బాంకుకు రుణం నిమిత్తం వెళ్ళినప్పుడు ఎన్‌కమ్బరెన్స్ సర్టిఫికెటు కొరకు కొంత డబ్బు పుచ్చుకొంటున్నారు. దీనివలన వారిపైన కొంత భారం పడుతున్నది. కాబట్టి ఎన్‌కమ్బరెన్స్ సర్టిఫికెటు గవర్నమెంటే నేరుగా తెచ్చి రైతులకు యిచ్చి రుణాలు యిచ్చేట్లు ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఎన్‌కమ్బరెన్స్ సర్టిఫికెటు గవర్నమెంట్ ఎట్లా యిస్తుంది? If it is brought to the notice of the higher authorities they will definitely take action.

శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఘనాపూర్):— తెలంగాణా కౌలుదారీ చట్టంలో 48 సెక్షనుకు మార్పు తీసుకురావడం జరిగింది. దాని ప్రకారంగా రక్షిత కౌలుదార్లకు 60 పర్సెంటు వరకు మదుపు పెట్టడానికి వీలువున్నది. ఆ ప్రకారం వెంటనే వారికి లోన్ సౌకర్యం కల్పించడానికి ఏర్పాటుచేస్తారా?

Sri K. Vijaya Bhaskar Reddy :— It will be looked int దీనిని దృష్టిలో పెట్టుకొని చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి (సింగనమాల):— ప్రభుత్వం రికగ్నయిజ్ చేసిన కంపెనీల నుండి మోటార్లు, పరికరాలు కొన్నప్పుడు వారు విపరీతమైన రేట్లు వేస్తున్నారు. అందువలన రైతును స్వయంగా తన యిష్టంవచ్చినచోటినుండి తనకిష్టమొచ్చిన పరికరాన్ని కొనుక్కొనడానికిగాను అతనికే డబ్బు యిస్తే ఎక్కువ వుపయోగకరంగా వుంటుంది. కాబట్టి దానిని సవరించడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— అది యిప్పుడు ఆలోచనలో లే అనుభవంలో చూస్తే— తనకు వుండే తక్కిన యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతు ఆ మొత్తాన్ని అవసరాలకు వుపయోగించుకోవడం కనిపిస్తున్న ఉద్దేశించిన విధంగా, వ్యవసాయానికి మాత్రం యీ మొత్తం వుపయోగపడ లేదు. ఇంక యీ పరికరాలకు సంబంధించి ఏమైనా సూచనలు వుంటే చె వచ్చును. ఇంకా ఇంక్లూడ్ చేయవలసినవి ఏమైనా వుంటే చెప్పవచ్చు.

LOANS FOR THE RYOTS OF KONDAPARTHY VILLAGE

612—

* 645 (7876) Q.—Sri T. Purushotham Rao (Wardhanapet): Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that forty ryots of Kondaparthy village, Warangal taluk and Warangal district applied six months back for loan in Land Mortgage Bank, Warangal;

(b) if so, whether the loans were sanctioned; and

(c) if not, what are the reasons?

Sri K. Vijayabhaskara Reddy :—(a) Yes, Sir. 47 ryots applied for loans.

(b) and (c) :—Loans are reported to have been sanctioned in 42 cases. 5 loan applications were closed on account of defective titles.

RETRENCHMENT OF PROHIBITION GUARDS

613—

* 447 (1955) Q.—Sri R. Mahananda :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that nearly 200 Prohibition guards are retrenched in the month of October, 1968 all over the State;

(b) whether there is any representation by them to the Government to re-absorb them according to seniority of their services;

(c) whether it is a fact that 1965 batch of Prohibition guards are continued in service, ousting 1968 batch people; and

(d) if so, how many are unemployed now?

The Deputy Chief Minister (Sri J.V. Narasinga Rao) :—(a) No, Sir. Only 120 Junior most Prohibition Guards were retrenched.

(b) Government have not received ady representations. But it is reported that the Deputy Commissioner of Excise and Prohibition, Guntur received some representations.

(c) No, Sir.

(d) 20.

ALLOTMENT OF FUNDS TO DENOTIFIED TRIBES

614—

* 856 (2289) Q.—Sri Dhanenkula Narasimham :—Will hon. the Chief Minister be pleased to state:

(a) the amount allotted by the Government to extend help to the denotified tribes during 1967-68; and

(b) the purposes for which the said amount is being utilised?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) :— (a) & (b). The information is laid on the Table of the House.

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE

*(Vide Answer to L. A. Q. No 2289 (Starred) [ *614 ]*

Statxment showing the Amounts provided for the welfare of Denotified tribes during 1957-63 and the purpose for which the same was spent.

| Name of the Scheme. | 1967-68 Allotment. | 1967-68 Expenditure. |
|---|---|---|
| I. *Education* | | |
| (a) Maintenance of Primary Schools. | 2,69,600 | 2,67,127 |
| (b) State Scholarships | 1,57,400 | 1,48,235 |
| (c) Govt. of India Scholarships | 1,40,000 | 1,87,825 |
| (d) Aided Hostels. | 2,02,600 | 1,73,008 |
| (e) Govt. Hostels. | 9,800 | 9,549 |
| II. *Economic Development.* | | |
| (a) Colonies. | 1,85,400 | 1,82,327 |
| *Centrally Sponsored Scheme.* | | |
| 1. Special Schools including construction of School buildings. | 80,000 | 82,078 |
| 2. Govt. of India Scholarships. | — | — |
| 3. Supply of bullocks millch animals, plough and carts. | 42,000 | 32,858 |
| 4. Housing aid. | 75,500 | 77,800 |
| 5. Drinking water Wells. | 42,000 | 45,200 |
| Total .. | 12,10,300 | 11,61,007 |

శ్రీ ఆర్. మహానంద :—అలాట్‌మెంట్సు చాలా తక్కువగా ఉన్నాయి. వాటిలో బులక్స్ కొనడానికి చాలా తక్కువ ఖర్చు చేశారు. స్కాలర్ షిప్స్‌లో అదే విధంగా వున్నది. అసలు యిచ్చినదే తక్కువగా వుంది కాబట్టి యిచ్చిన మొత్తమైనా ఖర్చు అయేటట్లు చూస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఆ సంవత్సరం తక్కువగా వుంది కాని రాను రాను పెరుగుతూ వచ్చింది. ఈ సంవత్సరం 20 లక్షల వరకూ పెంచాము. ఖర్చుకూడా వీలైనంతవరకూ ఎక్కువ పెట్టడానికి చూస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :—కాలనీస్, హౌస్‌లకు సంబంధించి వచ్చింది. కట్టడం ఆలస్యం, కాని త్వరగా పడుతున్నాయి. డీ నోటిఫైడ్ క్లాసెస్‌కు

విధంగా ఖర్చు చేయడం కంటు...బులక్సుకు చాలా తక్కువ ప్రొవిజను వుంది, అది ఎక్కువ చేస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇది 67-68వ సంవత్సరానిది. ఈ సంవత్సరం ప్రొవిజను లక్ష రూపాయలు పెట్టాము.

శ్రీ కె. మునుస్వామి (సత్యవీడు) :— రాష్ట్రంలో డీ నోటిఫైడ్ ట్రైబ్స్‌కు సెపరేట్ హాస్టల్స్ లేవు. వారికోసం జిల్లాకు అధమపక్షం జిల్లాకు నాలుగైదు హాస్టల్స్ అయినా ఓపెన్ చేస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ప్రయివేటు హాస్టల్సు పెట్టినవారికి దాదాపు అన్ని మంజూరు చేస్తున్నాము, ఈ సంవత్సరం జిల్లాకు ఒకటి చొప్పున ప్రత్యేకించి పెట్టాలని నిర్ణయం చేసి, అమలు చేస్తున్నాము.

SEIZURE OF FAKE CURRENCY NOTES AT CUDDAPAH

615—

* 149 (1911) Q.—Sri G. Sivaiah (Puttur) :-Will hon. the Chief Minister be pleased to state:

whether it is a fact that State Police have arrested some persons and confiscated printing material of 100 rupees notes in Cuddapah and Kurnool Districts during the second week of December, 1968 and, if so, the names of the persons involved in the case and the denomination of fake currency notes seized ?

The Minister for Home (Sri J. Vengala Rao) :—No, Sir.

శ్రీ జె. వెంగళరావు :—మన స్టేటులో వున్న పోలీసు అరెస్టు చేయలేదు. బెంగుళూరునుంచి పోలీసువారు వచ్చారు, మన స్టేటు సి. ఐ. డి. వారి సహాయంతో ముగ్గుర్ని అరెస్టు చేశారు. కొన్ని ఫేక్ నోట్సు, కొన్ని బ్లాక్సు పట్టుకున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) .—ఆ కేసు ఏమి అయినది?

శ్రీ జె. వెంగళరావు :—బెంగుళూరులో పోలీసు కేసు రిజిష్టరు చేశారు. అక్కడ యిప్పుడు యీ కేసు నడుస్తోంది.

HOUSES TO WORKERS AT MAHABOOBABAD PANCHAYAT

616—

* 47 (7027) Q.—Sri Teegala Satyanarayana Rao (Mahaboobabad):-Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether any amount has been allotted for the construction of houses to the workers (coolies) under Mahaboobabad Village Panchayat from Central funds ;

(b) if so, the No. of houses constructed ; and

(c) if houses have not been constructed, the purpose for which the said amount has been utilised ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :— (a) A sum of Rs. 20,250/- was advanced during 1962-63 for the construction of 27 houses for sweepers and scavangers.

(b) No houses have been constructed.

(c) The amount was diverted by the Gram Panchayat to meet the expenditure towards the salaries of Gram Panchayat staff.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— 20 వేల రూపాయలు కేటాయించామన్నారు. ఎందుకు కట్టలేదు ?

శ్రీ టి. రామస్వామి :— ఐదు సార్లు టెండర్లు పిలిచారు. ఏ టెండరూ రాలేదు. పంచాయతీబోర్డు వారు మేము స్వయంగా చేయము అని చెప్పారు. ఆ పంచాయతీబోర్డువారు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యింకా ఎక్కువ డబ్బు అడిగారు. ఆ డబ్బుతో 27 ఇండ్లు అవ్వవు, తక్కువ యిండ్లు కడతామంటే ఆయన అంగీకరించలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది కేవలం ఒక పంచాయతీలోనే యిస్తున్నారా ? ఇతర పంచాయతీలకు కూడా యిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— ఈ పంచాయతీకి యిచ్చారు. కొన్ని పంచాయతీలకు యిస్తారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— టెండర్సు పిలవవలసిన అవసరం ఏమి వున్నది. వారే కట్టగలుగుతారు కదా, వారికే యివ్వకూడదా ?

శ్రీ టి. రామస్వామి :— 20 వేల రూపాయల పని కాబట్టి టెండర్సు పిలవాలి. పంచాయతీ బోర్డు కట్టవచ్చు కాని మేము యీ రెస్పాన్సిబిలిటీ తీసుకోము అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— లేక లేక ఎక్కడో ఒక పంచాయతీకి డబ్బు యిచ్చారు. అది ఉపయోగించడానికి రూల్సు ప్రకారం అడ్డం వచ్చింది. లాభం వస్తే కాంట్రాక్టరులు వచ్చేవారు. లాభం రాదు కాబట్టి వారు రాలేదన్నారు. పేదవారికి ఎగగొట్టడమేనా ప్రభుత్వ విధానం ?

శ్రీ టి. రామస్వామి :— పేదవారికి ఇండ్లు కట్టాలనే ఉద్దేశంతోనే యిచ్చారు. వారు కట్టలేకపోయారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :— దీనికి సెంట్రలు గవర్నమెంటు యిచ్చే డబ్బు సరిపోతుందా లేక స్థానికంగావున్న పంచాయతీలు కూడా డబ్బు కేటాయిస్తున్నాయా ?

శ్రీ టి. రామస్వామి :— ఇదంతా సబ్సిడీయే. కాని, ఇంకా డబ్బు పెట్టవలసి వచ్చింది. ఆ పంచాయతీవారు పెట్టలేమన్నారు. అందువల్ల ఇండ్ల సంఖ్య తగ్గించి కడతామంటే మునిసిపల్ అడ్మినిస్ట్రేషను డైరెక్టరుగారు ఒప్పుకోలేదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—ఎన్ని ఇళ్ళు కట్టాలనుకున్నారు?

శ్రీ టి. రామస్వామి :—27.

శ్రీ సి. వెంగయ్య (మార్కాపూర్).—సెంట్రలు గవర్నమెంటునుంచి వచ్చిన 20 వేల రూపాయలూ ఇందుకోసం ఖర్చు పెట్టకుండా వేరే ఉపయోగం చేశామంటున్నారు. ఈ డబ్బు మామూలుగా వచ్చేది కాదు, ఎక్సెప్షనల్‌గా వచ్చింది. సెంట్రలు గవర్నమెంటు యిచ్చినదానికి తోడు స్టేటు గవర్నమెంటు కూడా కొంత డబ్బువేసి యిళ్ళు కట్టించడానికి యిప్పటికైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—ఇది లాప్స అయిపోయింది. ఇది 62-63 సంవత్సరం బాపతు. 66 వరకూ ఎక్సటున్షను యిస్తూ వచ్చారు. తరువాత లాప్స అయిపోయింది.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇట్లా లాప్ చేస్తుంటే పేదలకు ఎట్లా ?

Mr· Speaker :—Tais is a matter which relates to 1962-63' They gave extention upto 1966. Still the houses were not constructed. Then, what is the point ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు వచ్చిన డబ్బే తక్కువ. ఎక్సెక్యూషను చేయడానికి— మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గారు వీలులేదని వ్రాశారు. పంచాయతీవారు చేయం అన్నారు. కాంట్రాక్టరులు రాలేదు. ఈయన వద్దన్నారు. డబ్బు లాప్ అయిపోయింది. ఈ విధంగా అయితే ఎట్లా యింక ?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—20 వేల రూపాయలతో 27 యిళ్ళు కట్టాలిట.

Mr. Speaker :—That is why I am asking the hon. Minister to see that such things do not recur hereafter. That is all that can be done now. How are you going to improve matters· He was not Minister at that time· Now I am asking him to see that such things do not happen hereafter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— అప్పుడు కూడా వీరే వున్నారు మంత్రిగా.

Mr. Speaker :—What else can we do now.

BETTERMENT CHARGES AT LALAGUDA AND TARNAKA

617—

* 125 (1548) Q.—Sri Vavilala Gopalakrishnayya :-Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the Zilla Parishad, Hyderabad is collecting Betterment charges at Lalaguda, Tarnaka area of Hyderabad (East) District for which there is no Gram Panchayat : and

(b) if so, under what provision ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir.

(b) Lalaguda and Tarnaka areas in Hyderabad (East) District have not been constituted into Panchayats. Under section 138 of the Hyderabad District Board s Act, 1956 the Ex. District Boards might impose a special tax for providing amenities to the inhabitants with the permission of the Government. The Zilla Parishad, Hyderabad which is the successor body of the Ex. District Board Hyderabad is collecting betterment charges at a flat rate of Rs. 2/- per square yard from the inhabitants of the Lalaguda and Tarnaka areas for providing roads, water supply and drainage. I have to add Sir, that this matter is under examination of the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—జిల్లా పరిషత్తు యాక్టుతో జిల్లాబోర్డు యాక్టు రద్దు అయిపోయింది. మరి దానిక్రింద వసూలు చేస్తున్నాము అంటారేమిటి ?

శ్రీ టి. రామస్వామి :—జిల్లాపరిషత్తు యాక్టులో వున్న కొన్ని ప్రొవిజన్సు వర్తిస్తాయని గవర్నమెంటు ఆర్డరు వేసింది, అయినప్పటికీ వారు గవర్నమెంటును అడిగారు, ఇది వర్తింపచేయాలని.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ సెక్షను దీనికి వర్తించదు.

శ్రీ టి. రామస్వామి :—ఓల్డు జిల్లాబోర్డు యాక్టులోని సెక్షను 138 ప్రకారం లాండుమీద స్పెషలు టాక్సు వేయడానికి అధికారం వుంది. అది మన రూల్సు ప్రకారం పంచాయతీ సమితికి డెలిగేట్ చేశాము, వారు మేము సక్సెసార్సుము కాబట్టి అధికారం వుంది అనుకున్నారు, అయినప్పటికీ మా యాక్షను రాటిఫై చేయమని గవర్నమెంటును అడిగారు. ఇది ఎగ్జామినేషనులో వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది చాలా ఇల్లీగల్. జిల్లాబోర్డు యాక్టు రద్దు అయిపోయింది. ఎవరూ పర్మిషను యివ్వలేదు. గవర్నమెంటు పర్మిషను లేదు. వారు వసూలు చేశారు. మేము రాటిఫై చేస్తున్నాము అంటే మంత్రిగారు తాము చెప్పిన మాటమీదనే విశ్వాసం లేకుండా మాట్లాడితే ఎట్లా?

శ్రీ టి. రామస్వామి :—ఇది ఎగ్జామినేషనులో వుంది. It is under examination of Government whether Government is empowered to give it retrospectively or not.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇంత ఇల్లీగల్‌గా జరిగితే ఎట్లా ?

Mr. Speaker :—The Government may consult the Legal department and decide the matter once for all as early as possible. It involves interpretation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గుమాస్తా ఎవరో ఇంటర్ ప్రొసీడింగ్సు చేస్తే గవర్నమెంటు మాట్లాడక కూర్చుంటే ఎట్లా ? మనంకూడా చెప్పాలి. జిల్లా పరిషత్తు యాక్టుతో జిల్లాబోర్డు యాక్టు రద్దు అయిపోయింది. జిల్లా పరిషత్తు యాక్టు పోయినతరువాత ఇది వసూలు చేశారు. యాక్టులను తలక్రిందులు చేసిన జనందగ్గర డబ్బు వసూలుచేస్తే ఎట్లా ? ఇది లా ఫూ లేక లా లెస్ లా ఫూ ?

శ్రీ టి. రామస్వామి :—అధ్యక్షులవారు చెప్పినట్లుగా ఎగ్జామిన్ చేస్తున్నాము. Certain provisions of the old District Board Act are made applicable to the Zilla Parishad and Panchayat Samithi is Act. ఆ పర్టిక్యులర్ ప్రొవిజను క్రింద ఎగ్జామిన్ చేసి, లా డిపార్టుమెంటును అడిగి డెసిషను తీసుకుంటాము.

శ్రీ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—ఆ అప్లికబుల్ చేసినవాటిలో సెక్షను 188 వుందా ?

శ్రీ టి. రామస్వామి :—ఉందని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఉందని చెప్పారంటారు ఏమిటి ? ఆక్టులో వుంటే చూపించమనండి.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—31 వేల చిల్లరకు పర్మిషను తీసుకున్నారా అంటే లేదన్నారు. అందులో 3 వేల చిల్లరకు మాత్రమే పర్మిషను తీసుకున్నారని అన్నారు. ఆ ఎక్సెస్ ఎక్స్‌పెండిచరు ఎట్లా లీగల్ అవుతుంది ? వారిపై ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ టి. రామస్వామి :—పంచాయతీ సమితినుంచి వర్క్స్ తీసుకుని కొంత డబ్బు తీసుకోడానికి పర్మిషను తీసుకున్నారు. కలెక్టరు పర్మిషను అవసరం లేదు అనుకోండి. ఇనప్పటికి తీసుకుంటున్నారు. As far as I know, nowhere Collector's permission is absolutely necessary. ఎక్కడా లేదు.

EXPENDITURE INCURRED BY SARPANCH OF MULAKILAPALLI VILLAGE

618—

*18 (5771) Q.—Sri T. Purushothama Rao (Put by Sri B. Ratnasabhapathi):—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that an amount of Rs. 31,127.80 has been spent by the Sarpanch of Mulakilapalli Village, Aswaraopet Samithi, Khammam District;

(b) if so, whether the said expenditure has been incurred with the permission of the Collector;

(c) whether it is a fact that auditors raised an objection that the Sarpanch has spent Rs. 7,834.60 in excess: and

(d) if so, the action taken?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir.

(b) Out of the said expenditure, permission of the Collector, was obtained, only for an amount of Rs. 3,000.

(c) Yes, Sir.

(d) The examiner of Local Fund and Panchayati Raj Accounts, Hyd'bad, in his letter dated 5-8-1968 has stated that the final reports from the Block Development Officer, Aswaraopet and the Executive

Engineer, Z.P., Khammam are still awaited and that on receipt of the said reports, further action will be taken by him.

### DRINKING WATER TO PITHAPURAM

619—

*761 (1760) Q.—Sri Y. Suryanarayana Murthy (Pitha Puram):- Will the hon. Mtnister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that the public of Pithapuram town in East Godavari District are experiencing severe hardships for want of drinking water; and

(b) if so, the steps contemplated by the Government to mitigate the hardship ?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :—(a) Generally there is no scarcity of drinking water in Pithapuram except in Summer Season.

(b) During Summer the silt in the public wells will be removed and water pendals are set up by the municipality. The municipality can avail of the Famine Relief Funds for providing drinking water during summer. Tde Government have also accorded administrative sanction to the Protected Water Supply Scheme of Pithapuram Municipality costing Rs. 20.76 lakhs.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి :—ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయం మంత్రిగారు చెప్పలేదు. అది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—డ్రాఫ్టు నాలుగవ ప్రణాళికలో చేర్చారు. ప్లాన్ ఫైనలైజ్ చేసిన తరువాత టేకప్ చేస్తారు.

శ్రీ ఎస్. గణేశ్వరరావు (రాజోలు) :—స్టేటు ప్లానులో చేర్చారా? కేంద్ర ప్రభుత్వం అంగీకరించారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—నాలుగవ డ్రాఫ్టు ప్లానులో ఉంది. ఇంకా ఫైనలైజ్ కాలేదు.

### ENCROACHMENT FEES

620—

* 223 (64;2) Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) what is the total amount of encroachment fee yet to be collected from the encroachers both in Hyderabad and Secunderabad Municipal Corporation areas upto the year 1968; and

(b) the reasons why all these arrears are accumulating ?

Sri N. Chenchurama Naidu :—(a) A sum of Rs. 1,29,183.71 is due as on 30-6-1969.

(b) The Municipal Corporation of Hyderabad revised the schedule of rates of encroachment fee with effect from 1-4-63 but due to agitation against the enhanced assessment and the demand for

the retention of old rates the Corporation amended the Schedule of rates again in 1967 reducing them considerably, and consequently assessment registers had to be revised which resulted in delay in issuing demand notices and collection of fees.

శ్రీ టి. సి. రాజన్ :—1963 వ సంవత్సరం నుంచి పెండింగ్ ఉంది. దాదాపు లక్ష రూపాయిలు పైచిలుకు. ఈ లెక్కలు వ్రాయడానికి 6–7 సంవత్సరాలు పడుతుందా ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—1963 ఏప్రెలు ఒకటి నుంచి కార్పొరేషను వారు రివైజ్ చేసారు. అది హెచ్చుగా ఉండడంవల్ల కన్సిడర్ చేసి మరల రివైజ్ చేసి దాదాపు పాత రేట్ల ప్రకారం 1-4-67 నుంచి శాంక్షన్ చేస్తారు. ఆ రేట్లు ప్రకారం డిమాండు ఫిక్స్ చేసారు, ఇంకా లక్ష రూపాయిలు రావలసి ఉంది. 65 వేలు వసూలు ఐనది. లక్ష చిల్లర రావలసి ఉంది.

Sri G. Sivaiah :—What kind of encroachments are made in the twin cities and whether they have been evicted from the encroachments ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—కొన్ని ఇవిక్షన్లు చేయబడ్డాయి. రోడ్డు మార్జిన్సు, ఫుట్‌పాత్స్. పయాల్స్ ఇటువంటివి.

MANAGING TRUSTEE OF GANGA BHAVANI TEMPLE

621—

* 36 (6686) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that the Managing Trustee of Ganga Bhavani Temple of Ganga Donakonda has sold away some of the lands of the temple ; and

(b) if so, the value of the lands sold ; whether he got the permission of the Commissioner, Endowments in this regard ?

The Minister for Education deputised the Minister for Endowments and ausurred the question (Sri P. V. Narasimha Rao): — (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :—దేవస్థానానికి సంబంధించిన భూములలో ఈనాం జాస్తి లెక్కలలో తేలుతుంది. అది కూడా దేవునికి రావాలి. దానిని ఇతరులు పట్టా పొందడానికి ప్రయత్నం చేస్తే ధర్మకర్త ఆక్షేపణ చెప్పనందువల్ల పట్టా ఇస్తే దేవస్థానానికి నష్టం కదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—మేనేజింగ్ ట్రస్టీ అమ్మినాడా అని ప్రశ్న. ఆయన అమ్మలేదు. దేవస్థానం భూములు కాక ఇతరంగా ప్రభుత్వానికి సంబంధించిన భూములు వారి ఆధీనంలో ఉన్నాయని సుదిమాన్యం, కొమ్ము సర్వీసెస్, ఇటువంటివి పట్టాలు ఐపోయాయి. అది వారు అమ్ముకున్నారు. మేనేజింగ్ ట్రస్టీకి ఈ భూముల అమ్మకంతో సంబంధం లేదని తెలుస్తున్నది. మేనేజింగ్ ట్రస్టీ బోర్డు వారు తమ ఆధీనంలోనికి మొట్టమొదట సారి తీసుకున్న భూమి 118 ఎకరాలు. 7 ఎకరాలు భూమి మాత్రం తీసుకోలేదు. The presumption

is that these seven acres of land is under a dverse possession. That is being included.

CONSTRUCTION OF CHECK-DAMS IN THE RIVERS

622—

* 545 Q—Sri T. C. Rajan :—Will the hon. Minister for Irrigation be pleased to state :

whether the Government is contemplating to construct check-dams in the rivers, to maintain the table for sub-soil water; and

(b) if so, how many rivers are surveyed ?

Sri S. Sidda Reddy :—

(a) No, Sir,

(b) Does not arise.

శ్రీ టి. సి. రాజన్ :— ప్రభుత్వ దృష్టిలో లేకపోవచ్చును. రాయలసీమలో నీళ్లు పారే నదులు లేవు. వర్షము వచ్చినప్పుడు సరాసరి పోకుండా అక్కడక్కడ మూడు నాలుగు మైళ్లకు ఒకటి కడితే స్టాగ్నేషనువల్ల చుట్టు ప్రక్కల బావులకు నీరు వస్తుంది. దీనికి ఎక్కువ మొత్తం అక్కరలేదు. మైసూరు రాష్ట్రంలో చేస్తున్నారు. రాయలసీమ ఫామిన్ ఇరాడికేషను కోసం దీనిని ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఆలోచిస్తాము.

శ్రీ పి. సుబ్బయ్య :—రాష్ట్రం మొత్తంగా చెరువులు పూడిక పడుతున్నాయి. 10–15 అడుగులు తగ్గుతున్నాయి. చెక్ డిండ్సు విషయం ప్రభుత్వం అందుకు ఆలోచించడం లేదా తెలియదు. శ్రద్ధగా ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అప్పుడే చెప్పాను. ఎంతో శ్రద్ధగా ఆలోచిస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :....అంత సులభంగా చెబితే ఎట్లా చాలా చెరువులలో ఉన్న పూడికను తీయాలంటే ప్రభుత్వం యావత్తు మెషినరీని పెట్టినా తీసివేయడం కష్టం. దీనికి ఏ ఏ మార్గాలు అనుసరిస్తున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—సీరియస్‌గానే ఆలోచిస్తున్నాము. చులకనగా చూడడంలేదు.

Mr. Speaker The Member is not convinced about your sincerety. సులభంగా చెప్పేహారు కాబట్టి సులభంగా దాటివేహారని వారిఉద్దేశ్యం.

శ్రీ మునిస్వామప్ప (వేపంజరి) :— చిత్తూరు జిల్లాలో బంగారుపేట నియోజకవర్గంలో ఇటువంటిది ఎస్టిమేట్సు అయి పెండింగుగా ఉన్నది. డబ్బు లేదంటున్నారు. దానిని ప్రారంభిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—Cheokdans విషయం జనరల్‌గా అడిగిన ప్రశ్నకారికి వచ్చినప్పుడు మీకూ వస్తుంది. అనుమానం అక్కరలేదు.

### RESERVOIR AT ANDHRA IN VIZAG DISTRICT

623—

* 381 (579) Q.—Sri P. Gunnayya :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether the Government have addressed the Central Government regarding the inclusion of the construction of a reservoir near Andhra, Visakhapatnam district in the Fourth Five-Year Plan;

(b) if so, the extent of the ayacut that will come under the said reservoir; and

(c) the estimated expenditure therefor?

Sri S. Sidda Reddy:—(a) No, Sir.

(b) and (c) :—Do not arise.

శ్రీ పి. గున్నయ్య :—చాలా కాలం నుంచి ఆంధ్ర రిజర్వాయరు గవర్నమెంటు పరిశీలనలో ఉంది. దానిని నాలుగవ ప్లానులో చేర్పించడానికి తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇప్పుడు ఆలోచన లేదు.

### ANICUT ON NAGAVALI RIVER

624—

* 383 (581) Q.—Sri P. Gunnayya :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether any investigation pertaining to the construction of an anicut at Panasanandivada over Nagavali river has been conducted in Srikakulam district;

(b) if so, the estimated expenditure therefor; and

(c) the extent of ayacut thereunder?

Sri S. Sidda Reddy :—(a) Investigation was conducted for collecting certain field data in respect of the Panasanandivada Project.

(b) The detailed estimate has not yet been prepared.

(c) The proposed ayacut is about 25,000 acres.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, పనసనందివాడకి శ్రీ సంజీవయ్యగారి ప్రభుత్వంలో ఫౌండేషను స్టోను వేశారు. దాని విషయంలో చాలా మేళ తాళములతో బ్రహ్మాండమైన సభతో వేశారు. ఆ రాయినిపోనీ మేళ తాళాలతో తీసివేస్తారా? లేక తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అధ్యక్షా, తీసివేయాలని కాదు. నీటికి సంబంధించినటువంటి చిక్కులు ఉన్నాయి. పనసనందివాడ ఆనకట్టకు 17 మైళ్ళపైన

ఒక ఆనకట్ట ఉంది. 14 మైళ్ళ క్రింద ఒక ఆనకట్ట ఉంది. క్రింద 33,000 ఎకరాలకు దాదాపు పైన 36,000 ఎకరాలకు నీరు పారుతుంది. ఫౌండేషను వేసేనాడు ఆలోచనకూడా వంశధార రిజర్వాయరు వచ్చిన తరువాత కాలువ తీసుకునివచ్చి నారాయణపురం ఆనకట్టపైన పెట్టి యిప్పుడు నారాయణపురం ఆనకట్ట క్రింద ఏదయితే సాధ్యం అవుతుందో దానిని వంశధార నీళ్ళతో సేద్యము చేసిననాడు ఆ నీటిని మిగిలించి ఆనకట్ట కట్టాలనే ఆలోచన ఉంది. అప్పుడు శంకుస్థాపన చేశారు. వంశధార రాకముందు చేశారు. సదుద్దేశ్యముతో చేశారు. ఇది కావాలంటే వంశధార కావాలి. వంశధార 4 వ ప్లానులో పెట్టి అది కాగానే ఆ నీరు నారాయణపురం ఆనకట్టకు రాంగానే నారాయణపురం ఆనకట్టకు వచ్చేదానిని మిగిలించి అప్పుడు పనసవందివాడకు తీసుకోవలసి ఉంటుంది.

శ్రీ సి. హెచ్. సత్యనారాయణ :—పనసవందివాడ ప్రాజెక్టుకు వంశధార ప్రాజెక్టు రావాలని అన్నారు. నాగావళి నదిలో సువర్ణముఖి కలుస్తున్నది. దానికి మద్దివలస దగ్గర రిజర్వాయరు కట్టాలని ప్రొపోజలు గవర్నమెంటు దగ్గరకు వచ్చింది. అదయినా కన్సిడరుచేసి రిజర్వాయరు కడితే చీపురుపల్లి తాలూకా పాలకొండ సబ్ తాలూకాకు కొంత కలవడానికి అవకాశం ఉంటుంది. ఆ విషయం ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఏదయినా నారాయణపురం ఆనకట్టక్రింద, తోటపల్లి ఆనకట్టక్రింద ప్రస్తుతం సేద్యం అయే భూమికి నష్టంలేని పద్ధతిలో నీళ్ళు ఉంటే తప్పకుండా ఆలోచన చేస్తాము.

## DAM ACROSS KALANGI RIVER

625—

* 525 (2542) Q.—Sri K. Muniswamy :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether there is any proposal with the Government to construct a dam at Sullurpet across the Kalangi river to reserve water for drinking and also for cultivation purposes during summer ;

(b) if so, when; and

(c) if not, the reasons therefor ?

Sri S. Sidda Reddy :—(a) No Sir,

(b) Does not arise in view of answer (a)

(c) The scheme is not feasible as there is no adequate supply of water in Kalangi basin.

శ్రీ కె. మునిస్వామి :—ఎడిక్వేటు వాటరు సప్లయిలేదు కాబట్టి యిది అవసరం. పులికాట్ లేక్‌లో కలిసే ముఖద్వారం ఉన్నట్లుంది. నీటిని లాగేస్తుంది. ఉప్పు నీరు పైకి వస్తుంది. రాష్ట్ర గవర్నమెంటు అంగీకరిస్తే కేంద్రం కట్టడానికి అవకాశం వుంది. దీనిని చేస్తే చాలా లాభం ఉంటుంది.

శ్రీ ఎస్. సిద్దా రెడ్డి :—అంగీకారం కావలస్తే వెంటనే యిస్తాము. అభ్యంతరంలేదు. సీ వాటరు రాకుండా చెక్ డామ్ కావాలంటున్నారు. వేరే ఆలోచిస్తాం.

EXEMPTION OF VEHICLE TAX FOR THE VEHICLES UNDER P. W. DEPT.

626—

* 808 (7472) Q.—Sri Badrivishal Pitti [Put by Sri G. Siviah]:—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether cranes, trailers and heavy transport vehicles owned by the Public Works Department have been exempted from vehicles tax ;

(b) whether these are being made available to private parties on hire; ond

(c) if so, the amount of hire charges derived during the years 1965-66, 1966-67 and 1967-68 respectively ?

Sri S. Sidda Reddy :—(a) Trailers and heavy transport vehicles owned by Public Works Department are exempt from Motor Vehicles tax. Cranes are classified as machinery and not as vehicles.

(b) Yes. without detriment to Government work and at double the hire charges usually charged to other Government Departments, Local Bodies etc.

| (c) | Year : | | Amount : Rs. P. |
|---|---|---|---|
| | 1965–'66 | .. | 13,219.79 |
| | 1966–'67 | .. | 17,254.72 |
| | 1967–'68 | .. | 34.518.27 |

DESILTING OF KANIGIRI RESERVOIR

627—

* 1139 Q.—Sri S. Vemayya [Put by Sri R. Mahananda] :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether there are any proposals with the Government to take up the desilting work in the Kanigiri Reservoir in Nellore district now; and

(b) if not, the reasons therefor ?

Sri S. Sidda Reddy :—(a) No, Sir,

(b) Desilting is very costly and is not resorted to when a reservoir gets silted up.

శ్రీ ఆర్. మహానంద :—డీ సిల్టింగ్ చేయకపోయినందువల్ల పర్మనెంటు ఆయకట్టు దిబ్బలిని మళ్లా తుంగభద్ర నీరు వదిలేశారు. అలా లేకుండా యిన్ ప్ట్యూ ఆఫ్ ది డెవలప్మెంట్ ఏదయినా షేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— కష్టసాధ్యం. వేరే మెథడ్స్ అవలంభించాలి. అందుకని సోమశిల ప్రాజెక్టు ఆలోచనలో ఉంది.

FOOD POISONING OT SEVASADAN, SATTENAPALLY

628—

* 1135, Q.— Sri S. Vemayya (Sarvepalli) :— Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that 70 girls fell ill due to food poisoning on 4-3-1969 at Sevasadan, Sattenpalli, Guntur district ; and

(b) if so, what are the results of the investigation in the matter ?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari :—(a) Yes, Sir,

(b) The analysis results are not quite suggestive of anything of poisonous nature. There were no Cholera Organisims in the water used. There are no diseases producing organisims or chemicals in the milk powder used.

CHILAKAMAMIDIGEDDA PROJECT IN VIZAG. DISTRICT

629—

* 337 (1101) Q.—Sri K. Govinda Rao [Put by Sri P. Subbiah] Will the hon. Minister for Minor Irrigation be pleased to state:

(a) whether the Chilakamamidigedda Project in Paderu taluk, Visakhapatnam district has been opened in August, 1968;

(b) if so, what is the estimated cost of construction;

(c) was the estimate revised so far as canals are concerned:

(d) what is the original rate per unit for construction of canals allowed to the contractor; and

(e) how many units of work has been carried out as per the original rate and the revised rate respectively in respect of the canals?

The Minister for Minor Irrigation (Sri V. Purushothama Reddy):—(a) Yes, Sir.

(b) The revised estimated cost is Rs. 4.31 lakhs including direct and indirect charges.

(c) The estimate was revised for the entire scheme.

(d) The original rate per unit for construction of right side channel is Rs. 48.14 per 1000 cft for the soils hard stiff clay, stiff black cotton and hard red earth.

(e) The quantity executed as per the original agreement rate was 1862 units. The quantity executed in soils other than those contemplated in the original agreement was 218 units and for this work supplemental rates were fixed.

## NAGAVALI WATER FOR SECOND CROP

680—

* 277 (7068) C. Sarvasri M. Venkataraminaidu (Parvathipuram) and Chowdary Satyanarayana:—Will the hon. Minister for Minor Irrigation be pleased to state:

(a) whether there is any proposal with the Government to supply water for second crop from the right canal of Nagavali anicut in Srikakulam district;

(b) if not, the reasons therefor;

(c) whether the zonal system adopted every year to supply water for second crop, through the main channel of the left canal, will be adopted in the case of right canal also: and

(d) the reasons why the water rate for the water supplied through the right canal is higher than that of the water supplied through the left canal?

Sri V. Purshothama Reddy:—(a) No, Sir.

(b) & (c): Water for second crop is being given to the ayacut under the left side channel on zonal basis at the rate of about 4,000 acres every year. The flow in the river during second crop period is just sufficient to feed the zonal ayacut under the left side channel. Hence the question of supply of water to the ayacut under the right side channel in the second crop period has not been considered.

(d) The rates applicable to lands under left channel are comparatively lower than the rates applicable to the lands served by the right side channel as water rates on "Differential water rate basis" are applicable to the lands under the left side channel constructed prior to 1947 and these rates are not applicable to the lands under the right side channel constructed subsequently.

శ్రీ సి. హెచ్. సత్యనారాయణ:—అధ్యక్షా, ఒకే అనకట్టక్రింద ఒక చానలుకి ఒక రేటు, ఒక చానలుకు ఒక రేటు వేయడం సమంజసంకాదు. సరియైన రేటు వేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:—ఎడమ కాలువ 1908 లో తయారయినది. తరువాత 1955 ఆ ప్రాంతంలో కుడి కాలువ పూర్తిగా తయారు కావడం జరిగింది. అప్పుడు 1918 లో రెవిన్యూ బోర్డు ఫిక్సుచేసిన రేటు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ప్రకారం రేట్సు ఎక్కువ చేయడం జరిగింది. ఇది కొంత అసమంజసంగా ఉందని రెవిన్యూ మినిస్టరుగారికి లెటరు వ్రాయాలని అనుకుంటున్నాను. వారు కన్సిడరు చేస్తే బాగుంటుంది.

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker:—Questions and Answers are over. All the 20 questions have been answered and supplementaries allowed within a record time of 39 minutes. Now there are....

Sri G. Sivaiah :- Before you take up the call attentions, I would like to bring to your kind notice one thing, i.e., regarding the advice of the Business Advisory Committee on this programme. We are waiting for many days to express our opinions and difficulties that we are experiencing in our constituencies. I do not know how this Business Advisory Committee came to the conclusion to fix up this programme and the way in which they have fixed up this programme We are here only to express our opinions. But they sis elsewhere and they fixitup. Instead of taking up the Demand on the 18th it has been dragged on to the 18th. Normally we sit for five hours in which 3½ hours only is allotted for the discussion. The time is not sufficient. Whatever it is we have come here to express our difficulties that we have been experiencing in our areas. Either this should be extended or we must be given sufficient time to speak. This is the fault of the Government to call the Assembly on the 15th. They would have called it earlier. Now they have given us only 30 to 40 days and ask us to hurry up. I have got three husbands Sir. The first one is the people in general in my constituency. I am not able to get the time here and you are here as my second husband. Thirdly they do not think of our difficulty by fixing up the time. Kindly help us.

Mr. Speaker :—The days of husbands bossing over the wives have gone. After all, the Business Advisory Committee takes the decisions. We expect every Member of this House to co-operate in fulfilling the items in the agenda. As you know a number of call attention notices have been received. Nearly 20 to 25 call attention notices I am receiving daily but I am trying to cut down the number. The next thing is the number of short notice questions. I am receiving at the rate of 10 to 15. I am allowing only two. Apart from disposing of all these call attention notices as well as the short-notice questions, the time of the House is taken away by the Members one after another getting up and making several queries.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా, ఇది సభ్యులకు తెలియనిది కాదు. తెలుసు. వారికి 10 నిమిషాలు ఇస్తారా లేదా అని వారి పాయింటు. శివయ్య గారు లేచి గలాభా చేస్తే వారికి 10 నిమిషాలు యిస్తారు.

Sri G. Sivaiah :—I am most obedient to the Speaker, Sir.

మిస్టర్ స్పీకర్ :— సాధ్యమైనంతవరకు టైము ఇవ్వడానికి ప్రయత్నము చేస్తున్నాను. అవసరమైతే ఇంకొక 2, 3 రోజులు పెట్టుకొందాము. The Demands cannot be postponed and the Appropriation Bill cannot be postponed beyond 29th.

Sri G. Sivayya :—But we must be given time. It is a Medical subject and we have got many problems. If I do not speak here they may........

Mr. Speaker :- To-day you are going to have 3½ hours for the Medical Demand. Now let us go to the business proper. Now, there are six notices under Rule 74. First one in which Sri Narasimha Reddy and others have given notice.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re* : STRIKE NOTICE SERVED BY THE ANDHRA PRADESH HIGHWAYS EMPLOYEES UNION FOR REALISATION OF THEIR DEMANDS.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :- అధ్యక్షా, మన రాష్ట్రములో హైవేస్ ఎంప్లాయీస్‌కి వున్న ఇబ్బందులగురించి చర్చించడానికి జూన్ 18వ తేదీన ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, చీఫ్ ఇంజనీరు, దానికి సంబంధించిన అధికారులు, మంత్రిగారు సమావేశము అవడము. ఆ సమావేశములో వారి డిమాండ్సు అన్నింటిని ప్రభుత్వముముందు పెట్టడము జరిగింది. ఆ యూనియన్ వారు తీసుకువచ్చిన డిమాండ్సులో అధికభాగమును ఆమోదిస్తూ వాటిని 2 మాసాలులోగా అమలు జరుపుతామని అక్కడ హామీని యివ్వడము జరిగింది. సమావేశము జరిగి 3 మాసాలైనా ఇంతవరకు చర్య తీసుకొనలేదు. 3,855 గాంగు మెన్ పనిచేస్తున్నట్లు వారి దృష్టికి తీసుకొని వచ్చారు. 10 సం. ల నుంచి పని చేస్తున్నా వారిని పెర్మనెంటు చేయలేదు. చేస్తామని అంగీకరించారు. ఇంతవరకు చేయలేదు. సీనియర్ మోస్ట్‌గా వున్న తెలంగాణాలోని 288 రోడ్ ఇనస్పెక్టర్లను ప్రావిన్షియలైజు చేయలేదు. ఈ డిమాండును అమలు జరపాలి. హైవేస్ డిపార్టుమెంటులో సబ్-ఓవర్‌సీర్సుపోస్టులు తెలంగాణాలో వున్నవి. జూనియర్స్‌గా వున్న 54 మందిని రోడ్ ఇనస్పెక్టర్లు లిస్టులో చేర్చడము సరియైనది కాదని చెప్పడము జరిగింది. దాన్నిగురించి కూడ ఆలోచించాలి. మెకానికల్ స్టాఫ్ లారీ డ్రైవర్సు వారు వున్నారు అనేక సంవత్సరాలనుంచి పని చేస్తున్నవారు వున్నారు. అందులో 60 % ప్రావిన్షియలైజేషన్ చేయడానికి అంగీకరించారు. దానిని కూడ అమలు జరుపలేదు. గేంగుమెన్‌కి, మెకానికల్ స్టాఫ్‌కి కొంతమందికి డ్రెస్, సైకిల్ అలవెన్సులు గత సంవత్సరమే ఇస్తామని అంగీకరించారు. మొన్న జరిగిన మీటింగులో కూడ మంత్రిగారు అంగీకరించారు. దానిని ఇంతవరకు అమలు జరుపలేదు. ఈ మధ్య పెంచిన 6 రూపాయల డి.ఎ. వారికి ఎవ్వరికీ ఇవ్వడములేదు. ఒక వేళ యిచ్చినా 50 శాతము మినహా యింపును గవర్నమెంటు చేస్తున్నది. ఆ మినహాయింపు లేకుండా అందరితోపాటు సమానముగా డి. ఎ. ను ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడము జరిగింది. అందులో ఎక్కువ డిమాండ్సును మంత్రిగారు అంగీకరించారు. 2 మాసాలులోగా అమలు చేస్తామని అన్నారు. మొన్ననే ఎంప్లాయీస్ యూనియన్ వారు స్ట్రయిక్ నోటీసు యిచ్చారు 2 మాసాలలోపల అమలు జరుపుతామని చెప్పి అమలు జరుపలేదు. సెప్టెంబరు 28వ తేదీ లోపల అమలు జరుపకపోతే నిరవధిక సమ్మె చేస్తామని నోటీసు యివ్వడము జరిగింది. దానిని గురించి ఏమి చర్య తీసుకొన్నారు. రెయినీ సీజనులో వారు స్ట్రయిక్ చేస్తే ఇబ్బందులకు గురి అవుతారు. కాబట్టి ఈ డిమాండ్సును అమలు జరపాలని కోరుచున్నాను.

The Deputy Chief Minister (Sri J. V. Narsing Rao) :—Sir, the main demands of the Andhra Preadesh Highways Employees Union referred to in the above notice are publication of Part II of Pay Committee Report concerning the technical and work-charged emplo-

yees, payment of difference in D, A., refund of G. P. F , provincialisation of employees, supply of dress etc. Action taken is :

Publication of Part II of the Pay Committee Report

Concerning the Technical and Work-Chargad Employees:

The report is not published but the Finance Department requested the Public Works Department to sent proposals fixing revised scales of pay keeping in view the 26 classifications sanctioned by the Government in G O. No. 173, Finance. dated 13-6-1969. The Chief Engineer, Major Irrigation and General had discussions with the representatives of the Workers' Union on the proposed scales of pay which are under examination of the Government. A decision will be taken soon in this matter.

PAYMENT OF DIFFERENCE IN A. D.

There is a difference of Rs. 4 to 0 between the Dearness allowance of the Workcharged establishment and that of the Government servants in respect of pay drawn upto 140 prior to 1-6-1965. Though subsequent increases in the Dearness allowance were given equally to both the workcharged establishment and the Government servants, the original disparity has not been removed. On the representation of the Highway Employee's Union, the matter is receiving the attent on of the Government.

REFUND OF G. P.F.

Dearness allowance was increased from time to time With reference to all the G. Os. it was ordered by the Government that fifty percent of the increased D. A. should be credited to the Provident fund until futher orders. The demand of the employees for the refund of the fifty percent of the enhanced D. A. which has been withheld towards G. P. F. is under consideration of the Government.

PROVINCIALISATION OF EMPLOYEES:

The question of provincialisation of Gang mazdoors was considered. The Chief Engineers submitted proposals to make permanent the services of 3,825 out of 6,195 gang mazdoors all at a time involving an additional expenditure of Rs. 6' 74, 630. Besides this, the Government have to incur an expenditure of Rs. 72,0-00 per annum on the additional ministerial staff required to maintain the Contributory Provident Fund accounts etc. for the provincialisation of the staff. The Resources and Expenditure Committee defferred the matter as the cost of Ministerial and Accounts staff represented over 10% of the cost of the gang mazdoors themselves' And in view of the fact similar establishments are in existence in other departments also, the proposal has to be considered as a general issue. As regards the Road Transport Inspectors proposals were referred to the Resources and Expenditure Committee while in respect of mechanical staff of workshops like drivers, the proposals are under consideration of the Chief Engineer, Roads & Buildings.

SUPPLY OF DRESS :

The estimated cost involved is Rs. 1,36,040 per annum. It has been agreed and decided that the Workers, Road Inspectors, Drivers and other mechanical workers of Roads and Buildings department should be supplied with dress. But the Finance department have not accepted this proposal due to paucity of funds. However, further action is being pursued for the grant of necessary funds for the supply of dresses, Road Inspectore this year and for others next year.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—ప్రతిసారి కన్సిడర్ చేస్తున్నాము, ఫైనాన్స్ డిపార్టుమెంటు వారికి చెప్పాము. వారు చేస్తున్నారు అని చెబుతున్నారు. ఇది ఎప్పటినుండో జరుగుతున్నది. వారు 28 నుండి సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చారు. వారితో ఈ లోగానే సంప్రదించి సమ్మె విరమింప చేసేట్లు ప్రయత్నిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—వీలైనన్ని ఇదివరకే చేశాము. ఇంకా ఏమైనా వుంటే వారి ప్రతినిధులతో మాట్లాడతాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మేము 7 సంవత్సరాల క్రితం డెప్యూటేషన్ వెడితే ఆలోచిస్తాం అని చెప్పారు. 5 సంవత్సరాల క్రితం చెప్పారు. మొన్న వెడితే మళ్లీ ఆలోచిస్తామనే చెప్పారు. దీనికి ఏదైనా టైమ్ లిమిట్ వున్నదా, వారి జీతాల సంగతి, రెగ్యులరైజేషన్ సంగతి, అన్నీ పాత సంగతులే, అన్నీ పాత డిమాండులే, అందరూ పాత మనుష్యులే, మంత్రులే కొత్తగా వస్తున్నారు. వారి డిమాండుల గురించి ఆలోచించడానికి టైమ్ లిమిట్ ఏమైనా వున్నదా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అన్నీ ఇదివరకే చేశాము. చేస్తున్నాము. ఇది ఎవర్ గోయింగ్ థింగ్.

re :—(i) Need for suspending collection of arrears of land revenue till the next fasli due to adverse seasonal conditions prevailing in the state;

(ii) Scarcity of drinking water in Puttur, Karvetinagaram and other villages due to failure of monsoon.

(iii) Failure of monsoon in Chittor District.

శ్రీ జి. శివయ్య :—అధ్యక్షా, గత తొమ్మిది మాసాలుగా చిత్తూరు జిల్లాలో వర్షాలు లేవు. ఇటీవల కొద్దిగా వర్షాలు వచ్చాయి కాని చాలా కుంటలకు, చెరువులకు నీరు రాలేదు. కొద్దిగా వర్షం కలెక్ట్ అయినా తొమ్మిది మాసాలుగా వర్షాలు లేకపోవడం వల్ల ఆ కొద్ది నీరు ఇంకిపోయింది. మా ఖర్మ ఏమిటో చిత్తూరు జిల్లా ప్రాంతంలో త్రాగటానికి కూడా నీరు లేదు. ఈ రాష్ట్రంలో

ఎక్కువ ఇరిగేషన్ బావులు చిత్తూరు జిల్లాలోనే వున్నాయి. వాటిలో నూటికి తొంభయి బావులు ఎండిపోయాయి. వున్న కొద్ది బావులను లోతు చేయడానికి రైతులు తమ శక్తివంచన లేకుండా కృషి చేసినా ప్రయోజనం లేకుండా పోతున్నది. ఇంకా లోతు చేస్తే తమ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని వారు భయపడుతున్నారు. అక్కడ దారుణమైన పరిస్థితులు వున్నాయి. ప్రభుత్వం కలెక్టర్ల రిపోర్టుల మీద ఆధారపడితే లాభం లేదు. మేము గ్రామాలన్నీ తిరిగి, విషయాలు స్వయంగా తెలుసుకొని ఇక్కడ చెబుతుంటే మేము చెప్పేది నమ్మకుండా కలెక్టర్ల రిపోర్టులను ఆధారం చేసుకొంటామని చెప్పడం మమ్ములను అవమానపర్చటమేనని మనవిచేస్తున్నాను. కలెక్టర్ల మీద ఆధారపడి దేశాన్ని ముందుకు తీసుకుపెడతారా లేక మా మీద ఆధారపడతారా తేల్చుకోవలసివుంది. 1914—17 లో జార్జి చక్రివర్తి తన ప్యాలెస్‌లో కమాండర్‌ను ముందు కూర్చో పెట్టుకొని నా ఆర్మీ అంతా విజయవంతంగా నడుస్తున్నదని చెప్పి దెబ్బతిన్నారు. అట్లాగే ఈ ప్రభుత్వం కూడా కలెక్టర్ల రిపోర్టులు నమ్మి, ప్రజల బాధలు, కష్టాలు తెలుసుకోకుండా వారి రిపోర్టుల మీదనే ఆధారపడతామని చెబితే ఆ నాటి జార్జి చక్రవర్తి మాదిరే ఈ ప్రభుత్వానికి కూడా పతనం తప్పదని 18 లక్షల చిత్తూరు ప్రజలు శపిస్తారని మనవిచేస్తున్నాను. చిత్తూరులో రిలీఫ్ వర్క్స్ ప్రారంభించి సెప్టెంబరు ఆఖరుకు పూర్తిచేస్తాం అన్నారు. ఇంతవరకు బావులకు నీరులేదు. అక్టోబరులో నాట్లువేసినా ఆ పైరు బాగా వుండదని రైతులు ఆశపడుతున్నారు. కనీసం ఫామిన్ వర్క్స్, ఇతరవర్క్స్ అయినా ఎక్స్‌టెండ్ చేయాలని మనవిచేస్తున్నాను. రూరల్ వాటర్ సప్లయి స్కీము క్రింద 1249 స్కిల్ ఒవర్ వర్క్స్. 454 కొత్తబావులు వున్నాయి. వాటికి 29 లక్షల రూపాయలు కావలసివస్తుంది. 1767 మైనర్ ఇరిగేషన్ స్కీములకు 32 లక్షలు కావాలి. ఎబెండెంట్ టాంక్స్‌కు కోటి అయిదు లక్షలు కావాలి. దాదాపు 8000 చెరువులు రెస్టోర్ కావలసివుంది. ఏనాడో విజయనగరం కాలం నాటి చెరువులు ఈనాటివరకు రిపైర్స్ లేకుండా వున్నాయి. వాటికి 15 లక్షల 98 వేల 492 రూపాయలు కావలసివుంది. ఏమైనా మొత్తం మూడుకోట్ల వరకు మాకు కావలసిఉంటుంది కనుక వీటి నన్నిటిని దృష్టిలో వుంచుకొని అక్కడ కావలసిన సహాయం తక్షణం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో ప్రత్యేకంగా ఈ సంవత్సరం కనీవిని ఎరుగని క్షామ పరిస్థితులు ఏర్పడిన సంగతి అందరకూ తెలుసు. ఆగస్టుమాసంలో బోర్డుమెంబరు చిత్తూరు జిల్లాకు వచ్చి పరిస్థితులన్నీ చూశారు. అటువంటి ప్రదేశంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహిస్తే కాని అక్కడ పరిస్థితులు బాగుపడవు. ఈ సెప్టెంబరు నెలలో కూడా అక్కడ రెవిన్యూ కలెక్షన్స్, లోన్స్ కలెక్షన్స్ ఫోర్సుబుల్‌గా చేస్తున్నారు. కరువు

కాటకాలతో మూడు నాలుగు సంవత్సరాల నుండి అవస్థపడుతున్న అక్కడి రైతులవద్ద కలెక్షన్స్ ఈసారికి కూడా పోస్ట్‌పోన్ చేసి వచ్చేఫసలి నుండి వసూలు చేస్తే కొంతయినా బాగుంటుంది. కనుక ప్రభుత్వం ఇప్పుడు వెంటనే కలెక్షన్స్ ఆపించాలని కోరుతున్నాను. అక్కడకొన్ని తాలూకాలలో త్రాగటానికి మంచి నీరు లేదు. కనుక అక్కడ కరువుపనులు వెంటనే కల్పించాలి. వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని శిస్తు వసూళ్లను, లోన్స్ వసూళ్లను వాయిదా వేస్తూ కరువు పనులు వెంటనే మొదలు పెట్టించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో సత్యవీడు నియోజక వర్గంలో విచాక్టూర్ డామ్ చాలా సుదీర్ఘమైన డామ్, దానిలో ఒక్క నీటిచుక్క లేదు. సువర్ణముఖిలో కూడా ఒక చుక్కనీరులేదు. అక్కడ ప్రజలు వలస వెళ్లిపోతున్నారు. అక్కడ అంటువ్యాధులు ప్రబలుతున్నాయని లెటర్స్ వస్తున్నాయి. అక్కడ ఆహార పరిస్థితికూడా చాలా అధ్వాన్నంగా వుంది. వున్న రిస్ట్రిక్షన్స్ వెంటనే తొలగించి అక్కడ కరువు పనులను కొనసాగించి అక్కడి వారికి జీవనభృతి కలిగించాలని కోరుతున్నాను. నీరులేని ప్రాంతాలకు కనీసము ఒక రి అయినా పంపించి బావులను బాగుచేయించి నీరు దానము చేయాలని ప్రార్థిస్తున్నాను.

Sri P. Thimma Reddy:—Sir. in January, 1969 orders were already issued that collection of arrears of Land Revenue, Cesses and loans etc., as may be due from any ryots may be postponed to the extent these are charged on the survey numbers that are granted remission wholly or in part for the agricultural year Fasli No. 1378 due to drought coditions. The Board of Revenue has now reported that the seasonal conditions in all the districts are reported to be normal except for scarcity of drinking water in Chittoor and Tirupathi municipal areas and that the situation does not warrant the issue of orders for the postponement of collection of arrears due to the Government. Further this is not a collection season, collections will commence only after harvest of crops is over. However, the intensive drought *relief programme undertaken since last year has been ordered* to be continued wherever necessary till the end of this month.

యీనెల 28కి చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు అనంతపురం కలక్టర్సును పరిషత్తు చైర్మనును ఆహ్వానించడం జరిగింది. ఆ జిల్లాలకు సంబంధించిన అసెంబ్లి కౌన్సిలు సభ్యులు పార్లమెంటు సభ్యులు కూడ అక్కడ చర్చలో పాల్గొంటారు. అక్కడ సంబంధించిన విషయాలు ప్రభుత్వానికి తెలియచేసేవి ఉంటె సభ్యులు తోడ్పడాలని కోరుతున్నాను.

Sri G, Sivaiah :—The Problem at Chittoor is very serious.

మిస్టర్ స్పీకర్ :—కలక్టర్సు ఉంటారు. Then and there on the spot they are going to decide.

Sri D. Venkatesam :—The Minister was pleased to inform that orders were passed in the month of January that necessary instructions were given to the Revenue Department. I agree..

Mr. Speaker :— In five days they are going to meet.

Sri D. Venkatesam : On the 2&th the Minister has arranged. But in the mean time my request is; these are the ean months. Ryots have no proper food, Sir.

Mr. Speaker :— Within 5 days you can bring it to the notice of the Government and the Collectors.

Sri D. Venkatesham :— I request the Minister to kindly issue instructions to postpone cist collections.

Mr. Speaker : - They will take a decision on the 22nd.

Sri P. Thimma Reddy :—28th Sir.

Mr. Speaker ;—Please consider.

Sri P. Thimma Reddy :—I will find out. Mr. Venkatesham you shall sit with me. We shall find out.

Sri D. Venkatesham :—Even the Village officers were served with show-cause notice for the poor collections Sir. In this connection, I request the Government to kindly issue orders postponing it.

Mr Speaker :—Til/ 28th atleast.

శ్రీ జి. శివయ్య :—ఇప్పుడు పుత్తూరు టౌనులో దక్షిణంగా ఒకేఒక బావి ఉంది. త్రాగునీటిబావులు అన్నీ ఎండిపోయినాయి. ఏమయినా లోతుచేస్తే బావిపడిపోయే పరిస్థితిలో ఉంది. దక్షిణంగా ఉన్న బావికూడా ఎండిపోతోంది ఆదిరెండుమూడు బిందెలనీరుతప్ప సప్లయి చేయడం లేదు. అట్లాగే కార్వేటి నగరం ప్రాంతంగాని వడమాలిగ్రామ ప్రాంతంగాని అన్ని ప్రాంతాలు ఆదేమి ఖర్మమో మా ఖర్మమోగాని త్రాగడాకి కూడ నీరులేదు. ప్రభుత్వం ఒక మెషను పంపారు. అది నాలుగు రోజులు పనిచేస్తే 12 రోజులు నిద్రపోతుంది. పనిచేయడం లేదు. ఆ ప్రాంతం నుంచి మాకు లెటర్సు వస్తున్నాయి, మీరు హైదరాబాదులో ఉన్నారు మాకు త్రాగడానికి నీరులేదు అంటున్నారు. కాబట్టి ప్రభుత్వం అక్కడకు వెళ్లి పరిశీలించి నీటివసతి కల్పించాలి. మంత్రులు ఆ ప్రక్కనుంచే పోతారు. ఒకమిత్రుడు అంటున్నారు తిరుపతినుంచి మద్రాసు వంకెనపోవాలంటే మాద్వారానే పోతుంది. అప్పుడు నిలబెట్టి అడిగితే బాగుంటుందన్నారు. అది ప్రమాదం, కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—శివయ్యగారు సభ్యులు అయినప్పటినుంచే ఈ ఏరియా చాల సఫర్ అవుతున్నది.

శ్రీ జి. శివయ్య :—అది మంత్రివర్గం వచ్చినాక మా ఖర్మఅలా ఉంది.

Sri P. Thimma Reddy :—Chittoor District was severely drought affected last year along with all other 19 districts of the State. The State Government undertook an intensive drought relief programme in chitoor as well as in other districts since 1-10-1968. After a special assessment of the situation in consultation with the Collectors, the Heads of Departments, Members of the Central Team etc., the total allotments made to Chittor District since 1-4-68 upto-date is Rs. 121,89,000. The position has somewhat improved this year in Chittoor district also along with other districts but it is reported that there is drinking water scarcity, particularly in Chittoor and Thirupathi Municipal areas of the district and in Puttur Town. Four drinking water wells have been deepened in Puttur Town and 2 bores have been put up. Last month a rural water scheme was commissioned in Puttur Town resulting in considerable improvement in drinking position. In rural areas, deepening of 20 wells has been completed and deepening of 27 existing wells and 6 new wells are in progress. Drinking water scarcity still prevails in the western parts of Puttur Taluk comprising of Karvetinagar Panchayat Samithi and particularly in Vedurukuppam firka One Helca minor rig has been deployed in that area. Agricultural labour has been fully engaged. There is no truth in the allegation of starvation deaths. The drinking water position has considerable improved in Chittoor district in general. Two Joy rigs from Geological Survey of India and 4 Helco minor rigs of the Argo-Industries Corporation have been deployed in the scarcity areas of Madanapalli, Thirupathi, Renugunta, Puttur and Chittoor areas.

శ్రీ జి. శివయ్య :—గత మాసంలో బావులు త్రవ్వారు. అప్పటినుంచి వర్షాలు లేక అవి కూడ ఎండిపోతున్నాయి. రెండువారాలు అయేసరికి నీరు అడుక్కుపోతున్నది.

re : Denial of medical facilities to the President Panchayat Samithi, Nagar Kurnool while in police custody.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—అధ్యక్షా, పి. డి. ఆక్టులో తెలంగాణా నాయకులను అరస్టు చేస్తున్న సందర్భంలో జులైలో రామచంద్రా రెడ్డిగారు నాగర్ కర్నూలు సమితి అధ్యక్షులు రామిరెడ్డిగారు ప్రజాసమితి అధ్యక్షులు మహబూబ్‌నగర్‌ను అరస్టుచేశారు. ఆ సందర్భంలో మహబూబ్ నగరు దాటి పది మైళ్ళు దాటిన తరువాత ఆ జీప్‌కు అక్సిడెంట్ అయింది. అందులో యీ ఇద్దరుకు తీవ్రమయిన గాయాలు తగిలితే ఉస్మానియా ఆసుపత్రిలో జాయిను చేశారు. రామిరెడ్డిగారికి దెబ్బలు కొంచెం తక్కువగా తగిలాయి. రామచంద్రా రెడ్డిగారికి ఫోటో తీసిన తరువాత ఉస్మానియా ఆసుపత్రిలో రేడియాలజిస్టు ప్రాక్చరు జరిగిందని చెప్పగా పోలీసు మేనేజ్ చేసి ఫ్రాక్చరు జరగలేదని చెప్పి వెంటనే అతనిని హాస్పిటలునుంచి డిశార్జిచేసి శికంద్రాబాదు జైలుకు పంపించారు. తరువాత 7-8 రోజుల తరువాత ప్రక్కఎ ముకలు విరిగి బాగా

ఉబ్బి తీవ్రమయిన బాధకు లోనయ్యారు. తరువాత సికింద్రాబాదు హాస్పటలుకు పంపించారు. అక్కడ ఆస్పత్రిలో డాక్టరు పరీక్షించి ఎనిమిది రిబ్స్ ఫ్రాక్చరు అయినాయి దెబ్బలు తగలలేదనడం ఆశ్చర్యంగా ఉంది అని డాక్టరు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక పొలిటికల్ ఏజిటెషను జరుగుతున్నప్పుడు ఇంత మానవాదరణ లేకుండా ప్రవర్తిస్తే ఎలాగ ? ఇటువంటి ఉద్యమాలు ఇప్పుడే కాదు బ్రిటిషు వారి టైములో కూడ భారతదేశం స్వాతంత్ర్యం గురించి జరిగాయి. నిజాం ప్రభుత్వంలో మేము కూడా చేశాము. ఇంత దమనీయమయినపరిస్థితిలో ఎన్నడూ చేయలేదు. ఇది చాలా విచారకరమయిన విషయం. దీనిపయిన మంత్రిగారు విచారించి దీనికి బాధ్యులయిన వారిని శిక్షించాలి. మంత్రిగారు ఏదైనా పోలీసు ఆఫీసరులు ఇచ్చిన రిపోర్టు చదవడంవలన లాభం లేదు. సమగ్రంగా విచారించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను.

Sri J. Vengala Rao:—Sir, Pursuant to the orders of detention made by the Collector, Mahboobnagar under the Preventive Detention Act 1950, Sri M. Rami Reddy and M. Ramachandra Reddy were detained and sent to Hyderabad on 4th July 1969 for lodging in district jail, Secunderabad. The van in which they were travelling along with the police escort met with an accident between Balanagar and Benegal village because the front spring of the van gave way. The vehicle was dragged to the right side of the road due to which Sri M. Rami Reddy and M. Ramachandra Reddy received minor injuries externally. The Circle Inspector, Mahboobnagar and the driver of the vehicle also received injuries. The Circle Inspector took the injured to the Shadnagar hospital immediately in the R. T. C. Bus and they were given immediate treatment by the military Doctor who was camping at Shadnagar. Their injuries were classified as simple by the army doctor. The ambulance from Mahboobnagar Hospital with a Doctor was sent to Shadnagar immediately on receipt of the wireless message. The detenues were taken immediately to Osmania Hospital, Hyderabad and admitted there. They were not taken to Jail. Both of them were admitted in the District Jail in Secunderabad on 6th July 1969 after discharging from the Osmania General Hospital. In the Hospital the left half of the chest of Sri Ram Chandra Reddy was immobilysed with sticking plaster. X-Ray taken in Osmania General Hospital did not reveal any fracture of the ribs. As he complained of pain even after three or four days, a specialist from Gandhi Hospital examined him on 11th July 1969 and advised the continuance of the plaster After some days the plaster came off by itself and thereafter he did not complain any pain The allegation that Sri M. Rami Reddy and Sri M. Ramchandra Reddy were not provided medical aid is not correct.

మిస్టర్ స్పీకర్ :—ఫ్రాక్చర్ అయిందంటున్నారు. Was any X-Ray taken ?

శ్రీ జె. వెంగళరావు :—ఎక్స్‌రే తీశారు. ఎక్స్‌రేలో ఫ్రాక్చర్ లేదు.

Sri P. Govardhana Reddy ;—I am having the Hospital chit of Sri Rami Reddy, you kindly see it. ఎంత తీవ్రమైన విషయం ఇది. మంత్రిగారు అసలు ఫ్రాక్చర్ యే లేదని చెబుతున్నారు. ఈ ఎక్స్‌రే రిపోర్టు, మన సికిందరాబాద్ హాస్పటల్ రిపోర్టులో నేను మీకు పంపిస్తున్నాను. మీరు దయచేసి చూడండి దాంట్లో క్లియర్‌గా వ్రాశారు —fracture of rib అని.

శ్రీ జె. వెంగళరావు :—నేను డాక్టర్ కాదు. గోవర్ధన్ రెడ్డిగారు డాక్టర్ కాదు. ఎక్స్‌రే రిపోర్టు ఉంది. మెడికల్ ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ ఉంది. వారి దగ్గర ఏమైనా ఉంటే పంపమనండి: చూస్తాను.

Mr. Speaker :—Please send it on.

(The chit was sent to the Hon'ble Speaker at that stage) "Fracture of 8 ribs or something". అని ఉంది. అది చూసి —Please get it examined. I am not able to make out anything out of this. If there has been any negligence on the part of anybody, take action.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అది ఫ్రాక్చర్ అయినది. అది నిజము ఆ టైమ్‌లో నేను హాస్పటల్‌లో ఉన్నాను. ఆయనకు ఫ్రాక్చర్ అయినట్లుగా, ఎవరైతే పోలీసు ఆఫీసర్స్ యీ యాక్సిడెంట్‌లో పడ్డారో వారి కెవరికైనా దెబ్బలు తగిలాయా ?

శ్రీ జె. వెంగళరావు :—సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌కు, కానిస్టేబుల్‌కు దెబ్బలు తగిలాయి; సింపుల్ ఇంజరీస్ అని చదివాను.

*re*: **Alleged insult to the National flag at Jadcharla Town on 15-8-1969.**

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన విషయము. ఎవరో ఒకరు మాట్లాడి మంత్రిగారు రిప్లయి ఇస్తే సరిపోదు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం గురించి నేను వేరే చెప్పనక్కరలేదు. మీరు ఆ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. మాకు ఆ అవకాశం కలుగలేదు. మీరు ఎన్నో త్యాగాలుచేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించారు. ఈ భారత జాతీయ పతాకాన్ని గౌరవించవలసిన డ్యూటీ ప్రతి ఒకరిపైన ఉంది. అగస్టు 15 నాడు భారత జాతీయ పతాకంతోబాటు తెలంగాణా పతాకనుకూడ ఎగురవేయవలసినదిగా తెలంగాణా ప్రజాసమితి డిసైడ్ చేసిన విషయం తమకు తెలుసు. ఆ ఆదేశం ప్రకారం ప్రతిచోట జాతీయ పతాకం ఎగరవేయటం జరిగింది. ఆ విధంగా జడ్చర్ల, కొల్లాపురంలో ఎగరవేయటం జరిగింది. మొత్తం ప్రతిచోట జాతీయ పతాకంతోబాటు తెలంగాణా పతాకంకూడ ఎగరవేయబడిందిగాని—యీ నేషనల్ ఫ్లాగ్ రిమూవ్ చేయబడిన ప్రాంతాలలో మాత్రం ఒక్క జాతీయ పతాకం మాత్రమే ఎగురవేయబడింది. ఎందుచేతనంటె అది చాలా ముఖ్యమైన ప్రాంతం కాబట్టి ప్రజలందరను పిల్చి అక్కడ జాతీయ పతాకం ఎగురవేయటం జరిగింది. కాని పోలీసువారు "మేము ఏమిచేసినా మాకు అడ్డు లేదు; గవర్నమెంటు అన్ని

క్రిమినల్స్‌లో కూడ మమ్మల్ని బేక్ చేస్తుంది" అనే ఉద్దేశ్యంతో, దురహంకారంతో పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టరు — ఆ ఇద్దరు దగ్గరవుండి పోలీసు జమేదార్‌తో ఆ జాతీయ పతాకాన్ని తొలగించారు. ఇది లోకవిదితము. కొల్హాపూర్‌లో నేషనల్ ఫ్లాగ్ రిమూవ్ చేసి దానిని బజార్లలో త్రాడుకట్టి గుంజుకుపోవటం జరిగింది. జడ్‌చర్లలో యీ నేషనల్ ఫ్లాగ్ ఎందుకు రిమూవ్ చేశారని అడిగినవారిపైన కేసులు పెట్టడంజరిగింది. జాతీయ పతాకాన్ని రిమూవ్ చేసి, దానిని ఇన్‌సల్ట్ చేసినవారిపైన చర్యలు తీసుకోకుండా, పోలీసు అధికారులు విద్యార్థులపైన, యువకులపైన కేసులు పెట్టటం జరిగింది. ఇది చాలా అవమానకరమైన విషయము. ఆ జాతీయ పతాకాన్ని రిమూవ్ చేస్తున్న సందర్భంలో ఫోటో తీయబడింది. ఆ ఫోటోలో క్లియర్‌గా పోలీసు ఆఫీసర్స్ జీపుపైన కూర్చున్నట్లు, ఒక పోలీసు ఒక సబ్-ఇన్స్‌స్పెక్టర్ సైకిల్ మోటర్ పైన నిలబడి ఉన్నట్లు పోలీసు జమేదార్ దానిని క్లియర్‌గా రిమూవ్ చేస్తున్నట్లు ఉంది. అక్కడ ఆ జాతీయ పతాకంతోపాటు ఇంకే పతాకం లేదు. ఒక్క జాతీయ పతాకం మాత్రమే ఉంది. ఈ ఫోటో మీకు అందజేస్తున్నాను. దానిని మీరు చూడండి. ఆగస్టు 15 నాడు జాతీయ పతాకం ఎగురవేసేదానికి ప్రతివారికి అధికారం ఉంది. ఆ పతాకాన్ని యీ విధంగా రిమూవ్ చేయడం మంచిది కాదు. దానిపైన వెంటనే అధికారులను సస్పెండ్ చేసి, అవసరమైతే డిస్‌మిస్ చేసి తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. పెద్దలు మీరందరు కలిసి యీ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలొడ్డి జైళ్ళకు వెళ్ళి సంపాదించిన యీ స్వాతంత్ర్యమును ప్రభుత్వం యీ అధికారుల ద్వారా దుర్వినియోగం చేయటం మంచిదికాదు. ఇది క్షమించరాని నేరము. ఈ విషయం వెంటనే మీరు పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్యుతరెడ్డి :— అధ్యక్షా, ఇది చాలా శోచనీయమైన విషయము. 15 ఆగష్టునాడు జాతీయ పతాకం ఎగురవేశారు. జడ్‌చర్ల 25, 30 వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం. అక్కడ ఏ పరిస్థితి ఉన్నదంటే—యీ తొమ్మిది మాసాలు యీ తెలంగాణా ఉద్యమంలో ఎవరు పాల్గొంటున్నారూ వారిని ఏ తీరుగా కట్టుదిట్టంలో తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నది. ఇది ఎవరు చేస్తున్నారనే విషయం చూడబడుతున్నదిగాని, ఏమి చేస్తున్నారన్నది చూడబడటం లేదు. జడ్‌చర్లలో ప్రముఖులు విద్యార్థులు అందరు కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసు—అక్కడ ఏమి పని చేసేది అని కాదు చూస్తున్నది; ఎవరు చేసేవారు అని చూడడం అన్నది ముఖ్యంగా ఉన్నది. ప్రభుత్వం ఏ తీరుగానైనాగాని వీరిని అవమానపర్చాలి, వీరిని ఏదో విధంగా కట్టుదిట్టంలో తీసుకోవాలనే ఉద్దేశ్యంతో రిప్రసివ్ మెజర్స్‌తో వారిపై వత్తిడి తీసుకురావాలనే ఒక ఉద్దేశ్యాన్ని పెట్టుకొని—వీరు ఏమి చేస్తున్నారు—అన్నది ఆ పోలీసువారు ఏమీ చూడలేక పోయారు. అదేనా ఉద్దేశ్యము? లేక వీరిని ఎలాగైనా ప్రజలలో అవమానపర్చాలి అనే ఉద్దేశ్యమా? కాని అక్కడ పతాకాన్ని గుంజుతున్నారు; చీలుస్తున్నారు. అది ఫోటో తీయబడింది. ఇది ప్రజలలో వ్యాపించి

పోయింది. ప్రజలకు అంతా తెలిసిపోయింది. అక్కడ పోలీసుఆపీసర్సకూడా ఉన్నారు. వారి సూపర్‌విజన్‌లో ఈ జాతీయపతాకం రిమూవుచేయటం జరిగిందని ప్రజలకు తెలిసిపోయింది. ఆఫోటోతీసి. దానిని ఎన్‌లార్జ్‌చేసి ప్రతి పల్లికు ప్లేసులో చూపించబడింది. అటువంటి సందర్భంలో ప్రభుత్వం ప్రెస్టేజి క్వశ్చన్ అని, ఎవరిపైననోచేసే రిప్రసివ్ మెజర్సలో ఇదిఒకటి అని, అక్కడ ఉన్న ప్రముఖులను అవమానపరచాలని చేసిన కార్యాన్ని-కప్పిపుచ్చుకొంటూ అక్కడి పోలీసు ఆఫిసర్సను పిర్దుచేసుకొంటూ, ఏమీచర్యలు తీసుకోకపోతే— దీనిపరిణామాలు చాలాతీవ్రంగా ఉంటాయి. ఈ గుడ్డిప్రభుత్వం, చూడలేని వినలేని ప్రభుత్వం యీతీరుగా కప్పిపుచ్చుతే దేశానికి చాలా అన్యాయంచేసిన వారు అవుతారు. ఈవిధంగాచేస్తే నేషనల్ ఫ్లాగును ఇన్‌సల్టు చేసినవారిని ప్రొటెక్టు చేస్తున్నారు అనే అభిప్రాయం ప్రజలలో వ్యాపిస్తుంది. ఇది ప్రెస్టేజ్ క్వశ్చన్ అనిగాని, వీరిని ప్రొటెక్టు చేయాలనిగాని ఆలోచించకుండా, తెలంగాణా ఉద్యమంలో పనిచేస్తున్నవారందరిని అవమానపరచాలని, వారిపై రిప్రసివ్ మెజర్సు తీసుకొని వత్తిడిలోకి తీసుకురావాలని, తమ కట్టుదిట్టంలోకి తీసుకు రావాలనే అభిప్రాయాన్ని వదలుకొని, ప్రభుత్వం ధీంట్లో తగిన చక్కనిచర్యలు తీసుకొని ప్రజలలో విశ్వాసం కలుగజేస్తారని మేము అనుకొంటున్నాము.

శ్రీమతి జె ఈశ్వరీబాయి:—అధ్యక్షా, అగస్టు 15వ తేదీ సిటీలోనే కాకుండా ప్రతి పల్లెటూళ్లోను స్వాతంత్రం దొరికినదినం అని ఎంతోగొప్ప పండుగగా చేసుకుంటున్నాము. స్వాంతత్రంకోసం ఎంతోమంది ప్రాణాలు అర్పితంచేశారు. ఎంతోమంది జైళ్ళకువెళ్లారు. ఎన్నోబాధలు పడ్డారు. 250 సంవత్సరాలు బ్రిటిషువారు మనలను బానిసత్వంలో పెడితే ఆబానిసత్వాన్ని తీసివేయడానికి ఎం తో మం ది, ఎన్నోవిధాల పోరాడి తీసుకువచ్చినటువంటి స్వాతంత్రం. ఆరోజు జాతీయ జెండాతోపాటు తెలంగాణాజండా ఎక్కించారని మామూలు పోలీసువాడువచ్చి ఆ జెం డా ను ఊడబెరుకుతున్నాడు. మీరు యిప్పుడు ఆఫోటోలోచూసి ఉండవచ్చు. ఆఫోటో ప్రింట్ అయితే ప్రతి ఒక్కరికి తెలుస్తుంది. ఇంత అవమానంచేస్తే ప్రభుత్వం యింతవరకు వాళ్లపైన తీసుకొన్న చర్యఏమిటి ? ఇన్‌డిపెండెన్స్‌డేనాడు నేషనల్ ఫ్లాగును ఈవిధంగా గుంజివేస్తున్నారు. పోలీస్ ఆఫిసర్స అంతా నిలబడ్డారు. వారికి బాధ్యత అనేది తెలియదు. ఆఫ్లాగుయొక్క విలువ తెలియదు. కాబట్టి వాళ్లపైన చర్యతీసుకోవాలి. సస్పెండ్‌చేయడంకాదు వాళ్లను డ్యూటీనుంచి రిమూవ్ చేయాలి. కాన్‌స్టేబుల్‌కు ఆర్డరుయిస్తే అతను ఆ ప ని చే స్తా డు. కనుక ఆపోలీసు ఆఫీసరుపైన చర్యతీసుకోవాలి. 15 అగస్టున యిక్కడ వివేకవర్ధని కాలేజి ఆవరణలో మీటింగు జరిగినప్పుడు పోలీసుకు ఆర్డర్స అల్లరులుకాకుండా బైటనే చూడాలి, అని కాని వాళ్ళు లో ప ల కు దూ రి కొట్టడం జరిగింది. పోలీసువారు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టేను చేయాలి only on the road sides. Inspite of that వాళ్ళు యిండ్లలోకూడ దూరి ఆడవాళ్ళు, మగవాళ్లు,

బిడ్డలు అని లేకుండా అవమానం చేస్తున్నారు. కాబట్టి యివన్నీ మీరు కట్టుదిట్టం చేయాలి.

(శ్రీ) లక్ష్మీనరసింహారెడ్డి (జడ్చర్ల) :— అధ్యక్షా, ఆగస్టు 15 వ తేదీ జడ్చర్ల గ్రామంలో మన జాతీయ పతాకం, దానితోపాటు తెలంగాణా పతాకం. అక్కడ లోకల్ సబ్ ఇనస్పెక్టరు, జమేదారు వారంతా కలిసి మొత్తం పతాకాలను తీసివేసి వాటిని రోడ్ పైన గుంజుకొని పోవడం జరిగింది. అక్కడ ముఖ్యమైన వ్యాపారస్థులు, విద్యార్థులు ఈ అన్యాయాన్ని చూడలేక పోలీసు సబ్ ఇనస్పెక్టరును యిదేమి అన్యాయం అని గట్టిగా అడిగిన వెంటనే, అక్కడ యిదివరకు సేల్స్‌టాక్స్ ఆఫీస్ ఏదో కాల్చినారనే నేరం క్రింద ఆరోజు దాదాపు 14, 15 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. కర్నూలు పోయే నేషనల్ హై వే పైననే ఈ చౌరస్తా ఉన్నది. అక్కడ ఈ ఫ్లాగ్‌ను ఎత్తి వేయడం జరిగింది. చాల ఘర్షణ జరిగిన తరువాత పోలీసు జమేదారు ఈ ఫ్లాగ్‌ను చింపడానికి ప్రయత్నం చేస్తున్నాడు, దగ్గరనే ఉన్న ఒక ఫోటోగ్రాఫర్ దగ్గరకు పోయి చెప్పి, ఫోటో తీయించడం జరిగింది. ఆ ఫోటోలో క్లియర్‌గా యున్నది. తెలంగాణా ఫ్లాగ్ అక్కడ లేనేలేదు. అక్కడ కలెక్టరు కూడ వచ్చినాడు. విచారణ చేసినాడు. దానిలో పోలీసు వాళ్లపై నేరం రాకుండా ఏదో రిపోర్టు యిచ్చినట్లు, కొందరు కలెక్టరుకు చెప్పడానికి వచ్చినప్పుడు వాళ్ళను చెప్పనీయకుండా పోలీసువాళ్ళు వాళ్ళ యిష్టం వచ్చిన వాళ్లను తెచ్చి అక్కడ ఉంచి వాళ్ల దగ్గర స్టేటుమెంటు తీసుకోవడం జరిగింది. ఇది కేవలం వట్టి నోటిమాటలు చెప్పడం కాదు. ఫోటో కూడ యున్నది. మీరు దానిని చూసి తగిన చర్య తీసుకుంటే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

Sri J. Vengal Rao:— The Telangana Praja Samiti has issued pamphlet indicating that the National Flag will be hoisted along with the Telangana Flag on 15th August 1969. On 14th August 1969, the Sub-Inspector of Police Jadcherla as a matter of abundant caution advised concerned persons, about the corrupt manner of hoisting the National Flag.

According to the instructions contained in the Flag Code of India, the National Flag should be of a standard size and when flown should occupy the position of honour and be distinctly placed. The damage or the dislevel shall not be displaced and no other flag or bunding shall be placed higher or above or side by side by National Flag from the Flag Mast from which the National Flag is flown. The flag shall not be used in any form of advertishment nor advertisement form passing to the pole from which the flag is flown. Any incorrect display amounts disrespect to the National flag.

On 15 August 1969, at Jedepally, popularly known as Jadcherla centre, the National Flag stitched along with that of a flag indicating Telangana area was hoisted on the same pole despite the advicl of the local official that it would be wrong to to so. The local police who could not bear this kind of incorrect level or damage of the flag to be displayed in the public place, removed it.

They could not have probably detached the other piece attached to the National Flag without further damage to the National Flag. The above action of the police cannot be treated as showing disrespect to the National Flag.
నేషనల్ ఫ్లాగ్ ఎట్లా మనం హాయిస్ట్ చేయాలనేది కోడ్ ఆఫ్ నేషనల్ ఫ్లాగ్‌లో ఉన్నది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి యిస్యూ అయినది. నేషనల్ ఫ్లాగ్ కట్టిన పోస్టు మీద యింకొకటి కట్టడానికి వీలులేదు. ఈ సందర్భంలో వేరే కట్టకుండా ఈ ఫ్లాగ్‌కే తెలంగాణా ఫ్లాగ్ కుట్టి పెట్టడం డిస్‌రెస్‌పెక్ట్. ఏవరు చేస్తువ్నారంటే కోడ్‌కు వ్యతిరేకంగా ఎవరు చేస్తున్నారో వారే డిస్‌రెస్‌పెక్ట్ చేస్తున్నారు. అందువల్ల ఫ్లాగ్ విషయంలో అక్కడ పంచానామా చేసి పెద్దమనుష్యుల ఎదుట ఈ ఫ్లాగ్ రిమూవ్ చేసి కలెక్టరు యొక్క పర్మిషన్ తీసుకొని 16 మంది మీద 124 (ఎ) ఐ. పి. సి. సెక్షన్ క్రింద కేస్ పెట్టబడింది. ఈ ఫ్లాగ్ ఎగ్జిబిట్‌గా కోర్టులో దాఖలు చేయబడింది.

Sri M. Maink Rao (Tandur) :—Is it the instruction given to all the nine districts, may I ask the Home Minister? 9 జిల్లాలలో అన్ని గ్రామాలలో నేషనల్ ఫ్లాగ్ మీద పెట్టి దాని క్రింద తెలంగాణా ఫ్లాగ్ పెట్టినారు. ట్విన్ సిటీస్‌లో అన్ని జాగాలలో జరిగింది. బహుశః హోమ్ మినిస్టరుగారికి తెలుసునో లేదో? ఏ పార్టీ గాని నేషనల్ ఫ్లాగ్ పెట్టి దాని క్రింద ఆ పార్టీ, ఫ్లాగ్ పెడతారు. ఇది ఢిల్లీలో గాని ప్రతి చోట యింటర్ నేషనల్‌గా చూసినా ఎక్కడైనా జరుగుతుంది. అందుకే మేము ప్రజా సమితి నుంచి ఏమి కోరినాము అంటే—First we regard it and we give our respect to our own flag. నేషనల్ ఫ్లాగ్ మీద పెట్టి దాని క్రింద తెలంగాణా ఫ్లాగ్ పెట్టి ఆ ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో ప్రతి జాగాలో జరిగినప్పుడు గవర్నమెంటు ఏమైనా ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చినదా ప్రతి జాగాలో పెట్టెయ్యకూడదని? ముఖ్యంగా జడ్చర్ల విషయంలో స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఏమి ఉన్నాయి? I can establish that the S. P in future is going to get a gold medal awarded from the Home Minister. It is all a pre-planned story. Is it not an insult to the National Flag? తెలంగాణాలోని అన్ని జిల్లాలలో కంటే ఎక్కువగా అన్యాయం, దుర్మార్గం యీ మహబూబ్‌నగర్ యస్. పి. చేస్తున్నాడు. కావాలంటే మీకు పత్రికలద్వారా, ఎవిడెన్స్ చూపిస్తాను. ఫోటోస్ చూపిస్తాను. వారు ప్రి-ప్లేన్ స్టోరి చెబుతున్నారు. పోలీసు డిపార్టుమెంటు తయారు చేసిన ఫాల్స్ కేస్‌ను ఆధారంగా పెట్టుకుని హోమ్ మినిస్టరుగారు యిక్కడ స్టేటుమెంటు చేస్తున్నారు. ఫోర్టీన్త్‌కు ఆ సబ్ ఇనస్పెక్టర్‌కుగాని, సర్కిల్ ఇనస్పెక్టర్‌కు గాని, వారిసెవరినీ కలిసి చెప్పలేదు— యీ ఫ్లాగ్ చేశారనేది. ఇది జరిగిన తరువాత,—ప్రొద్దున్న తొమ్మిది, తొమ్మిదిన్నర గంటలకు ఫ్లాగ్ హోయిస్టింగ్ జరిగిన తరువాత, సర్కిల్ ఇనస్పెక్టర్, డెప్యూ. యస్. పి. జీప్‌లో వచ్చి [illegible]—సర్కిల్ ఇనస్పెక్టర్ మోటార్ సైకిల్‌పై అక్కడ కూర్చుంటాడు [illegible] పోయిన, ఒక సాయిబు నరే, యిది నేషనల్ ఫ్లాగ్, మై సైనికలా [illegible] అని జమేదారు చెబుతున్నాడు

కాని, డి.వై. యస్. పి. కారులో కూర్చుని,—నువ్వు తీస్తావా, లేదా అని అన్నప్పుడు అది నేషనల్ ఫ్లాగ్‌ను ఇన్‌సల్ట్ చేయడం కాదా? అని నేను అడుగుతున్నాను. పాపం, హోమ్ మినిస్టర్‌గారు కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను చదువుతున్నారు. యిక్కడ But we know how the flag should be hoisted and regard it I request that you must take the action if the Government is not going to take action against the officer. I think it is not good for the future. నేషనల్ ఫ్లాగ్‌కు వున్న మర్యాదను యీ గవర్నమెంటు పాటించవలసిన అవసరం లేదా? ఇది చాలా విచిత్రంగా వున్నది. దానికొక స్టోరీ తయారు జేసి. తెలంగాణా ఫ్లాగ్‌ను కుట్టి ఏదో చేస్తున్నారని చెబితే.... తెలంగాణా ప్రజలకు యీ రోజున యీ గవర్నమెంటు పద్ధతి ఏమిటో పూర్తిగా తెలిసిపోయింది. ఈ గవర్నమెంటుకు నేషనల్ ఫ్లాగ్ అంటే ఎంత గౌరవం, అభిమానం వున్నదో తెలిసిపోయింది.

Mr. Speaker :—No further discussion.

శ్రీ పి. గోవర్థనరెడ్డి :—ఇదివరకు మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటు ఒకటి వున్నది. ముందు ఫ్రాక్చర్ కాలేదు, హాస్పిటల్‌కు తీసుకువెళ్ళిన తర్వాత అయిందని.... ఏ హౌస్ అయితే ప్రజల యొక్క రెస్పెక్ట్‌ను కాపాడవలసివున్నదో, ఆ హౌస్ యిటువంటి తీవ్ర విషయాలను చర్చించకుండా, దానిపై అవసరమైన చర్యలను తీసుకోకుండా దాట వేసినట్లయితే ముందు ముందు తీవ్రమైన పరిణామాలు ఏర్పడతాయని మనవి జేస్తున్నాను. మంత్రిగారు యీ విషయాలను పాసాన్ చేయడం ఎంత మాత్రం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ :—ఇందులో పాసాన్ చేయడమనేదేమీ లేదు; వారి స్టేటుమెంటు ప్రకారంగా పదహారుమందిపైన కోర్టులలో కేసు పెట్టారు; నేషనల్ ఫ్లాగ్‌కు తెలంగాణా ఫ్లాగ్‌ను కుట్టారనే మెటీరియల్ ఆబ్జెక్టుగా కోర్టులో విచారణ జరిపిస్తున్నారని చెప్పారు, వారు పెట్టిన కేసు న్యాయమైన కేసు కాదని, ఇదంతా కల్పన చేశారని వారు ఆ విధంగా తీర్పు యిస్తే, గవర్నమెంటు తప్పకుండా అందుకు బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటుంది.

శ్రీ పి. గోవర్థనరెడ్డి :—మనవద్ద ఫోటో వున్నది.

మిస్టర్ స్పీకర్ —దానిని మీరు కోర్టులో ఫైల్ చేయవచ్చు. You can prove that in the court. These people will be held liable for having displayed disrespect to the National Flag. Anyhow the matter is sub-judice. It is pending before the Court.

శ్రీ.పి. గోవర్థనరెడ్డి :—ఈ కేసు సర్వాబద్ధం, యిది జరగలేదని.......

మిస్టర్ స్పీకర్ :—కోర్టువారు గనుక యిది సర్వాబద్ధం అని కొట్టివేస్తే I will call upon the Government to take action against all these people. When the case is sub judice, no action can be taken by the Government. How can they take action?

శ్రీ బి. రత్నసభాపతి :—ఇది ఎట్లా సబ్జుడిస్ అవుతుందండి? వీళ్ళ ఎలిగేషన్ పోలీసువారు నేషనల్ ఫ్లాగ్‌ను డిస్‌క్రెడిట్ చేసి, క్రిందకు లాగేశారని. వారు కేసు పెట్టింది నేషనల్ ఫ్లాగ్‌తో పాటు తెలంగాణా ఫ్లాగ్‌ను కలిపి కుట్టారని. The matter now in discussion in the Assembly does not pertain to the case that has been filed against them.

Mr. Speaker : —You are confusing one with the other. The version of these people is that the Telangana flag was not stitched to the National Flag. They are denying it. Whereas, version of the Government is that both of them were statched together and was being flown. That of course amounts to an offence under particular provision of law. They have not only filed a charge sheet but they have sent this flag as a material object. మీరు చెప్పినట్లుగా, నేషనల్ ఫ్లాగ్‌ను వారు లాక్కొని అగౌరవపరిచారూ అని అంటే........Naturally all those police people will be held liable not only for disciplinary action by the Government but also for an offence punishable under the same offence. Now it is pending before the court. These people have got to prove that what the police have put up in the case is not correct.

Shri B. Ratna Sabhapati :—The subject under discussion is not the same matter that is before the Court.

Mr. Speaker :—They are only denying the allegations of the Government. They say it is not proved. Whereas the Government says not Government actually the Police people, say that what they say is not correct. but this is cerrect, Whether which version is correct is to be decided by the Court.

శ్రీ బి. రత్నసభాపతి :—వారు కోర్టులో ఎప్పుడు ఫైల్ చేశారు?

మిస్టర్ స్పీకర్ :—కోర్టులో కేసు ఎప్పుడు పెట్టారు? అని వారు అడుగుతున్నారు.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కొడంగల్) :—అసలు కేసు ఏమని పెట్టారు? దానికి, దీనికి సంబంధం వున్నదా?

Sri J. Vengala Rao :—The case was registered as case No. 55/69 under Sec. 144 I.P.C. and 16 accused were in this case.

మిస్టర్ స్పీకర్ :—చార్జుషీటు ఎప్పుడు పెట్టారు?

శ్రీ జె. వెంగళరావు :—పదిహేనునాడే పెట్టి వుంటారు. చార్జిషీటు ఎప్పుడు పెట్టారో నావద్ద ఇన్‌ఫర్మేషన్ లేదు.

Mr. Speaker :—I ask the Home Minister to depute some officer from outside to make an impartial enquiry into the matter and send up a report to the Government. An impartial officer perhaps has nothing to do with the Police Department but from some other department.

శ్రీ జె. వెంగళరావు :—కలెక్టర్ స్వయంగా వెళ్ళారు. ఆయన అక్కడ నుండి రిపోర్టు పంపించారు.

Mr. Speaker :—Apart from Collector, you can depute some other officer from some other department.

శ్రీ కె. అచ్యుతరెడ్డి :—జ్యుడిషియల్, ఎంక్వయిరీ జరిపించమనండి.

(Serveral Members rose)

Mr. Speaker : — If all of you get up at one time how can I follow you. It is exactly what I am requesting. I can only hear one after the other. I am asking the Minister. Again since all of you say that what the Minister has stated is not correct, I am asking him to depute some other officer not from that district but from some other district to enquire and send up a report.

శ్రీ కె. అచ్యుతరెడ్డి :- దీనినొక టెస్ట్ కేస్‌గా పరిగణించి, జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించండి.

శ్రీ జె. వెంగళరావు :- ఈ విషయంలో ఒక చిన్నమాట చెప్పాలి. వారే ఒప్పారు- సేమ్ ఫ్లాగ్ పోస్ట్‌పై రెండు జండాలు కట్టేస్తున్నామని చెప్పారు. That itself is an insult to the National Flag.

Mr. Speaker :—Please have a thorough enquiry made into this incident.

శ్రీ జె. వెంగళరావు :—జుడిషియల్, ఎంక్వయిరీ ఎందుకు వెయ్యాలి?

శ్రీ కె. అచ్యుతరెడ్డి:— ఒక టెస్టు కేసుగా దీనిలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ గనుక జరిపినట్లయితే ఆ అన్యాయాలన్నీ బయటపడతాయి.

శ్రీ జె. వెంగళరావు:—అన్యాయాలు బయటపడడానికి చాలా వాటిలో ఎంక్వయిరీస్ జరిపించాలి. ఈ ఒక దానితో ఆగదు.

Sri K. Achuta Reddy :—We are prapared.

Mr. Speaker :—There should be no challenges in the House.

Shri M. Manik Rao :— We face it. We face it.

Mr. Speaker :—There should be no challenges in the House. It is still under enquiry. I asked the Home Minister to have a thorough enquiry into the matter.

Sri M. Manik Rao :—What? We don't have any faith in the Home Minister or in the Government.

Mr. Speaker :—Nor they have faith in you. You don't have faith in them. They don't have faith in you.

Whatever your version may be, I don't know where we can make out anything.

శ్రీ తె. వెంగళరావు :— ఆయనకు గవర్నమెంటుమీద ఫెయిత్ లేనప్పుడు ఆయనమీద మాకూ ఫెయిత్ లేదు. ఏమిటి దానికి?

Mr. Speaker :—That is what I say. That is exactly the reason why I am asking that an impartial officer of high status to enquire into the whole matter and send up a report. Beyond that I cannot compel the Government to order judicial enquiry.

Now Papers to be laid on the Table of the House·

Sri Sagi Suryanarayana Raju :

(Many members rose when the Minister started)

Mr. Speaker :—No further discussion. I am sorry. Whatever you say hereafter, it will not go into record. I will simply it quiet in the Chair. More than this I cannot allow anything nor I can compel to do a particular thing. In the interests of justice and fair-play, I am asking that an officer of high status not belonging to the Police Department from outside and send up a full report and place it on the Table of this House within a week or ten days.

శ్రీ తె. వెంగళరావు :— ఆయనకు గవర్నమెంటుమీద ఫెయిత్ లేనప్పుడు ఆయనమీద మాకూ ఫెయిత్ లేదు. ఏమిటి దానికి ?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అవుట్‌సైడ్ అంటే ఎవరు ?

Mr. Speaker :—Outside the District.

(Many Members again rose to speak)

Mr. Speaker :—More than that I cannot do. But if you want to say anything, it will not go into record,

## PAPER LAID ON THE TABLE

### Rules made under the A. P. Forest Act, 1967

The Minister for Forests (Sri S Suryanarayana Raju) :— Mr. Speaker Sir, I beg to lay on the Table a copy of the Notification issued in G. O. Ms. No. 487, Food and Agriculture dated 12-8-1969 relating to the Rules made under the Andhra Pradesh Forest Act, 1967 and published in the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 29-5-1969 as required under sub-section (3) if section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय, मुझे कुछ निवेदन करना है।

Mr. Speaker :—Even if I hear you, I won't be able to understand.

श्री बदरी विशाल पित्ती :—मै जो कहता हुं अगर आप की समझ मे नहीं आता तो मैं क्या करूं

Mr. Speaker :—Since I am not allowing any further discussion better leave it. What is that you want to say ?

श्री बदरी विशाल पित्ती :—अगर ऐसा है तो आप को या मुझे, दोनों में से किसी एक को अपना पद छोडना पडेगा।

Mr. Speaker :—Have you understood what he said ?

శ్రీ జె. వెంగళరావు :—నాకు ఆ ఇన్ఫర మేషను ఏమీ లేదు ప్రస్తుతం.

శ్రీ జె. వెంగళరావు :—తమరు ఇంపార్షియల్ ఎంక్వయిరీ చేయించమని చెప్పారుకదా. అందులో యివన్నీ...........

శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డి :—ఆనాడు 16 మందిని అరెస్టుచేసి పోలీసు స్టేషనులో కూర్చోపెట్టారు. కేసు నడవడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఏది జరిగినప్పటికి విచారణలో యీ విషయాలన్నీ దయచేసి చెప్పించండి. ఈ విషయం గురించి చెప్పేవారు చాలా మంది వుంటారుకదా, వారందరి చేత స్టేటుమెంటులు యిప్పించండి.

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి :—ఇప్పుడు తమరు అన్న ఎంక్వయిరీ జరుగుతుందా ? తరువాత, తమరు యీ ఫోటో చూచారా ?

Mr. Speaker :—Whateve your version may be, I don't know whether we can make further discussion.

Mr. Rajeswara Rao, you have not completed yesterday. Please try to conclude.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET FOR 1969-70.

## VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND NO. XVIII–MEDICAL Rs. 16,70,23,400

DEMAND NO. XIX–PUBLIC HEALTH Rs. 12,29,72,000

*[Sri K. Ramanatham in the Chair]*

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా! ఈ మెడికల్ డిమాండు పైన చాలా తక్కువ డబ్బుతో చాలా గొప్ప భారం నిర్వహించే పద్ధతి లేదనీ, మందుల ధరలు తగ్గించడానికీ, వైద్య సౌకర్యాలు గ్రామసీమలలోని సామాన్య ప్రజలకు అందుబాటులో వుండేవిధంగా వ్యాపించచేయాలనీ నేను మనవిచేశాను. ప్రైమరీ హెల్తు సెంటర్సు గ్రామాలలో వున్నాయి కాని అక్కడ తగిన డాక్టరులు లేకపోవడం వల్ల, డాక్టరులు వచ్చినా చాలా తక్కువ కాలమే అక్కడ వుండటం వల్ల లేక సెలవు మీద వెళ్ళిపోవడం వల్ల ఆ ప్రాంతాలలో కాంపౌండర్సు ద్వారానే యీ పని జరుగుతోంది, ఎక్కువ ప్రయోజనం లేదు. మంత్రిగారు తమ బడ్జెటు స్పీచులో యీ ఏడువేల రూపాయలలో, నాలుగున్నర వేల రూపాయలు పెట్టి వారే స్వయంగా మందులు కొనాలనీ, రెండున్నర వేల రూపాయలతో ప్రభుత్వ డిపార్టుమెంటు సెంట్రలు స్టోర్సు నుంచి మందులు పంపించే ఏర్పాటు చేస్తుంధని, అది తగిన సమయంలో రాకపోతే వారు కొనుక్కోడానికి కూడా స్వేచ్ఛ వున్నదనీ చెప్పారు. ఇది చాలా కాలం నుంచీ బాధ పెట్టుతున్న సమస్యగా వుంది. అక్కడ దాదాపు లక్ష జనాభా వుంటుంది, సంవత్సరానికి వారికి మందులకోసం యీ 7 వేల రూపాయలు చాలవని ప్రభుత్వ

దృష్టికి తెస్తున్నాను. మార్కెటులో కొనడం వల్ల ప్రభుత్వం యిచ్చే డబ్బు సమయానికి దొరకకపోవడం, దొరికిన మందులు ఒకటి రెండు నెలల కంటె ఎక్కువ రాకపోవడం జరుగుతుంది. ఈ 7 వేల రూపాయలనేది నామమాత్రం అయినదే కాని ప్రజలకు ఏమాత్రం కూడ చాలదు. కాబట్టి దీనిని 25 వేలు చేయాలని మనవి చేస్తున్నాను. 25 వేల రూపాయలు యిచ్చినట్లయితే ఆ ప్రాంతములో వుండే లక్ష జనాభాకు మందుల సౌకర్యం కలిగించడానికి ప్రయత్నం చేసినట్లు చెప్పుకోవచ్చు కాని యీ ఏడువేల రూపాయలు అంటే ఇది లాంఛనప్రాయమే కాని దీనివల్ల ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. దీనిని తక్షణమే 25 వేలకు పెంచాలని మనవిచేస్తున్నాను మెడికల్ విద్య గురించి వుంది. ఇతర దేశాలలో సోషలిస్టు దేశాలలో, తూర్పు యూరపు దేశాలన్నిటిలో ఎక్కువలో ఎక్కువమంది జనానికి వైద్యసౌకర్యం అందుబాటులో వుండడానికి – చైనా కూడా – అనుసరించే పద్ధతి, సిద్ధాంతం ఏమంటే తక్కువ నైపుణ్యత వున్నప్పటికీ, డాక్టరులకు ఎం. బి. బి. ఎస్. క్వాలిఫికేషను లేకపోయినప్పటికీ సామాన్యమైన మందులు ప్రజలకు అందుబాటులో వుండేటట్లు చేయుడానికి — రోగాలు రాకుండా, ప్రివెంటివ్ మెడిసిన్స్, హైజీనిక్ కండిషన్సు ఏర్పాటు చేయడానికి, ప్రథమ చికిత్సలు చేయడానికి, ప్రజల అవసరాలు తీర్చడానికి వేలమంది విద్యార్థులను చిన్న చిన్న వైద్యులుగా చేసి పెట్టుతున్నారు. ఇక్కడ ఎం. బి. బి. ఎస్ కంటె తక్కువ డిగ్రీ వుండడానికి వీలులేదనడం వల్ల నైపుణ్యత, క్వాలిటీ చూస్తున్నారు కాని క్వాంటిటీ— మన దేశావసరాల కోసం తగు వైద్యుల సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేయడం లేదు. పి యు. సి. తరువాతనో, ఇంటర్మీడియెట్ తరువాతనో మూడు సంవత్సరాల కోర్సు పెట్టి ఎక్కువ కంటె ఎక్కువ జనసామాన్యానికి వైద్యసౌకర్యాలు కలిగించినట్లయితే– తక్కువ డిగ్రీలు వున్నవారు ప్రయివేటు ప్రాక్టీషనర్సుగానో లేక తక్కువ జీతాలతో ప్రభుత్వోద్యోగులగానో పనిచేయడానికి ప్రజాశ్రేయస్సు కోసం ఉపయోగిస్తారు. ప్రభుత్వం యీ పద్ధతిని అర్థం చేసుకొని, యీ సమస్య పరిష్కరించాలని మనవిచేస్తున్నాను. నిన్న శివయ్యగారు కూడా చెప్పారు. కొంత మందిని ఎమర్జన్సీ పీరియడులో టెంపరరీ సర్వీసుపైన తక్కువ క్వాలిఫికేషను వున్నవారిని కూడా గవర్నమెంటువారు చిత్తూరుజిల్లాలో నియమించడం జరిగిందని చెప్పారు. ఆ డాక్టరులు నాన్ట్రాన్స్‌ఫరబుల్ బేసిస్ పైన అక్కడ వున్నారు. వారిని ట్రాన్స్‌ఫరు చేయడానికి వీలులేదు. ఆరేడు సంవత్సరాల నుంచి వారు స్థిరంగా అక్కడ వుండటం వల్ల యిప్పుడు ప్రభుత్వం వారిని తీసివేయాలంటే వారు హైకోర్టుకు వెళ్ళి రిట్స్ వేస్తారు. వారిని ట్రాన్సుఫరు చేయడానికి అలో చిస్తారా లేక ఏమి చేస్తారు? ప్రభుత్వం వెంటనే దీనిని గమనించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య:— అధ్యక్షా! గత సంవత్సరం ఈ డిమాండు క్రింద 18 కోట్ల చిల్లర వుంటే ఈ సంవత్సరం 14 కోట్ల 60 లక్షలు ఇచ్చారు. ఇది చాలా తక్కువగా వుంది. దీనిని ఒక కోటి రూపాయలైనా పెంచితే బాగుంటుందని నా ఉద్దేశం. ఈ బడ్జెటులో భవనాలు కట్టడానికి, చాలా హాస్పటల్సుకు డబ్బు

ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం తాలూకా హెడ్క్వార్టర్సులో ఉంది. దీని విషయమై రెండు సంవత్సరాలు నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తులు ఇస్తూనే ఉన్నాను. ఇందులో దానిని గురించి ఏమీలేదు. విచారకరమైన విషయం. అక్కడ ఫర్లాంగు దూరంలోనే పర్లాకిమిడి ఉంది. సరియైన వసతులు లేక తాలూకా ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారు కనుక తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటలుకు కనీసం ఈ సంవత్సరమైనా లక్ష రూపాయలు ఐనా కేటాయించి భవనం కట్టాలని కోరుతున్నాను. శ్రీకాకుళంజిల్లా హెడ్క్వార్టర్సు హాస్పటలులో 100 మంచాలున్నాయి. ఈ సంవత్సరం 25 మంచాలు పెంచుతామని ఇందులో ఉంది. అది చాలా తక్కువ. కనీసం మరొక 100 మంచాలైనా ఏర్పాటు చేయాలి. శ్రీకాకుళంలో క్రొత్త హాస్పటలు కట్టారు. అక్కడ స్పెషలు రూమ్సు లేవు. దానికి కూడా కొంత డబ్బు మినహాయించాలి. ప్రభుత్వం చాలా చేస్తున్నప్పటికి ఇది ఏమాత్రం చాలదు. నర్సులు చాలా తక్కువమంది ఉన్నారు. వారికి ట్రయినింగు ఇచ్చి ప్రతి గ్రామంలోను ప్రసూతి అయే స్త్రీలకు తగిన సహాయం చేయడానికి ఒక్కొక్క నర్సును ఏర్పాటు చేసి ఈ బాధ్యతను ప్రభుత్వం తప్పకుండా చేస్తారని ఆశిస్తున్నాను. ప్రసవ కాలంలో స్త్రీ హాస్పటలుకు వెళ్ళినప్పుడు కనీసం రూ. 100 లైనా ఖర్చు అవుతుంది. పేదవారు రూ. 100 లు ఖర్చుచేసి ప్రసవం కావడం కష్టం కాబట్టి ప్రభుత్వం ఈ చిన్న సహాయం ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. కుష్ఠు రోగులు చాలామంది గ్రామాలలో తిరుగుతూంటారు. దానివల్ల అనేకమంది ప్రజలకు కుష్ఠు రోగం సంభవిస్తున్నది. జిల్లా కేంద్రాలలోను తాలూకా కేంద్రాలలోను కుష్ఠురోగులకు కాలనీలను ఏర్పాటుచేసి వారికి కావలసిన సదుపాయాలు ప్రభుత్వం చేయాలని ఆశిస్తున్నాను. అదే విధంగా 14 కోట్ల రూపాయిలలోను సిబ్బందికి ఎక్కువ ఖర్చు కనిపిస్తున్నది. హాస్పటల్సులో ఉన్నవారికి మంచి మందులు, భోజన సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఉన్నవి కూడా సరిగా లేవు. రోగులకు మంచి మందులు, భోజన సదుపాయాలు కలిగించడానికి గట్టి ప్రయత్నం చేయాలి. డైరెక్టరుగారు కాని అడిషనల్ డైరెక్టరుగారు కాని టూరు చేసినప్పుడు ఇక్కడ నుంచి ప్లేను మీద వెళ్ళి విశాఖపట్నం చూచి వస్తారు. మధ్య ఉన్న హాస్పటల్సు చూడడం లేదు. దగ్గరలో ఉన్నాయి కనుక గుంటూరు విజయవాడ వెడుతూంటారు డైరెక్టరుగారు చాలా మంచివారు. ఆయన వచ్చినప్పటినుంచి డిపార్టుమెంటులో చక్కగా పనిపాటలు జరుగుతున్నాయి. ఆయన విశాఖపట్నం వెళ్ళినప్పుడు దగ్గరలో ఉండే తాలూకా హెడ్క్వార్టర్సు హాస్పటల్సును ఎక్కడైనా చూచారా అని వినయపూర్వకంగా అడుగుతున్నాను. ప్రతి జిల్లాకు వెళ్ళినప్పుడు తాలూకా హెడ్క్వార్టర్సు హాస్పటల్సును సమితులలో హెల్తు సెంటర్లను డైరెక్టరుగారు, అడిషనల్ డైరెక్టరుగారు స్వయంగా చూచి అక్కడ కావలసిన పనులను సకాలంలో జరిగేట్లు చూడాలని కోరుతున్నాను. తాలూకా హెడ్క్వార్టర్సు హాస్పటలుకు సంబంధించి అక్కడ ఉండే స్థానిక శాసన సభ్యునితో ఒక కమిటీ వేయించాలి. అక్కడ హాస్పటల్సు అభివృద్ధి కార్యక్రమాలకు సలహా ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. [illegible]

హెల్తు కలిసిన తరువాత హెల్తు డిపార్టుమెంటు ఎక్కడ పనిచేస్తున్నదో తెలియడం లేదు. ఇక్కడ చాలా డబ్బు కనిపిస్తున్నది. కనీసం చిన్న పిల్లలకు టీకాలు వేస్తున్నది కూడా లేదు. ఇదివరకు ప్రత్యేకమైన తనిఖీలు చేసేవారు. ఇప్పుడు అటువంటి తనిఖీలు లేవు. ప్రతి పంచాయతీలోను సానిటరీ ఇన్ స్పెక్టరు ఉంటాడు. ఆయన కాఫీ హోటల్సు వద్ద మామూళ్లు వసూలు చేయడం, పాలవాళ్లు దగ్గర మామూళ్ళు వసూలు చేయడం, ఇండ్లు కట్టుకునేవారినుంచి మామూళ్లు వసూలు చేయడం తప్ప చేసేది కనబడదు. వారిపై సరియైన అధిపత్యాన్ని డైరెక్టరుగారు తీసుకోవలసిఉంది.

(Mr. Deputy Speaker in the Chair)

ప్రతి హాస్పిటలులోను రోగులను సంతోషపరచడానికి రేడియో సెట్సు కంపల్సరీగా ఉండేట్లు చేయండి. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయ పూర్వకమైన ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

శ్రీ టి. ఎస్. మూర్తి:—అధ్యక్షా, ఈ మెడికల్ డిమాండుమీద మంత్రిగారు ఇచ్చిన నోటులో మొదటి పేరా చాలా బాగా ఉంది.

"The health of its people should be a concern of paramount importance to any progressive State and much so to one wedded to Welfare creed." A very laudable object. చాలా సంతోషం. ఐతే క్రింద చూస్తే మామూలుగా ఎప్పుడూ కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్నదే ఇప్పుడు కూడా జరుగుతోంది. This increase is accounted for the overall enhancement of prices of drugs, food and other requirements as also the upward revision of Pay and Special pay sanctioned as a consequence to the Ban on Private Practice. అది ఇప్పటినుంచే కాదు. 20 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలకు అలవాటైనది. క్రీడ్ బాగానే చెప్పారు—కాగితాలమీద వ్రాయడంలో. జరిగేది మాత్రం సున్న. క్రిందటిసారి 15 కోట్లు సుమారుగా ఇచ్చాము అన్నారు. ఈసారి ఐదారు కోట్లు పెంచారు. ఈ పెంచిన ఐదారుకోట్ల వల్ల ఎంత ఎక్విప్ మెంటు, ఎంత మెడిసిన్ పెంచారు, అనేది చూస్తే వెల్ఫేరు ఐడియా జాగ్రత్తగా పాటిస్తున్నారనే అభిప్రాయం కలగవచ్చును. ఈ డబ్బు అంతా ప్రవేటు ప్రాక్టీసు మానివేయడంవల్ల డాక్టర్లకు ఇస్తున్న అధిక భరణం తప్ప ముందుకుగాను ఒక్క అణా ఖర్చుచేసేది లేదు. పైకి చూడడానికి మెడికల్ బడ్జెటు పెరిగిందనే ఫాల్సు ఇంప్రెషను క్రియేట్ చేయడానికి ఈ ప్రయత్నం అంత మంచిది కాదేమో. హాస్పటల్సు క్రిందటి సంవత్సరం ఎన్ని ఉన్నాయో ఈ సంవత్సరం అన్నే ఉన్నాయి. ఏమైనా పెరిగాయా అంటే లేదు. మందులు పెరగలేదు. బెడ్స్ పెరగలేదు. పైపైన చూసి వెల్ఫేరు క్రీడ్ ప్రకారం అందిస్తున్నాం అనడం ఆచరణలో వ్యంగ్యంగా కనిపిస్తున్నదని మనవి చేస్తున్నాను. హెల్తు ప్రైమరీ కన్ సర్న్ అన్నది వారు కూడా గుర్తించారు. ఎంతసేపు పరిశ్రమలు, పరిశ్రమలు అంటున్నారు. చాలా సంతోషం. పరిశ్రమలు పెరగవలసినదే. ఎంప్లాయిమెంట్ అపర్చునిటీస్ పెరగవలసినదే. ఐతే హెల్తు లేకపోతే పరిశ్రమలలో అప్పాయింటయే ప్రజలను

చూస్తే ఎన్ని వందలకోట్ల రూపాయలు నష్టం ఐపోతున్నాయో మనకు తెలుస్తుంది. అందుచేత యిండస్ట్రియల్ డెవలప్మెంటులో ఒక భాగం క్రింద తీసుకుని హెల్త్ హెజార్డ్స్ లేకుండా చేసుకుని అంతకంతకు సౌకర్యం ఎక్కువ చేయకపోతే కాగితాలమీద ఎన్ని వ్రాసుకున్నప్పటికి లాభం లేదు. మొట్టమొదట ఫ్యామిలీ ప్లానింగ్ తీసుకుంటున్నాను. చాలకాలం నుంచి అందరూ చెబుతున్నారు. దీని మంచిని గురించి అందరూ యాక్సెప్ట్ చేశారు. రెండు మూడు బడ్జెట్లుమీద బాగా చర్చించడం జరిగింది. నేను రెండు విషయాలు చెబుతాను. గవర్నమెంటులో వుమెన్ ఎంప్లాయీస్ ఉన్నారు. వారికి మెటర్నిటీ లీవు అని ఒకటి ఉంది. అవసరం పడినప్పుడల్లా మూడు నెలలు యిస్తున్నారు. ఒక చిన్న రూలు ఎందుకు పెట్టకూడదు? ఫ్యామిలీ ప్లానింగ ప్రకారం ముగ్గురు పిల్లలు పుట్టిన తరువాత మెటర్నిటీ లీవు గ్రాంటు చేయబడదు అని వుమెన్ ఎంప్లాయీస్‌కి రూలు పెట్టినట్లయితే గవర్నమెంటు వారే వారి ఎంప్లాయీస్‌కి ఆదర్శవంతంగా తయారు చేసినట్లు అవుతుందేమో ఆలోచించవలసినదని కోరుతున్నాను.

శ్రీ టి సి. రాజన్ :—ఫండమెంటల్ రూల్సుకి వ్యతిరేకమేమో ఆలోచించండి.

డా. టి. ఎస్. మూర్తి :—వచ్చిన ఖర్మ ఏమిటంటే ప్రతి ప్రోగ్రెసివ్ మెజరుకి ఫండమెంటల్ రూల్సు అడ్డం వస్తున్నవి. కానిస్టిట్యూషన్ మార్చవలసి ఉంటే మార్చుకోవచ్చు. ఏ ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్ వచ్చినప్పటికి ఫండమెంటల్ రైట్స్ అడ్డు తగులుతున్నాయి. హైకోర్టుకి వెళుతున్నారు. మంచిది అనుకున్నప్పుడు దానికోసం అవసరం అయితే ఫండమెంటల్ రైట్స్ మార్చుకోవలసిన అవసరం ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—ఒక క్లారిఫికేషన్, సర్. ముగ్గురు పిల్లల తరువాత మెటర్నిటీ లీవు శాంక్షను చేయము అంటున్నారు. లేడీస్ ఆపరేషను చేసుకోవాలంటే హజ్‌బెండ్ కన్సెంట్ కావాలంటున్నారు. గవర్నమెంటు రిలాక్స్ చేస్తే వారు చూసుకుంటారు. హజ్‌బెండ్ కన్సెంటు యివ్వాలంటే ఆపరేషను చేసుకోవాలి.

డా. టి. ఎస్. మూర్తి, —హాస్పిటల్‌కి వెళ్ళిన లేడీస్‌కి ఆపరేషన్ చేయించుకోవాలనే కోరిక ఉంది. ఎందుకంటే బాధపడేవారు వారు. నాకు ఒక కేసు తెలుసును. ఒక హజ్‌బెండ్ ఓల్డ్ హిందూ ఫిలాసఫీతో నమ్మకం ఉండడంవల్ల 12 పిల్లలు పుట్టారు, ఆమెకు 30 సంవత్సరాలుకూడా రాలేదు. ఆమెకు ఆపరేషను చేయించుకోవాలనే కోరిక ఉంది. కాని హజ్‌బెండ్ కన్సెంట్ లేదు. అది అక్కరలేకుండా ఒప్పుకోవాలని రూలు అమెండు చేయాలి.

శ్రీ టి. సి. రాజన్ :—ముగ్గురు పిల్లలు దాటితే ఆడవారికి మెటర్నిటీ లీవు ఇవ్వకూడదన్నారు. కాని స్త్రీలపైన బాధ్యత వేసి మగవారికి పనిష్మెంటు లేకుండా వదిలివేయడం న్యాయమా?

డా.టి.ఎస్.మూర్తి :—వారికిఉన్న సౌకర్యంగురించి చెప్పాను. క్యాష్ అవార్డ్స్ఇస్తున్నారు. డాక్టర్సుకు ఇస్తున్నారు. మేక్సిమం ఆపరేషన్సుట్యూబెక్టమీ, వేసెక్టమీ చేసిన డాక్టర్సుకి బోనసుకూడా ఏర్పాటుచేసేయిన్సెంటివ్ ఉంటుంది. దానిని ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను. తరువాత లెజిస్లేషను ఉంది. రెయిటింగ్ ఆఫ్ మారేజియబుల్ ఏజ్, లీగలైజింగ్ అబార్షన్ అవన్నీ ఉన్నాయి. అవి సెంట్రల్ గవర్నమెంటుకి సంబంధించినటువంటి విషయం పబ్లిక్ హెల్త్‌లో లెప్రసీ ప్రాబ్లెం ముఖ్యమైనది. గాంధీ సెంటినరీ సెలబ్రేషన్సులో ఉన్నాము. గాంధీజీకి లెప్రసీ విషయం ఉన్న శ్రద్ధ తెలిసిన విషయమే. మన దేశానికి ఒక డిస్టింక్షన్ ఉంది. ప్రపంచంలో సగం లెపర్సు ఇండియాలో ఉన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కి డిస్టింక్షన్ ఏమిటంటే ఇండియాలో సగం లెపర్సు ఆంధ్ర ప్రదేశ్ లోనూ మదరాసులోనూ ఉన్నారు అందుచేత Half the lepers in the world are in India. Half of them are in Madras and in Andhra Pradesh. నాకు తెలుసును. వరంగల్లులో నాకున్న చిన్న డిస్పెన్సరీలో ఎంతోమంది వస్తుంటారు. చిన్న మచ్చ ఉంటుంది. మాలాంటి వారు చూసి పాయింట్ అవుట్ చేసేవరకు లెపర్సీ అనే సంగతి కూడా తెలియదు. అడ్వాన్స్ అయ్యే వరకు తెలుసుకోలేరు. సర్వే ఏదో చేశాము అంటున్నారు. ఎంతవరకు వచ్చిందో తెలియదు. ఇంటెన్సివ్‌గా సర్వే జరిగినట్లు లేదు. తగినటువంటి శ్రద్ధ తీసుకోవాలి. బి. సి. జి. వాక్సిన్ దానికి కూడా పనికి వస్తుందని రిపోర్ట్సు వచ్చినవి. ఇమ్యూనైజేషన్ చేయడానికి డోర్ టు డోర్ లెప్రసీ డ్రగ్స్ పంచిపెట్టడం, ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంటుంది. లెపర్సీని యిరాడికేటు చేయకపోతే వచ్చే ప్రమాదాలు చాలా ఉన్నాయి. ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి గురించి ప్రతి సంవత్సరం పంచాయత్ రాజ్ డిమాండులో చెబుతున్నాము. వరంగల్లులో యింటింటికి 4 టైఫాయిడ్ జ్వరాల కేసులున్నాయి. ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి ఉన్నదని పేరే కాని ఆ నీరంతా దూరి డర్టీ వాటరుగా తయారయి సరియైన వాటరు ప్రొటెక్షను లేకపోవడం వల్ల పూర్తిగా దెబ్బతిని టైఫాయిడ్ జ్వరం వస్తున్నది. ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి యింప్రూవ్ చేయడానికి కృషి చేయవలసిన అవసరంఉంది. ప్రయిమరీ హెల్త్ సెంటర్సు ఉన్నాయి. అక్కడ డాక్టర్సుకి మందులు కొనడానికి 7 వేల రూపాయలు యిస్తున్నారు. అక్కడ ఎన్ని మందులు యాక్చ్యువల్‌గా చేరుతున్నాయో ప్రజలకు ఎంత అందుతున్నవో ఎన్ని నీళ్లు పోస్తున్నారో ప్రజలకు తెలుసును, అధికారులకు తెలుసునో లేదో నాకు తెలియదు. తగినటువంటి యిన్వెస్టుగేటు చేసి శ్రద్ధ తీసుకోవలసిన అవసరంఉంది. 7 వేలు సరిపోదు. సంఖ్య పెంచవలసిన అవసరం ఉంది. ప్రయిమరీ హెల్తుసెంటర్సులో పనిచేసే డాక్టర్సుపైన డ్యూయల్ కంట్రోలు ఉంటుంది. బి.డి.ఓ., డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసరు యిద్దరి కంట్రోలు ఉన్నందువల్ల డాక్టరు చేతి క్రింద కంపౌండర్సు, ఆయాలు మందులలో వారికి ప్రొపోర్షను దొరకకపోవడం వల్ల రోజురోజుకి రిపోర్ట్సు పంపిస్తూ డాక్టరును ట్రాన్స్‌ఫరు చేసే పరిస్థితి వస్తే

ప్రజలు నాకు రిప్రజెంటు చేస్తే నేను రిప్రజెంటు చేసి ఆ డాక్టరును అక్కడే పెట్టుకుని పనిజరిగించి. కంపౌండర్ల మీద ఆయాల మీద డాక్టరుకు కంట్రోలు లేకపోతే ఏదయినా క్యూపిడీవల్ల వంపించే పరిస్థితులు ఏర్పడతాయి. దాని విషయం శ్రద్ధ తీసుకోవాలి. సర్వీసెస్ గురించి ఒక అన్‌హ్యాపీ విషయం పదేపదే చెప్పవలసి వస్తున్నందుకు విచారిస్తున్నాను. మెడికల్ సర్వీసెస్ యింటిగ్రేషన్ అయిన తరువాత తెలంగాణా పర్సానల్ కు చాలా అన్యాయం జరిగింది అని చెప్పకతప్పదు. 1956 లో యింటిగ్రేషన్ అయినప్పుడు యింటిగ్రేటెడ్ సీనియారిటీ లిస్టు తయారు చేసేటప్పుడు ఒక రూలు పెట్టారు. నాలుగు సంవత్సరాలు టీచింగు ఎక్స్‌పీరియన్స్ ఉంటే గాని సివిల్ సర్జెనును ప్రమోషను చేయడానికి వీలు లేదన్నారు. ఆరూలు హైదరాబాదులో లేదు. దానిని అమలు చేయడంలో ఏమయినదంటే 600 వ స్థానంలో ఉన్నవాడు సీనియర్ అయినాడు, 60వ స్థానంలో ఉన్నవాడు జూనియర్ అయినాడు. ఆ రూలు సర్వత్రా అప్లయి చేయలేదు. అసిస్టెంటు సర్జను నుంచి సివిలు సర్జనుకు 2 : 1 రేషియో అమలుపరిచారు. తెలంగాణా ఆంధ్రలో సివిలిసర్జను దాదాపు సరిసమానం అయినప్పటికి 2.1 పెట్టేటప్పటికి ఇక్కడ సీనియరు అసిస్టెంటు సర్జనుకు ప్రమోషను లేకుండా పోయాడు. అక్కడ టీచింగు ఎక్స్‌పీరియన్సు అవసరం ఉన్నందువల్ల, యిక్కడ రేషియో అమలు పరచడంవల్ల యిన్విడియస్ డిస్టింక్షన్ పెట్టినందువల్ల తెలంగాణా వారు నష్టపడినారు. తెలంగాణా టీచింగు ఎక్స్‌పీరియన్సుకి సంబంధించిన రూలు ఉంటే సంపాదించే వారు ఇంటిగ్రేషను అయిన తరువాత ఆ రూలు అమలుపరుస్తామంటే 600వ స్థానంలో ఉన్నవానికంటే 6వ స్థానంలో ఉన్నవాడు జూనియరు అయినాడు. అది అన్యాయం. అందుచేత డి నోవో పరిశీలించి యింటిగ్రేటెడ్ సీనియారిటీ లిస్టు తయారు చేయకపోతే సీనియారిటీ ఉన్నవాడు అడుగున పడిపోతాడు. అందుచేత దీనిని సీరియస్‌గా ఆలోచించవలసినదని తమకు మనవి చేస్తున్నాను. తరువాత

నర్సులకు రు. 75 లు యిస్తున్నారు. అది ఎప్పుడో చేశారు. దానికి ఎదుగు బొదుగు లేదు. 100 రూపాయలైనా చేయవలసి వుంటుంది. పీపులు నర్సు అని పేరే కాని ఉదయము నుంచి సాయంత్రము వరకు పని చేస్తున్నారు. పీపుల్ నర్సు లేకపోతే హాస్పిటల్ నడవదని డాక్టరుకు తెలుసు. అందువల్ల 100 రూ. లకు పెంచాలని కోరుచున్నాను. ఇక హౌస్ సర్జనులకు జీతాలు పెంచవలసిన అవసరము వున్నది. వారు ఎప్పుడో స్ట్రైక్ చేస్తే నలుగురు

అసిస్టెంటు సర్జన్సు కూర్చొని హాస్పిటల్ అట్లా, అట్లా నడిపించి హౌస్ సర్జన్సు అవసరము లేదు అంటే లాభము లేదు. చాల హాస్పిటల్స్‌లో వారికి క్వార్టర్సు లేవు. క్వార్టర్సు యిచ్చి, జీతాలను పెంచే సంగతి ఆలోచించాలని కోరుచున్నాను. డ్రగ్ కంట్రోల్ విషయములో రేటు కాంట్రాక్టు పెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను. మును వున్న బాధలు తగ్గినవి. టీచింగు హాస్పిటల్స్‌కి మెడికల్ బడ్జెటులో 60 % యిస్తున్నారు. చాల సంతోషము. కాని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు హాస్పిటల్స్‌కి కొంత బడ్జెటును పెంచవలసిన అవసరము వున్నది. నేను విశాఖపట్టణము వెళ్ళి చూడడము జరిగింది. క్లాసు 4 ఎంప్లాయీస్ ఒక యూనియన్‌ని పెట్టుకొని వారి విషయాలను పైకి తీసుకొని రావడానికి ప్రయత్న

త్నము చేస్తున్నారు. ఎప్పుడూ ఒక వ్యక్తి ఒకే చోట వుండేటప్పటికి వెస్టెడ్ ఇంటరెస్ట్స్ ఫారమ్ అయి, ఆ యూనియన్ ద్వారా అక్కడున్న డాక్టర్సు పైన వత్తిడి తీసుకువచ్చి బ్లాకు మెయిల్ చేసే పరిస్థితులు ఏర్పడుతున్నవి. అందువల్ల క్లాస్ 4 ఎంప్లాయీస్‌ని జిల్లాలోపలనే ట్రాన్సఫర్ చేయడానికి అధికారాలు డి. యమ్. ఓ కి యిస్తే వెస్టెడ్ ఇంటరెస్ట్స్ వున్నవారిని ట్రాన్సఫర్ చేసి కొంత వరకు అల్లర్లు లేకుండా చూసి హాస్పిటల్ సక్రమముగా నడవడానికి అవకాశము కలుగుతుందని మనవిచేస్తున్నాను. అడ్మినిస్ట్రేషనులో చిన్న మార్పులు కావాలి. మావూళ్ళో ఒక అంబులెన్స వుంది. దాని టైరు పోయినది. దానిని కొను క్కోడానికి అక్కడున్న అధికారికి అధికారము లేదు. ఎవరో వచ్చి సూపర్ వైజు చేయాలట. చేసి వారు శాంక్షను చేయాలట. అప్పుడు టైరు వేయా లట. 4 నెలల నుంచి ఆ అంబులెన్సు పడుకొన్నది. వచ్చిన వారు యెవ్వరూ లేరు. 2 సం. ల నుంచి చెబుతున్నాను. దీనివల్ల బ్రహ్మాండమైన అన్యాయాలు జరుగుతున్నవి. అక్కడున్న సూపరింటెండెంటుకు అధికారము యివ్వండి. ఇనస్పెక్టింగు స్టాఫ్ వచ్చి కాదని అంటే వారికి సర్చార్జి చేయండి. మెడికల్ కాలేజిలో ఒక స్విచ్ పోతే 8 నెలలు. అంతవరకు దీపము వుండదు కరెంటు పోతె ఎక్సరే ప్లాంటు పడుకొంటుంది. శాంక్షను వచ్చేవరకు హాస్పిటల్ నడవదు. ఇటువంటి చిన్న విషయాలను సరిదిద్దకపోతే అడ్మినిస్ట్రేషన్ కష్టముగా వుంటుంది. సివిల్ మెడికల్ కోడ్ వున్నది. ఈ మధ్య ఒక హాస్పిటల్‌కి వెళ్ళడము జరిగింది. ఇవాళ చేసిన కూరలు రేపు చేయకూడదని ఒక రూలు వున్నది. ఒక రోజు పుచ్చ కాయలు, తరువాత రోజు దోసకాయలు, మరల పుచ్చకాయలు, దోసకాయలు ఈ విధంగా వారము పొడుగు నా యివే కూరలు వండడము జరిగింది, పుచ్చ కాయలు కూరగా వండడము ఎక్కడా చూడ లేదు. విశాఖపట్టణము హాస్పిటల్‌లో ఈ విధంగా నడిపిస్తే చాల కష్టము. కర్వేపాకు, పచ్చి మిర్చి, కొత్తిమీరకూడ కొనడానికి కూడ అధికారము లేదట. ఆ కోడ్‌లో వున్న కూర లనే కొనాలట. ఒక ఇన్‌సిపిడ్, డర్టీ డయట్ తయారు చేసి పేషెంట్సుకు యిస్తే ఏమి లాభము? ఈ సివిల్ మెడికల్ కోడ్‌ని ఎప్పుడో 1608 లో బ్రిటిష్ గవర్న మెంటు వారు తయారు చేశారు. యింకా మనము దానినే పట్టుకొని వేళ్ళాడమేమిటి? ఏమి తింటున్నారో వారికి తెలియదు. తెలిసిన వారు దానిని మార్చడానికి ప్రయత్నము చేయరు. వెంటనే మార్పు చేయడానికి ప్రయత్నము చేయాలి. కర్వేపాక కొనడానికి అధికారము లేకపోతే ఎట్లా? యిక మెంటల్ హెల్త్ గురించి చెప్పాలి. మోడరన్ సివిలిజెషను వల్ల మెంటల్ హెల్తు ప్రొబ్లమ్స్ బాగా ఎక్కువ అయినవి. అందులో డ్రగ్ అలవాటువల్ల వచ్చిన మెంటల్ హెల్తు ప్రాబ్లమ్స్ అయినవి. యాంగర్ ఎక్కువఅవడానికి మాత్రలు వాడు కొంటున్నారు. ఆ మాత్రలు వాడుకొనడమువల్ల కొన్ని రోజులు అయేటప్పటికి పిచ్చివారు అయిపోతున్నారు. ఈ డీ ఏడిక్ష ను యూనిటు మెంటల్ హాస్పిటల్స్‌లో లేవు. దీని విషయములో ఒక లక్షరూపాయలు గ్రాంటు వచ్చినది ప్రతి సంవత్స రము లక్ష రూపాయలు గ్రాంటు ఇండియా గవర్నమెంటు యిస్తూ వుంటారు. ఆ లక్ష రూపాయలు వచ్చి 8 మాసాలైనది. డిపార్టుమెంటు నిద్రపోతున్నదా ఏమి

అనేది తెలియదు. ఇంతవరకు అది కదలలేదు. యిక మన దగ్గర సైకాలిజిస్టులు లేరు. మా వరంగల్లో ఆయన చాల బ్రిలియంట్ మనిషి ఆనరరీగా పని చేస్తారని అన్నారు. వారిని జీతము యిచ్చి పెట్టుకోరు. ఆనరరీగా పనిచేస్తాను అంటే పనిచేయడానికి వీలులేదని పంపించేశారు. వారికి బెంగుళూరులో మంచి జీతము యిచ్చి తీసుకొని వెళ్ళారు. మనము సైకాలజిస్టును పెట్టుకొనడము అవసరము. ఇండియా గవర్నమెంటు యిచ్చిన లక్ష రూపాయల సంగతి ఏమైనది పైకి తీసి, మంత్రిగారు శ్రద్ధ తీసుకొని ఓ ఎడిషను యూనిట్‌ని వెంటనే పెట్టే ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. 8 రోజుల క్రితము నేను పిల్లవానిని అడ్మిట్ చేసి వచ్చాను. అక్కడకు వెడితే తగిన సౌకర్యాలు లేవు. 20 జిల్లాల నుంచి పేషెంట్సు యిక్కడకు వస్తూ వుంటారు. రోజు రోజుకు ఈ కేసులు పెరుగుతున్నవి. చాల శ్రద్ధ చేయాలని కోరుచున్నాను. మా వరంగల్లు హాస్పిటల్‌ని టీచింగు హాస్పిటల్ క్రింద మార్చుకోడానికి

10 సంవత్సరాలు పట్టినది. యిక దానిని I. M. C. standard కి తీసుకొని వచ్చే దానికి యింకా ఎన్ని దశాబ్దాలు పడుతుందో తెలియదు. 350 బెడ్స్ కోసము కట్టిన హాస్పిటల్‌లో 550 మందిని అడ్మిట్ చేస్తున్నారు. ఔట్ పేషెంటు డిపార్టు మెంటు వున్నది. అక్కడ ఏవరేజ్ అటెండెన్సు 2500, విశాఖపట్టణములో 1800, ఉస్మానియా హాస్పిటల్‌లో 2500, అది చిన్న బ్లాకులో పెట్టారు. ప్లానులో పెట్టాము. అంటారు. 4 వ ప్లానులో అప్పుడే 2 సం. లు అయిపోయినవి. ఎప్పుడు అవుతుందో తెలియదు. ఈ సంవత్సరము బడ్జెటులో ఒక్క పైసా కూడ లేదు. దానికి 15, 20 లక్షలు ఎస్టిమేటు చేశారు. ఏడాదికి యింత అని ఏర్పాటు చేసి పెట్టాలి. మా వరంగల్లు మెడికల్ కాలేజి ప్రైవేటు ఎఫర్ట్సుతో కట్టినది. ఈ స్టేటులో కాదుకదా చుట్టు ప్రక్కల అంత మంచి కాలేజి లేదని సగర్వముగా చెప్పగలను. ఎక్విప్‌మెంటు విషయములోగాని, మిగిలినవాటివిషయములో గాని, అటువంటి మెడికల్ కాలేజి అనెక్సర్ క్రింద ఈ హాస్పిటల్ పెడితే I.M.C. వారు ఒప్పుకొనే పరిస్థితిలో లేరు. యింతవరకు డీప్ ఎక్సరే యూనిటు లేదు. యమ్. బి. బి. యస్. 4 కేసెస్ చదివి వెళ్లారు. అక్కడ డీప్ ఎక్సరే యూనిట్ లేకపోతే అక్కడ స్టూడెంట్సుకు ఏమి టీచ్ చేయాలి. అది పెట్టడానికి 4 లక్షలు ఖర్చు అవుతుంది. యింతవరకు దాన్ని గురించి శ్రద్ధ లేదు. కాలేజితో సమానముగా హాస్పిటల్‌ని డెవలప్ చేస్తామని గవర్నమెంటు కమిట్‌మెంటు వున్నది. ఔట్ పేషెంటు బ్లాక్ లేదు. బెడ్ స్ట్రెన్గ్త్ పెంచడములేదు. ఇన్‌స్పెక్షను కమిషను వస్తే మా రికగ్నిషను పీకివేసే పరిస్థితి వున్నది. మంత్రిగారు చాల మంచి వారు. వారు తప్పకుండా తగిన శ్రద్ధ తీసుకొని ఇంప్రూవ్ చేయాలి. వరంగల్లు హాస్పిటల్ తెలంగాణాకు సంబంధించిన విషయము. దానిని ముందుకు తీసుకొనిరావాలని మనవిచేస్తున్నాను. 10, 11 లక్షలు రూపాయలు ఎక్కువ చేసినందుకు వారిని అభినందిస్తూ నాకు ఈ అవకాశమును యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

Dr. T. V. S. Chalapathi Rao Vijayawada (East): —Mr, Speaker, Sir, I deem it my duty at the outset to congratulate the Govt. on the

exellent drive they have given in the case of family planning. Ofcourse it may be at the same time confessed, rather accepted that the results, are not so good as it was expected. But whatever it is, the drive given by the Government, especially from the year 1967 has created a ot of awakering throughout the length and breadth of the State including the remote villages; families have become family-plan minded with the result I do not know whether the Government is in a position to cope up with the demand for operations. If the. are not in a position to cope up with the demand for operations I think it is time they avoid experditure in other spheres and increase the expenditure provision for family planning so that the demand created as a result of the propaganda in very village may not lapse. There fore, I urge upon the Government to see that the private, medical practitioners also are availed in this respect. Mr. Speaker Sir, you remember, as early as 1964 I made a humble suggestion to the Government, (i.e.) that the entire private medical practitioners have to be utilised for completing this work. I gave details also. I very fervently hoped that it would be accepted, but as ill-luck would have it, for reasons not known to me, it was not complied with. The result is to-day the Union Government has taken it up and I have received a pamplet or card, or communication rather, from the Director of Medical Services, New Delhi to the effect that not only the private practitioners would be paid at the rate of Rs. 80, 40 or whatever may be the rate fixed, for conducting the operption, but they were offered a retainer fee of Rs 100. To what extent, the Government have gone, it is a matter for great pleasure. Now, had the Government accepted my humble suggestion on similar lines as early as 1964 and given the drive, Andhra Pradesh to-day would have been a leading State. It is for this and other reasons that I was obliged the other day to confess on the floor of the House most reluctantly that any suggestion, useful or otherwise, given not only by my humble self but my many members of this House are not at all accepted. The only one practice to which the Government is accustomed is to say 'no'. Why they are obliged to say 'no' they do not have even consultation with members like me But anyhow, better late than never. What the Government of Andhra Pradesh has missed and failed to accept as early as 1964 they have accepted now and I hope with the lead given by the Government of India, this Government also will utilise the services of private medical practitioners and see that the family planning drive which was commenced as late as 1967 will reach its target. I shall read a few answers given by the Government; they were not given orally, but are written answers. Sometime back I sent the following questions:

(a) What is the target fixed by the Government of India during 1967-68: (i) for the distribution ot condums; (ii) I U. C. D. loops: (iii) Vasectomy; (iv) Tubectomy;

(b) What are the achievements under the respective heads mentioned in clause (a)

(c) What is the expenditure incurred under the respective heads mentioned in clause (a)

The answers given are as follows :

(a) The following are the targets fixed by the Government of India for this State during 1967–68. For the distribution of condums no targets were fixed. For the distribution of I. U. C. D. loops 8,27,400—and what is the achievement—54,072. That shows people are not inclined to accept this offer of I. U. C. D. The reasons are obvious and they were discussed on several occasions and I think the Government will realise that and divert the expenditure on this head to some other acceptable things by the people.

Then tubectomy and vasectomy both combined,—the target fixed was 1,63,700; what is the achievement ?—1,44,278 ; Vasectomy.· 1,26,523—in all 1,70,796 were conducted for the year 1967–68. It would have been in the fitness of things had the Minister in his Demand speech mentioned the progress achieved during 1968–69 also, but unfortunately it was not mentioned. I hope at any rate in his reply he will be pleased to give. The progress of family planning, especially the targets and achievements for this tubectomy and vasectomy and the cost worked out is given below :

I. U. C. D. Rs. 5,94,792—costly enough

Vasectomy. Rs. 43,28,190 ;

Tubectomy for 26,000 operations conducted, Rs. 13,80,120· I am afraid it has worked out about Rs. 30 for vasectomy and Rs. 50 for tubectomy. I do not know the stoppage charges. It is exactly these figures I suggested as early as 1964 and if this is given and if responsibility is fixed on every member of this House to tour his constituency and induce and persuade his members who are in the productive stage to get operations conducted by the family doctor so that against the countersignature of the member of this Assembly he will be paid it would have worked well and if there is any failure, either the M, L. A. or the doctor, if not both of them, have to be taken to task, but unforturately it was rejected. But it does not matter–better late than never and I am quite certain that this Government will be pleased to make use of the entire machinery of the private practitioner.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— ఎప్పుడైనా ఆపరేషన్ ఫెయిల్ అయితే వారిమీద పీనల్ యాక్షన్ తీసుకుంటామంటే ఏ డాక్టరు ముందుకు వస్తాడో నాకు అనుమానంగా వుంది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— 26 లక్షల మందికి ట్యూబెక్టమి ఆపరేషన్ చేశారు లక్షా 44 వేల మందికి వేసక్టమి ఆపరేషన్ చేశారు. మూర్తి గారు చెప్పినట్లు డాక్టరు కూడా మానవ మాత్రుడు. ఒకటి కట్ చేయవలసింది ఇంకోటి కట్ చేస్తాడు. దాని వల్ల ప్రమాదం వస్తుంది. భర్త ఆపరేషన్ చేయించుకున్న తరువాత భార్య గర్భవతి అవుతుంది. భర్త అనుమానిస్తాడు. ఇలా ఆత్మహత్యలు చేసుకొన్న సంగతి నాకు తెలుసు. ట్యూబెక్టమి ఆపరేషన్‌లో ఒక దానికొక్కటి కత్తిరించే ప్రమాణం వుంది. ఇటువంటివి ఎప్పుడో ఒకటి జరుగుతుంది. అటువంటివాటికి శాలో ఆఫ్ ప్రోగ్రాం వుంటే ఇటువంటి ప్రమాదాలు

తప్పుతాయి. ప్రైవేటు ప్రాక్టీసు చేసే మా లాంటి వాళ్లం ఆపరేషన్ చేసిన తరువాత రెండు నెలల తరువాత మరల మైక్రోస్కోప్ క్రింద స్పెరమ్ ఎగ్జామిన్ చేస్తాము. అందులో యాక్టివ్ పార్ట్స్ కన్పిస్తే ఆపరేషన్ ఫెయిల్ అయింది. మరల ఆపరేషన్ చేయించుకోవాలని సలహా ఇస్తాము. అలా స్త్రీలకు చెక్ చేయటానికి వీలులేదు. వారి ట్యూబ్ కట్ చేసినప్పుడు తక్కువ ముక్క కట్ చేస్తే అతుక్కునే అవకాశం వుంది. అటువంటప్పుడు గర్భవతులు కావడానికి అవకాశం వుంది. అందు వల్ల ఫాలో అప్ ప్రోగ్రాం వుండాలి. ఆపరేషన్ జయప్రదం అయినదా లేదా అనేది ఆపరేషన్ జయప్రదం అయినదో లేదో ఆపరేషన్ చేసిన డాక్టరు విధిగా చెక్ చేసి ఒక కార్డు చేస్తేనే ఇటువంటి ప్రమాదాలు తప్పటానికి అవకాశం వుంటుంది. ఫ్యామిలి ప్లానింగ్ విషయంలో వాన్స్ కొన్నారు. 66వ సంవత్సరంలో జిల్లాకొక వాన్ పెట్టి మొబైల్ డాక్టర్సు పెట్టారు. ఇప్పుడు ఆ వాన్స్ వున్నాయా పోయాయా ? అవన్నీ పరిశీలించి డ్రైవ్ ఎక్కువ చేస్తే మన స్టేటులో ఫ్యామిలి ప్లానింగ్‌కు సంబంధించి అగ్రతాంబూలం పొందటానికి అవకాశం వుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇక విజయవాడ హాస్పిటల్ గురించి కొంతచెప్పాలి. తెలంగాణాకు అన్యాయం జరిగిందని తొమ్మిది నెలలుగా అందోళన చేస్తూ బ్రహ్మాండమైన ఉద్యమాన్ని భూకంపం మాదిరి ఊపటం జరిగింది. విజయవాడ పట్టణానికి జరిగిన అన్యాయం చూస్తే దీనికి మూడు రెట్లుగా కాంపైన్ పెట్టి తీరాలి. బహుశా ఆ ఘడియలు కూడా వస్తాయేమో, దురదృష్టవశాత్తూ కొంత అందోళన చేసి, బ్రహ్మాండమైన ఉద్యమం లేవదీస్తే కాని ప్రభుత్వానికి కనువిప్పు కలిగి కాస్త పలుకరించేటట్లు వున్నారు. వినతిపత్రాలు, నాబోటి సభ్యులు ఇక్కడ ఎంత చెప్పినా అవి అరణ్యరోదనంగా వుంటున్నాయి. 68 సంవత్సరములో నేను విజయవాడ హాస్పిటల్ గురించి మాట్లాడాను అప్పుడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. వారు నా ఉపన్యాసం విని 'You have made it a very good case. I told Raja Saheb to go ahead and lay the foundation stone for Vijayawada General Hospital.' అన్నారు. అప్పుడు రాజాగారు మూడు వేలు డొనేషన్ చాలు అన్నారు. 5 వేలు ఇస్తాం అన్నారు రాజాగారి మంత్రిపదవి పోయింది. ఆ హాస్పిటలు 47 వ సంవత్సరంలో ఏ స్థితిలో వున్నదో ఇప్పటికీ అదే స్థితిలో వుంది. వారు చేసిన ఉపకారం ఏమిటంటే 7 లక్షలతో ఒక బ్లాకు కట్టించారు ఆ బ్లాకులో ఆపరేషన్స్ మొదలు పెడితే ధనుర్వాతం వచ్చి చచ్చిపోయారు.

నేను ఒక నిర్ణయంతీసుకుని యీ శాసనసభకు వచ్చాను. ఇప్పటి నుంచి ఒక సంవత్సరం కాలం ప్రభుత్వానికి గడువు ఇస్తున్నాము. యీ సంవత్సరంలో అధోగతి స్థితిలో ఉన్న విజయవాడ ఆస్పత్రి పరిస్థితి మారకపోతే మేము ఇక్కడనుంచి రాజీనామా ఇచ్చి పోయి మా కంటె సమర్థులయిన శాసనసభ్యులకు అవకాశం ఇవ్వడమో లేకపోతే ఇక్కడ జరిగే అన్యాయాలుకు మేముకూడ సహాయ నిరాకరణ పన్నులు నిరాకరించడం మంత్రులు విజయవాడ వస్తే వారిని బాయ్ కాట్ చేయడం మొదలయిన అందోళన చేస్తామని చెబుతున్నాను. ఇటీవల రెండు సంవత్సరాలలో డి.యం.యన్. కోర్సు పెట్టారు. అందువలన పి వి ల్

సర్జన్సు వచ్చారు. ఆ డి.యం.యస్. కోర్సు అయిపోయి సివిలు సర్జన్సు వెళ్ళిపోయారు. అది ప్రజలకు తెలియక వారు డాక్టర్సును ఎందుకు తీసేశారంటే ఇక్కడున్న రాజకీయకారణాలవలన అని చెప్పుకుంటున్నారు. యీ ఆస్పత్రికి రాజకీయాలకు సంబంధంలేదు. డి యం.యస్. కోర్సుకువచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గడంవలన తగ్గించారు. యీ రోజు అస్పత్రిచూస్తే మానవ మాత్రులెవరూ జబ్బునయం చేసుకొనడానికి అందులోకి రావడం అటుంచి గాడిదలు కుక్కలు కూడ వెళ్ళే పరిస్థితికూడ లేదు. ఇంత ఘాటయిన భాష ఉపయోగించినందుకు విచారిస్తున్నాను. కాని ఘాటు మందుపడంది యీ జబ్బుకుదరదు. కనుక నేను ఘాటయిన భాష ఉపయోగిస్తున్నాను. దానికి బాధపడుతున్నాను. మందులులేవు, యీ రోజుకి కాఫీలో బెల్లమే ఉపయోగిస్తున్నారు. భూపతి రావుగారికి తెలుసు, అక్కడ వారుండగా వారు మేము కలిసి ఎస్టిమేటుకమిటీ తరపున టీచింగు హాస్పటల్సుకు వెళ్లాము. వైజాగు వెళ్లేసరికి అక్కడ స్టోరు రూములో బెల్లం బుట్టలున్నాయి. మూర్తిగారు ఆ బుట్టలు చూచారో లేదో అని నేను అడిగాను. ఆ బెల్లంబుట్టలు 1935వ సంవత్సరంలో కాంపొజిట్ మద్రాసుస్టేటులో ఉండగా యుద్ధం వచ్చిందని సుగరు కొరతవలన బెల్లంవాడమన్నారు యీ నాటివరకు విశాఖపట్టణం జనరల్ ఆస్పత్రిలో కాఫీకి బెల్లమే వాడుతున్నారు. అపుడు నరశింహారావుగారో ఎవరో మంత్రిగావచ్చారు. అది మార్చామని చెప్పారుగాని ఇంకా ఆ ఆర్డర్సు విజయవాడ ఆస్పత్రికి చేరాయో లేదో గాని విజయవాడ అస్పత్రిలో ఇప్పటికి బెల్లమేవాడుతున్నారు. అందులో వెంటనే బెల్లం తీసేసి సుగరుతో కాఫీ ఇచ్చేట్లు చూడాలి. ఆహారం విషయంలో వారిచ్చే క్వాలిటి ఆఫ్ ఫుడ్ గురించి ఎస్టిమేటు కమిటివారు సుదీర్ఘంగా ఆలోచించి మంచి నిర్ణయం చేశారు. ఆ నిర్ణయాలు ఎక్కడున్నాయో తెలియదు. వెంటనేవాటిని బయటకు తీసి 69–70 సంవత్సరంలో అమలుజరిగేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇక ప్రయిమరి హెల్తు సెంటర్సు సంఖ్య పెంచుతున్నామన్నారు. ఇదివరకు 64 లో ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారయినప్పుడు వారు ఏమన్నారంటే అంతవరకు మందులు కొనడానికి 6 వేలుండేవి. అది పది వేలరూపాయలు చేశారు. మంత్రిగారి ఉపన్యాసంలో ఏడు వేలు ఖర్చు చేస్తున్నామని 4,500 డి. యం ఒ.గా రిష్టంవచ్చినట్లు కొనవచ్చని మిగతా 2,500 స్టోరునుంచి సప్లయిచేస్తున్నామని. ప్రతి రోజూ ప్రయిమరి హెల్తు సెంటర్సు గురించి ఎన్నో సప్లిమెంటరీలు వస్తున్నాయి. దానిని గురించికూడ ఎస్టిమేటు కమిటివారు చర్చించి శిఫార్సుచేశారు. ఆ శిఫార్సులు ఎందుకు అమలు జరగడం లేదో తెలియడంలేదు. డి.యం ఒ.కి ఇస్తామంటారు. ఆ డి.యం.ఒ. తెప్పించి మళ్ళి ఆ ప్రయిమరి హెల్తు సెంటర్సుకు పంపించేసరికి కాలనిర్ణయంమాట అటుంచి ఫ్రయిట్ అవుతుంది. ఎందుకంటె సప్లయిరునుంచి డి. యం. ఒ. కి డి. యం ఒ. నుంచి హెల్తు సెంటర్సుకు వెళ్లాలి. ఇది అవాయడబుల్ ఎక్స్పెండిచరు. ఎందుకు నాలుగుసార్లు ఖర్చుచేయాలి.

(శ్రీ) టి. యస్. మూర్తి: —వారుకొనే మందులన్ని దుకాణాలలోనే ఉంటాయి. అదివారికి తానేఖాదు. రెండు ఏజన్సీలున్నందువలన ఇద్దరిమధ్య

వంపకంజరిగి అక్కడకు రానేరావు. మందులు దుకాణాలలో ఉంటాయి రశీదులుమాత్రం కనిపిస్తాయి. ఇచ్చేదే 7,000 అందులో 42,500 2 ఏజన్సీలు పెట్టారు. రెండుఏజన్సీలవలన అసలుమందులు వెయ్యిరూపాయలుకూడ రావడంలేదు. అవి కాంపౌండరు తీసుకుతే సరికి పూర్తిగా పోతోంది. గవర్నమెంటు అది శ్రద్ధగా పరిశీలించాలి.

శ్రీ టి. వి. యస్. చలపతి రావు :—హెల్తుసెంటర్స్ అన్నీ గ్రామశీమలలో పెట్టారు. గ్రామశీమలలో ఉన్న పెద్దరైతాంగానికి ధనుర్వాతం అనేది తరచు వస్తుంది. ఆ ధనుర్వాతంవ్యాధి రాకుండా యీప్రయిమరి హెల్తుసెంటర్స్ చూడాలి. ఇంగ్లిషు—మోర్ ఫర్ ప్రివెంటివు మెడిసెన్సుఫర్ కమ్యూనిటి more for preventive medicines for the community than curative medicines అని చెప్పారు, సంతోషం. అయితే యీప్రివెంటివు వర్కు ఏమీ జరుగుందనిచూస్తే ప్రయిమరి హెల్తు సెంటర్స్ లో కూడ నేను 66 లో విచారించినప్పుడు ఒక ఎ పి సిరంటిటర్నస్ ఒకటికూడ సప్లయిచేసినట్లు లేదు. ఎందుకంటె డబ్బులేదన్నారు. ఎస్టిమేట్ కమిటివారు శిఫార్స్ చేశారు. టెట్ వాక్యూమ్అని కొత్తగా వచ్చింది. అది ఏరయితు కొనుక్కోవాలన్నా తన దగ్గరున్న పాలేర్లకు చేయించడానికి 0—75 పైసలుపెట్టి తెచ్చుకోవచ్చు. అందువలన ఇండెంట్సులో యీ టెట్‌వాక్యూమ్ ఇంక్లుడుచేసి తెప్పించి గ్రామశీమలలో వ్యవసాయరంగంలో పనిచేసేవారికి ధనుర్వాతం రాకుండా ఒక్కొక్క ప్రయిమరి హెల్తు సెంటర్‌కు ఇప్పించి ఎంతమందికి యీప్రివెంటివు ట్రీట్‌మెంట్ ఇచ్చారో తెలియచేయమనాలి. ఇప్పుడు వెంటనే చెప్పేపరిస్థితిలో లేకపోతే వెంటనే తెప్పించి అయినా చెప్పాలి. ఇంతవరకు టెట్ వాక్యూం ప్రివెంటివ్ ట్రీటుమెంటు ప్రారంభించకపోతే వచ్చేకాలంలోనయినా ప్రతిప్రయిమరి హెల్తు సెంటరుకు వారికిచ్చేమందుల సప్లయిలో టెట్ వాక్యూమ్ ఇచ్చి ఆగ్రామంలో వ్యవసాయరంగంలో ఉన్నవారందరికి ప్రతిసంవత్సరం ఆవాక్సీనం ఇవ్వాలి. అట్లాగచేస్తే యీప్రయిమరి హెల్తు సెంటర్స్‌యొక్క ప్రాథమిక ఆశయం నెరవేరుతుంది. ఇదేసందర్భంలో ఒకటి చెబుతాను, మొన్న పుష్కరాలు వచ్చాయి. శ్రీశైలంలో శివరాత్రి వచ్చింది, వాటన్నిటికి చెక్‌పోస్టుపెట్టి ఇంజక్షనులు పొడుస్తారు. నేను మనవిచేసేదేమంటే కలరా వేక్సిన్, ఇంజక్షను ఇస్తె ఇమ్యూనిటిట్రాన్‌ఫరుచేయడానికి ఏడురోజులు పడుతుంది. తిరునాళ్ళకు వారప్పటికే వచ్చేస్తారు. వచ్చేసి ఆ నీళ్ళు తాగినా తిండితిన్నా ఇవాళ పొడిపించుకున్న ఇంజక్షను వారికి పనిచేయదు. అందువలన నాసూచన ఏమంటే ఏయే గ్రామాలనుంచి వస్తారని ముందుమంచే అనుకుంటారో డబ్బుఖర్చుచేసి రైలు దిగగానో బస్సుదిగగానో పొడిచేబదులు ఆయా గ్రామాలలో ముందుగా వెళ్ళే పిలిగ్రిమ్స్ ఎవరైతే ఉంటారో వారికి ముందుగా కలరా వాక్సినుఇస్తే బాగుంటుంది. లేకపోతే రైలుదిగగానే పొడిస్తె ప్రభుత్వానికి డబ్బుఖర్చు పాడికి చెయ్యినొప్పి ప్రభుత్వానికి చెడ్డపేరు ఫలితం ఉండదు. అందువలన యీప్రకారమయినా చేయమని కోరుతున్నాను.

ఇంకొక చిన్న విషయం, క్షయవ్యాధి ఉన్నది. క్షయవ్యాధితో నిమిషానికి ఇద్దరు చనిపోతున్నారు. అమెరికాలో డబ్బు ఎక్కువయి పిచ్చాసుపత్రులు ఎక్కువవుతున్నాయి. మనకి దరిద్రంవలన క్షయవలన నిమిషానికి ఇద్దరు చనిపోతున్నారు. దానికి 64 నుంచి ఒకసూచన చేస్తున్నాను. ఇంగ్లీషు— డెవిల్ లాంగ్ ....చా

Mr. Deputy Speaker: —You have taken too much time. Is your speech going to prevent the deaths of people dying on account of T. B.

Dr. T. V. S. Chalapathi Rao: —I am quite certain that if my suggestions are put through, death will be prevented to these unfortunate patients
శానిటోరియం ట్రీట్‌మెంటు అని ఉన్నది. శానిటోరియం ట్రీట్‌మెంటులో బెడ్స్ తక్కువ. అందువలన ఇళ్లలోనే ఇస్తున్నారు. దానికి ఎర్లి స్టేజిలో శానిటోరియంలో పెట్టి ట్రీట్ చేస్తారు, ఆ జబ్బు ఇతరులకు అంటదు. ఇళ్ళలో పెట్టి చేస్తున్నప్పుడు అడ్వాన్స్‌డ్ కేసు విషయం ఒకటి నాకు తెలుసు. ఒక ఎలిమెంటరీ స్కూలు టీచరు కుటుంబం అంతా వైప్ అవుట్ పోయింది. ఎందువలన అవి జరిగింది. డామిసిలరి ట్రీట్‌మెంటు చేస్తున్నారు. తినడానికి సరయిన తిండిలేదు. ఆ వ్యాధి అతని పిల్లలకు అంటింది అక్కడి నుంచి వాని పిల్లలకు అంటింది. యీ శానిటోరియంలో ఉన్న బెడ్సుని అడ్వాన్స్‌డు కేసెస్‌కు ఉపయోగించి డోమిసిలరీ ట్రీట్‌మెంటు ఎర్లీ స్టేజెస్‌కు ఇస్తే యీ వ్యాధి వ్యాపించే ప్రమాదం తప్పుతుంది. కనుక అవయినా అంగీకరించాలని కోరుతూ ఒకటి మాత్రం కూర్చునేముందు చెబుతాను. విజయవాడ ఆసుపత్రి 1969-70లో ఏమాత్రం అయినా బాగుచేయకపోతే విజయవాడలో ఉద్యమం చేయడానికి తీర్మానించుకున్నారు యీ అల్టిమేటమ్ ఇవ్వడానికే నేను యీ రోజు విజయవాడ నుంచి వచ్చానని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రజబలి (ఖమ్మం):— అధ్యక్షా! ఈ మెడికల్ డిమాండుపై కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా రెండవ స్థానంలో ఉన్నప్పుడు భారతదేశ జనాభాలో ఆంధ్రదేశ జనాభా నాలుగవ స్థానంలో ఉన్నప్పుడు యీ డిమాండులో చూపబడిన డబ్బు ఈ నాలుగుకోట్ల మంది జనులక్షు ఎంతమాత్రం సరిపోదనే అభిప్రాయం నాకు కలుగుతున్నది. 64 వరకు భారతదేశంలో ఇచ్చిన లెక్కలు చూసినట్లయితే మనకన్నా చాలా తక్కువ జనాభా ఉన్న కేరళ రాష్ట్రాన్ని మన రాష్ట్రాన్ని పోల్చి కొన్నప్పుడు జనాభా నిష్పత్తిలో ఆంధ్రదేశం 4 వ స్థానం ఆక్రమించినప్పటికి మెడికల్ విషయంలో 9 వ స్థానంగా చూపించటం జరిగింది. కేరళలో ఉన్న జనాభా నిష్పత్తితో చూసినపుడు అక్కడ లక్షకు ఒకటి చొప్పున 85 సీట్స్ ఉంటే మనకు ఇక్కడ 58 సీట్స్ మాత్రమే ఉండటం జరిగింది. జనాభా పెరుగుదల రీత్యా ఆరోగ్య వైద్య సదుపాయాలు గురించి మన ప్రభుత్వము ఆలోచించిన తీరు చూస్తే మన కాంగ్రెసు ప్రభుత్వంలో ప్రజలకన్నా రోగాలే పెరుగుతున్నవి.

ఇటీవలి కాలంలో ప్రయిమరీ హెల్తు సెంటరు పెట్టి గ్రామీణ ప్రాంతములో నివసిస్తున్న ప్రజానీకానికి మేము ఏదో సదుపాయాలు కలుగజేస్తున్నామని నామమాత్రమైన పద్ధతులను కొన్ని ప్రవేశపెట్టారు. మొత్తం టార్గెట్స్ వేసిన హెల్తు సెంటర్సులో ఇంకా 40 సెంటర్సు ఓపెన్ చేయవలసినవి ఉన్నవి అని చెప్పారు. ఇపుడు పెట్టిన హెల్తు సెంటర్సు విషయంలో సైన్‌బోర్డు మాత్రమే మిగిలింది. అక్కడ మందులు లేవు. రోగాలు వచ్చినవారికి సరైన ప్రిస్క్రిప్షన్ ఇవ్వగలిగిన ఉత్తీర్ణులైన డాక్టర్ అక్కడ లేడు. ఇది హెల్తు సెంటర్సులో కానవస్తున్న వైద్య ఆరోగ్య విధానము. అధ్వాన్నంగా నడుస్తున్న ఈ మెడికల్ విషయాలను మనం చూసినపుడు ఈ దేశాన్ని ఎటు తీసుకుపోదలచుకొన్నారో తెలియకుండా ఉంది. మలేరియా పూర్తిగా నిర్మూలన అయినదని చెప్పి ఆ స్టాఫ్‌ను తీసివేశారు. ఆ స్కీము దాదాపు వైండ్ అప్ అయింది. మలేరియా బదులు ఫైలేరియా అనేది ఆంధ్రదేశంలో వ్యాప్తిలో ఉంది. ఇది చాలా భయంకరమైన వ్యాధిగా ఉంది. పొలంలో కష్టం చేసుకొన్నటువంటి పేదజనానికి ఇది వస్తే దీనిని బాగుచేసుకొనటానికి అతనికి ఎక్కడా ఏమీ ఆశ కనబడటంలేదు అతడు చనిపోవటం తప్ప వానికి వేరే మార్గం కనబడటం లేదు. మలేరియా పూర్తిగా పోయిందా అంటే లేదు. మలేరియా అవశేషాలు ఇంకా కొన్ని ప్రాంతాలలో ఉన్నవి. ఫైలేరియా నివారణ కోసం చూపించిన విధానాలు తగిన రక్షణలు, ప్రివెంటివ్ మెజర్స్ చాలా తక్కువగా ఉన్నట్లు యీ డిమాండులో కనబడుతున్నది. హెల్తు సెంటర్సులో సైన్‌బోర్డులు మాత్రమే ఉన్నవిగాని, ఉత్తీర్ణులైన డాక్టర్లు లేరు, మందులు లేవు అనే అసంతృప్తి ఈనాడు ప్రజలలో కనుపిస్తున్నది. మన దేశంలో ఇవాళ కుష్ఠు వ్యాధి విపరీతంగా పెరుగుతున్నది. ఏ పల్లెలో ఏ పట్టణంలో చూసినా జట్లు జట్లుగా ఈ కుష్ఠు రోగులు— సంఘంలో బహిష్కరింపబడినవారు— కనుపిస్తున్నారు. పెద్ద వికారం అయిన స్వభావంతో ఉన్నటువంటివారి విషయంలో మనం ఈ డిమాండులో చూపిన ఆదరణ ఏమిటి అన్నది చూస్తే— అది నామమాత్రంగా ఉంది. కుష్ఠు వ్యాధి పెరిగిపోతున్నది. ఈ కుష్ఠు వ్యాధి నివారణకు కావలసిన చర్యలు ఇందులో ఎక్కువగా చూపించలేదు. చాలా పరిమితమైన పద్ధతులలో చెప్పబడింది. దానిని సెంట్రల్ ఎయిడ్ మీద ఇక్కడ చేస్తామని చెప్పటం జరుగుతున్నది అంటే— అది చాలా కష్టమైన విషయం. సంఘంలో బహిష్కరింపబడినటువంటివారు— ముసలివారు కురువృద్ధులు ఈ భయంకర వ్యాధికి గురై, అష్ట కష్టాలు పడి చిప్ప తీసుకొని తిరుగుతూంటే సంఘం ఒకవైపున వారిని ఇబ్బందిపాలు చేస్తూ బహిష్కరిస్తూ, రెండవవైపు వారికి కావలసిన సదుపాయాలు ఏమీ కల్పించటం లేదు; నానాటికీ జనాభా పెరుగుతున్నది. చాలా ప్రాంతాలలో మంచినీటి కొరత ఉన్నది. తెలంగాణాలో వరంగల్ లాంటి పాతపట్నంలో ఉన్న మంచినీటి కొరత గురించి ఇక్కడ మన ఫ్లోర్ మీద కాల్ ఎటెన్షన్ మోషన్సు వచ్చినవి. రాయలసీమలో మంచినీటి కొరత ఉన్నది. మన రాష్ట్రంలో మంచినీటి కొరత తీర్చటానికి ఈ ప్రభుత్వము జాగ్రత్త తీసుకొంటున్నదా అంటే— ఈ ప్రభుత్వం 22 సం.లు పరిపాలన చేసి

ప్రజలకు కనీసం త్రాగటానికి మంచినీరు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. కనీసము త్రాగటానికి గుటికెడు నీరు ఇవ్వలేని ప్రభుత్వంగా తయారైనది.

వరంగల్‌లో నేను చదువుకొనే రోజుల్లో ధర్మసాగర్ చెరువు నుండి నీరు తీసుకువచ్చే పద్ధతి నైజాం గవర్నమెంటు అపుడు ప్రవేశపెట్టింది. ఇవాళ రెండు లక్షల మంది ప్రజలు వరంగలు నగరంలో నివసిస్తున్నారు. ఆ నీరు ఇపుడు అక్కడ సరిపోవటం లేదు. దాని విషయంలో అక్కడి మునిసిపాలిటీ గవర్నమెంటుకు ఎన్నో విజ్ఞప్తులు పంపించటం జరిగింది. కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి మానేరు మీద ప్రాజెక్టు కట్టి అక్కడ నుండి పైప్ లైను తీసి వాటర్ సప్లయి చేయకపోతే వరంగలు చాలా నికృష్టంగా తయారయ్యే పరిస్థితి ఉంది. ఖమ్మంలో 6 లక్షల రూ॥లతో వాటర్ టాంక్ నిర్మాణం ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభింపబడి, ఇంతవరకు అసంతృప్తిగా మిగిలిఉంది. తెలంగాణా మిగులు నిధుల నుండిగాని, ఇతర నిధుల నుండిగాని డబ్బు తీసుకొని ఆ పని చేయాలి. అక్కడ లక్ష జనాభా పెరుగుతున్నది. మంచి నీరు విషయం చూసినపుడు గ్రామాలలో స్త్రీలు పిల్లలు తమ పనులన్నీ మానివేసి కడవలు తీసుకొని ఒకరి తర్వాత ఒకరు బారులుగా నిలబడి ఏం నీరు త్రాగుతున్నారు? వాటర్ పైపు లైనులో గోతులు పడ్డాయి. ఆ గోతులలో పందులు పొర్లాడుతున్నాయి. మురికి నీరు అంతా దానిలో పడుతున్నది. దాంట్లో పందులు కప్పలు దొర్లుతున్నాయి. మలినం పడుతున్నది. అటువంటప్పుడు ఈ పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు ఎక్కడ ఉన్నదో అర్థం కావటంలేదు. వరంగలు ఎం. జి. ఎం. హాస్పటల్ గురించి డా॥ మూర్తిగారు చెప్పారు. అక్కడ గ్రౌండ్ ఫ్లోర్ నుండి సెకండు ఫ్లోర్ వరకు నిర్మాణం జరిగింది. దానికి బెడ్ లిఫ్టుకు ఇందులో కొంత ప్రొవిజన్ కలిగించటం జరిగింది. ఆ వరంగలు హాస్పటలులో— ఇక్కడ ఉస్మానియా హాస్పటలులో కన్నా ఎక్కువ ఎడ్మిషన్స్ ఉన్నవి. వాస్తవంగా అక్కడ ఉన్న పాపులేషన్ ఆ పరిసర ప్రాంతాల నుండి గ్రామీణ ప్రజలు ఆ హాస్పటల్సుకు వస్తున్న పరిస్థితి చూస్తే— ఆ బెడ్ లిఫ్టు కోసం కేటాయించిన ఆ 66 లక్షల రూ॥లు దానికి ప్రత్యామ్నాయంగా పైన ఇంకో ఫ్లోర్ కట్టి పేషంట్స్‌కు ఎకామడేషన్‌కు ఖర్చుపెడితే ఉపయోగకరముగా ఉంటుంది. కాబట్టి ఈ బెడ్ లిఫ్టుకు వినియోగించదలచుకొన్న డబ్బు- తాత్కాలికంగా దానికి ఖర్చుపెట్టటం ఆపుచేసి ఈ కార్యక్రమానికి ఖర్చుపెట్టాలని కోరుకున్నాను. ఖమ్మంలో 26 లక్షల రూ॥లు పెట్టి హాస్పటలు నిర్మాణం చేశారు. అనేక రకాలకు చెందిన వ్యాధిగ్రస్తులు ఆ హాస్పటలుకు వస్తే అక్కడ ఎక్విప్ మెంట్ లేని దుస్థితి ఉన్నప్పుడు ఆ రోగులను హైదరాబాదుకు పంపాలంటే అంబులెన్సు లేదు. మొన్న ఖమ్మం తాలూకాలో కేశవపురం గ్రామంలో ఒక రైటింగ్ కేస్‌లో ఒకరికి తలకాయ మీద దెబ్బ తగిలి ఆ దెబ్బతో (అతడు వ్యవసాయ కార్మికుడు) ఆ పేషంటును అక్కడి డాక్టర్ హైదరాబాదు పొమ్మన్నారు. అతడు టాక్సీలోగాని ఇతర వాహనంలోగాని పోలేక- రెండు రోజులు అక్కడే ఉడిలే కావలసివచ్చింది. హాస్పటలు అధికారులను అడిగినపుడు మా దగ్గర అంబులెన్స్ లేదు; ట్రాన్స్‌పోర్టు విషయంలో మేము నిస్సహాయులముగా ఉన్నాము అని వారు చెబుతారు.

ఆ అభాగ్యుడిని హైదరాబాద్ తీసుకువచ్చి ఆపరేషన్ చేయడంలో డిలేజరిగి ఆపరేషన్ కావడంతోనే అతడు మరణించాడు. కేవలం యిటువంటి చిన్న చిన్న విషయాలలో కూడ గవర్నమెంటు చంపడానికి పూనుకుంటుందా అని అడుగుతున్నాను. అంబులెన్సు కారు విషయంలో హెచ్చించకుండా, అవసరమైన పనులకు వెచ్చించకుండా మిగతా విషయాలకు హెచ్చించే కార్యక్రమం తీసుకోవడంలో లాభంలేదని మనవిచేస్తున్నాను. వరంగల్ హాస్పటల్‌లో ఒక క్లినిక్ చెడిపోయింది. కరెంట్ ట్రీట్‌మెంట్ యిచ్చేటటువంటిది. అది నాలుగు మాసాల నుంచి దిక్కు మొక్కు లేకుండా పడియున్నది అక్కడికి వెళ్ళినటువంటి ఒక అమ్మాయిని నిర్దాక్షిణ్యంగా ట్రీట్‌మెంట్ యివ్వక చంపడం అనేది జరిగింది. కుమారపల్లికి చెందిన ఒక పిల్ల. ఇటూ అలక్ష్యంగా ప్రజలను చావగొట్టడానికి పూనుకొన్నటువంటి ఈ ప్రభుత్వాన్ని ఏమని చెప్పాలనో ఎవరికి అర్థం కాకుండా 14 కోట్ల రూపాయలు ఈ డిమాండులో మేము చూపించాము, లాస్టియర్ కన్నా రెండు కోట్ల రూపాయలు ఎక్కువ చేశాము,ఆ ఎక్కువ చేసినది ప్రైవేట్ ప్రాక్టిషనర్సుకు యిచ్చే వేతనాలు, ధరవరలు పెరిగాయి కాబట్టి ఆ దృష్టితో మేము యిచ్చాము అని మమ్మల్ని ఈ డిమాండ్‌ను ఆమోదించమని చెప్పడానికి పూనుకోవడం బూటకం తప్ప రెండవది ఏమి లేదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ టి చిటినాయుడు (పాడేరు) :—అధ్యక్షా, ఈ నాడు మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు తమ దృష్టికి తేదలచుకొన్నాను. మా ఏజన్సీకి సంబంధించినంతవరకు ప్రభుత్వం అన్ని విధాల వ్యవసాయరంగంలో, ఎడ్యుకేషన్ రంగంలో, కమ్యూనికేషన్సు రంగంలో చాల అభివృద్ధి చూపిస్తున్నది. చాల సంతోషించవలసిన విషయమే, మెడికల్ ట్రీట్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపలేనట్లు కనబడుతున్నది. ఈ డిమాండు ప్రకారంగా ప్రతి సంవత్సరం ఖర్చు కనబడుతున్నది గాని మా ఏజెన్సీలో మెడికల్ అభివృద్ధి కార్యక్రమాల గురించి తగినంత ఉపయోగం ఏమి కనబడడం లేదు. మా విశాఖపట్టణం జిల్లా పాడేరు తాలూకాకు సంబంధించినంతవరకు ఏజెన్సీ. 6 పంచాయితీ సమితులు ఉన్నాయి. 6 పంచాయితి సమితులలో మొత్తం 7 హాస్పటల్సు ఉన్నాయి. 7 ఆస్పత్రులు సరైన అకామిడేషన్ లేక పూరి గుడిసెలలో ఉన్నాయి పాడేరు తాలూకా హెడ్‌క్వార్టర్సు అయి ఉండి కూడ హాస్పటల్ బిల్డింగు లేకుండా గడ్డివేసినటువంటి పూరి గుడిసెలో యున్నది. కొన్ని సంవత్సరాల నుంచి నేను ఎరుగక పూర్వం నుంచి అక్కడ హాస్పటల్ యున్నది. ఇంతవరకు మెడికల్ కార్యక్రమాల గురించి తగినంత అభివృద్ధి లేకుండా యున్నది. మానవ జీవితానికి అవసరమైనటువంటిది ఆరోగ్యం. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సామెత కూడ యున్నది. ప్రభుత్వం అన్ని విధాల మాకు అభివృద్ధి కార్యక్రమాలు చూపించి ఆరోగ్యం విషయంలో ఈ విధంగా ఉంచడం చాల విచారకరమైన విషయం. త్వరలో పాడేరు ఆస్పత్రి కొరకు ఒక పక్కా బిల్డింగు నిర్మించడానికి తగినంత గ్రాంట్ ఏర్పాటు చేయించి

మమ్ములను ఆరోగ్యం విషయంలో పెంపొందించాలని మనవిచేస్తున్నాను. మా పాడేరు హాస్పటల్‌లో నెలకు 50 రూపాయలు మెయిన్‌టెనెన్స్ గురించి యిస్తున్నట్లు మా డాక్టరు వల్ల తెలుస్తున్నది. కనీసం మెయిన్‌టెనెన్స్ గురించి సంవత్సరానికి రెండు వేల రూపాయలు యివ్వకపోయినట్లయితే ఆ హాస్పటల్ మెయిన్‌టెనెన్స్ కూడ చాల యిబ్బంది ఉంటుందని మనవిచేస్తున్నాను. మా ఏజన్సీ మొత్తానికి పాడేరు తాలూకా హెడ్‌క్వార్టర్సు కాబట్టి పక్కా బిల్డింగు కట్టించి కనీసం 12 పడకలు ఏర్పాటు చేయిస్తే బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను. కొన్ని హాస్పటల్స్‌లో డాక్టర్స్ కూడ లేకుండా ఉండే పరిస్థితి యున్నది. డాక్టర్స్ ఉన్నప్పటికిని దానికి మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ లేదు. ఈ కారణం చేత ఖర్చు అయిన డబ్బు కూడ వృధా అయ్యేటట్లు ఉన్నది. కాబట్టి దయయుంచి సమితి హెడ్‌క్వార్టర్స్‌లో అయినా హాస్పటల్ బిల్డింగు కట్టించి ఆరోగ్యం విషయంలో తగిన కృషి చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తూ విరమించుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు (పత్తిపాడు) :--అధ్యక్షు మహాశయా, మెడికల్ డిమాండ్‌కొరకు 14 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నామని మంత్రిగారు ప్రతిపాదించారు, ఈడిమాండ్‌గురించి కొన్ని ముఖ్యమైనవిషయాలు చెప్పాలి అనుకొంటున్నాను. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ప్రభుత్వం నియమించిన హాస్పటల్స్‌ద్వారా ఎక్కువడబ్బు ఖర్చుపెడుతూ, అక్కడ ఉన్న జనాభా నిష్పత్తిలో మీరుఖర్చుపెట్టె డబ్బు చాలకపోయినప్పటికి, యిచ్చేమందులు చాలకపోయినప్పటికి, ఏర్పాటుచేసిన పడకలు చాలకపోయినప్పటికి ఎక్కువడబ్బుఖర్చు అవుతున్నది, యిదేవిధంగా గ్రామాలస్థాయిలోకూడ ప్రభుత్వం మెడికల్ ఎయిడ్ పూర్తిగా యిస్తున్నదని భావిస్తున్నారు, అదిచాల పొరపాటు అని చెప్పక తప్పదు. గ్రామాలస్థాయిలో జనాభా నిష్పత్తిలో ప్రభుత్వం ఎంతవరకు, 22 సంవత్సరాలలోను ఆస్పత్రులను నియమించిది, నియమించిన ఆస్పత్రులలో మందులను ఎంతవరకు సప్లయి చేస్తున్నది, ప్రజలకు ఈహాస్పటల్స్‌లో ఎంతవరకు ఉపయోగపడుతున్నాయని ప్రభుత్వం ఒకపర్యాయం పర్యవేక్షణ జరిపించినట్లయితే ప్రభుత్వానికి తెలుస్తుంది. ఈవిషయంలో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అన్నిచోట్ల హాస్పటల్ పెట్టడానికి అవకాశం చిక్కదు. మొబైల్ వాన్స్‌లో సంచారక ఆస్పత్రులు ఎక్కువగా ఏర్పాటుచేసి గ్రామాలస్థాయిలో పంపించి ప్రజానీకాన్ని ఆదుకోక పోయినట్లయితే ప్రజలకు చాల అన్యాయం చేసినవారము అవుతాము. ఈవిధంగానైనా దీనిని రెక్టిఫై చేయకపోయినట్లయితే వైద్యసౌకర్యం యిచ్చుకొన్నట్లుగా ఉండదని మనవిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతంలో ప్రజానీకానికి వైద్యసౌకర్యం చాలతక్కువగా ఉన్నదని ఆ ఉన్న సౌకర్యాన్నికూడ సద్వినియోగం చేయడం లేదని, ఉన్న హాస్పటల్స్‌లో మందులుకూడ ప్రాపర్‌గా యుటిలైజు చేయడము లేదని మనవిచేస్తున్నాను. అందుచేత దీనికిఒక స్పెషల్ స్క్వాడ్‌నువేసి దఫదఫాలుగా సర్‌ప్రైజు విజిటు చేయిస్తూ, హాస్పటల్స్‌లో సేవ ఏవిధంగా యున్నదో పర్యవేక్షణ జరిపేస్తేనే గాని ప్రభుత్వంయిచ్చే గ్రాంటుకూడ సద్వినియోగం కాదని మనవిచేస్తున్నాను. 1965 సంవత్సరంలో శ్రీ చల్లపల్లి రాజాగారు

హెల్తు మినిస్టర్‌గా ఉన్నప్పుడు తూర్పుగోదావరిజిల్లాలో ప్రత్తిపాడు తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పటల్ శాంక్షన్ చేశారు. దాని నిమిత్తమై యిస్యూచేసిన జీ. ఓ. చదువుతున్నాను.

GOVERNMENT OF ANDHRA PRADESH ABSTRACT

Donations-Pattipadu, East Godavarey District-Acceptance of Donation of Rs. 10,000. and two acres of land for Construction of a Hospital Building at Pattipadu-Accepted.

HEALTH, HOUSING AND MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

G. O. MS. 1123, HEALTH, DATED 19TH MAY 1965.

Read the Following:

i. From Sri M. Veeraraghava Rao, M. L. A. Pattipadu Constituency, Kirlapudi, Samarlakota, East Godavary District, letter dated 26—1—1965, addressed to the Minister, Health and Medical.

ii. From the Director of Medical Services Ref. No. 10982/P1/A 65-2, dated 19—3—1965.

ORDER:

The Government accept with thanks the offer of Sri M. Veeraraghava Rao, to donate a sum of Rs. 4,000 only and two acres of land and a further sum of Rs. 6,000 by way of public contribution for the construction of Hospital Building at Pattipadu, East Godavary District, The amount should be deposited by Mr. Veeraraghava Rao in the District Treasury, East Godavary under P. W. D. Deposits to the East Godavary and the fact intimated to the District Medical Officer, East Godavary and the Director of Medical Services. The offer of 2 acres of land may be transferred to P. W. D. and the fact intimated to the Govrnment. The Director of Medical Services is requested to get the plans and estimation done by the P. W. D. early. The donation may be utilised for the preliminary excavation expenses and the construction may be taken up early next year by providing funds during 1966-67 for the modest hospital with 15 beds to start in the first instance.

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

S. K. M. Hussain, Deputy Secretary to Government.

ఈ విధంగా జీ. ఓ. యిస్యూచేసిన తరువాత, ఆ సైట్ దానం యిచ్చే దాతకి కొన్ని ఆటంకాలు అక్కడవున్న కాంగ్రెసు నాయకులు కల్పించిన కారణంగా సుమారు రెండు సంవత్సరాలవరకు ఆ దాత స్థలం యివ్వలేక పోయినాడు. ఆ పరిస్థితులలో, 67 లో ఆ స్థలాన్ని పుచ్చుకుని, డెప్యూటీ కలెక్టరుకు మేము వ్రాసి యిచ్చినాము. ఆ తరువాత, లాండ్ ఎక్విజిషన్ ఆక్టు రూల్సు ప్రకారంగా, దానిని 69 వ సంవత్సరంలో ఎక్విజిషన్ చేసి, ఆ సైట్‌ను హాండోవర్ చేసుకున్నారు. తదుపరి మేము పదివేల డొనేషన్‌తోను అయిదువేలు కాష్ కట్టాము. స్థలం యిచ్చినవారు 'నేను యిస్తున్నాను' అని చెప్పిన్నప్పటికి;.... ఆ స్థలం యిచ్చింది, సిరిపురం వాస్తవ్యులు శ్రీ చేతి వెంకటరత్నంగారి భార్య నేతి కామరాజమ్మగారు యిచ్చారు—ప్రజలనుంచి అయిదువేలు కలెక్టుచేసి

డి. యం. యస్, కాకినాడకు కట్టాము. మిగతా అయిదువేల రూపాయలూ కూడా కడుతున్నాము. ఈ సందర్భంలో ప్రభుత్వంవారు అయిదు లక్షల నలభైయ్యారువేల రూపాయలకు ఒక ఎస్టిమేషన్ తయారుచేయించినారు. ఈ అయిదులక్షల నలభైయ్యారువేల రూపాయలకు తయారుచేసిన ఎస్టిమేషన్ క్రింద కొంత డబ్బు అయినా ఎలాట్‌చేసి, యీ బడ్జెట్‌లో చూపించినట్లయితే మాకు ఎంతో ఉత్సాహంగావుండి, మిగతా డబ్బుకూడా మేము కట్టివుండే వారము. కాని, యీ బడ్జెట్ ప్రొవిజన్స్‌లో మాకు అదేమీ కనబడలేదు. ఈ సందర్భంలో నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే—మిగతా అయిదువేల రూపాయలుకూడా మేము త్వరలోనే కట్టేస్తాం కాబట్టి, ఆ అయిదులక్షల నలభైయ్యారువేలు ఒకే పర్యాయం యివ్వకపోయినప్పటికి, పార్ట్ పేమెంటుగా నయినా యిప్పుడు కొంత ఎలాట్‌చేస్తే, మిగతా డబ్బు మేము కట్టి వర్క్ ప్రారంభించుకుంటాము. ఆ వెనుకబడిన ప్రాంతానికి, గిరిజన ప్రాంతానికి, దగ్గరగావున్న సెమి ఏజెన్సీ ప్రాంతానికి, కాకినాడ జనరల్ హాస్పిటల్‌కు 24 మైళ్ళ దూరంలోవున్న ప్రత్తిపాడుకు హాస్పిటల్ శాంక్షన్‌చేసి, యీ వెనుకబడిన ప్రాంతానికి తగిన సహాయం చేయాలని మరొకపర్యాయం మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ నేను యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, ఒకటి రెండు విషయాలు మాత్రమే చెప్పి, నేను నా ప్రసంగాన్ని ముగిస్తాను. ముందుగా మా చీరాల హాస్పిటల్ గురించి ఒకమాట చెప్పాలి. 1955 లో ఆంధ్రరాష్ట్రానికి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగావున్నప్పుడు వారు చీరాలలో యాభై పడకలతో ఒక హాస్పిటల్ నిర్మాణం చేస్తామని బడ్జెట్‌లో ప్రొవిజన్ ఏర్పాటు చేశారు. బహుశా, 1960 లో, మన రాజా ఆఫ్ చల్లపల్లిగారు మంత్రి అయినప్పుడు, చాలా వత్తిడిచేస్తే అక్కడ స్థలం సేకరించారు. తరువాత, టి. వి. రాఘవులుగారు వచ్చారు. వారు పునాదిరాయి వేశారు. అది జరిగికూడా యిప్పటికి నాలుగు సంవత్సరాలు దాటిపోయింది. ఆసుపత్రి నిర్మాణం జరిగి దాదాపు సంవత్సరంన్నర కాలం అయిపోయింది. అయితే అక్కడ కిచెన్ నిర్మాణం కాలేదనే కారణంతో యివాళ ఆ కొత్త ఆసుపత్రిలో పందులు పొర్లాడుతున్నవి. ప్రభుత్వం ప్రజారోగ్యం విషయంలో ఎంత నిరాదరణ చూపుతున్నదో యీ ఒక్క విషయాన్ని తమకు మనవిచేయడంవలన అర్థం అవుతుంది. నేను యీ విషయాన్ని చాలాకాలంగా ప్రభుత్వానికి చెబుతున్నాను. దానికి సంబంధించి అధికారులకు కూడా నివేదించాను. కనీసం రేపు విజయదశమి రోజునైనా ఆ ఆసుపత్రిని ప్రారంభం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని మీద్వారా అర్థిస్తున్నాను. పైగా, ఆసుపత్రి పేరుకూడా—'ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య మెమోరియల్ గవర్నమెంటు హాస్పిటల్' అని పేరు పెట్టడానికి ప్రభుత్వం అంగీకరించినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ఇది ప్రారంభమైనది 1955 లో, యిప్పుడు మనం 69 లో వున్నాం. ఇప్పటికి దాదాపు పదిహేను సంవత్సరాలు గడిచింది—ప్రభుత్వం చెప్పిన మాట అమల్లోకి రావడానికి అంమవల్ల, తప్పనిసరిగా యీ పనిని జరపాలనే విషయం ఒకటి; రెండవది—

పంచాయతీసమితులకు, జిల్లాపరిషత్తులకు యీ ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను అప్పజెప్పాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నదని అంటున్నారు. వారు స్పష్టంగా బయటపడి చెప్పకపోయినప్పటికి,—ఎందుకంటే ప్రభుత్వానికి, చాలా సందర్భాలలో వారంతట వారు ఆలోచించుకుని నిర్ణయాలు తీసుకున్న తరువాత, సభ్యులకు తెలియజెప్పడమేగాని, ఒక ప్రధానమైన మార్పు చేయాలనుకున్నప్పుడు కూడా ముందుగా సభ్యులదృష్టికి తీసుకువచ్చే అలవాటు లేదు. ఇప్పటికి, బి. డి. ఓ. క్రింద అక్కడ డాక్టర్స్‌ను వేయడం జరుగుతుంది. బి. డి. ఓ. శాలరీ చాలా తక్కువగా వుంటుంది. డాక్టర్ శాలరీ చాలా హెచ్చుగా వుంటుంది. ఈ డాక్టర్ శాలరీ డ్రా చేయవలసినవాడు బి. డి. ఓ. అంతే కాదు. ఇవాళ పంచాయతీ సమితి, లేదా జిల్లా పరిషత్తుల యాజమాన్యాన వున్న హైస్కూల్స్ యొక్క నిర్వహణనుగాని, లేక ప్రాథమిక పాఠశాలలు. అప్పర్ ప్రైమరీస్కూల్సు యొక్క నిర్వహణనుగాని, అందులో వారు చేస్తున్న ట్రాన్స్‌ఫర్స్ గాని చూసినప్పుడు, ఆ అవకతవలన్నీ చూసినప్పుడు యీనాడు ఎంతటి దారుణమైన పరిస్థితులలో జిల్లాలు వున్నాయో అర్థమవుతుంది. ఇలాంటి పరిస్థితులలో ప్రజారోగ్యానికి సంబంధించిన ఇటువంటి అత్యంత ముఖ్యమైన దానిని, యీ ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను జిల్లా పరిషత్తులకు గాని, పంచాయతీ సమితులకు గాని అప్పజెప్పడం న్యాయంగాదని, దానివలన చాలా నష్టం జరుగుతుందని మనవి చేస్తున్నాను. దీనిని ప్రజలంతా ప్రతిఘటిస్తారని కూడా నేను యీ సందర్భంలో ప్రభుత్వానికి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

పోతే, యింక లెప్రాసీ విషయమున్నది. లెప్రాసీ చాలా ఎక్కువ అయిపోతున్నది. ఈ నాడు లెపర్స్ ఏ గ్రామంతో చూసినా, పట్టణంలో చూసినా, విచ్చలవిడిగా, స్వేచ్ఛగా రోడ్లపైన భిక్షాటన చేస్తూ వున్నారు. విచ్చలవిడిగా తిరుగుతూ వున్నారు. నేను మెడికల్ డిమాండులో చూశాను—దీనిని గురించి ఏమైనా ఏర్పాటు చేశారేమోనని. దీనికి సంబంధించి 18 లక్షల రూపాయలు కేటాయించామని, సర్వే చేస్తున్నామని ఒక సెంటెన్స్ మాత్రం వున్నది. యీ సర్వే ఎక్కడ చేస్తున్నారు? ప్రతి సంవత్సరం లెపర్స్ పెరుగు తున్నారు? ఇప్పుడు ఎంతమంది వున్నారు? ప్రివెంటివ్‌గా దీనికి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారు? ఏమి చర్యలు ఇంకా తీసుకోబోతున్నారు? అవేమీ ఇందులో వారు వివరించలేదు. లెపర్స్‌కు సంబంధించి, ముఖ్యంగా రెండు విషయాలు ఆలోచించాలి. ప్రతి గ్రామంలో కూడా డెఫనెట్‌గా సర్వే జరిపించాలి. దీనికి ప్రివెంటివ్‌గా ఏమైనా మందులు ఇచ్చే మార్గం ఆలోచించాలి. వారిని రిహాబిలిటేట్ చేయడానికి ప్రభుత్వంవద్ద ధనం లేకపోయినట్లయితే పంచాయతీ సమితులు గాని, మునిసిపాలిటీస్ గాని అందుకు అవసరమైన నిధిని సేకరించి, లెపర్ హోమ్స్ ఏర్పాటు చేసేట్లు చూడాలి. తద్వారా, యీ లెపర్స్ ఎటువంటి వైద్య సౌకర్యం లేకుండా, రోడ్లపైన బాహాటంగా తిరిగే విధానానికి స్వస్తి చెప్పాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోతే మునిసిపాలిటీస్‌ను, పంచాయతీ సమితులను ప్రత్యేకమైన ఫండు కొరకు లెవీ

చేయమనండి. ప్రతిచోట హోం పెట్టమనండి. ఆ విధంగా రిహాబిలిటేషన్ సెంటర్సును ఏర్పాటుచేసి, అందులో బాగై బయటకు వచ్చిన వారికి వడ్రంగం, చాపలు నేయడం, బొమ్మలు తయారుచేయడం వంటి వృత్తులలో వారిని ప్రోత్సహించ వచ్చును. ఆ విధంగా వచ్చే ఆదాయంతో, యీ ఫండుతో లెపర్సును వీధుల్లోతిరిగే విధానానికి స్వస్తి చెప్పవలసినదిగా నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రజారోగ్యాన్ని గూర్చి మేము చాలా శ్రద్ధ తీసుకుంటూ వుంటామని విపరీతంగా చెబుతూ వుంటారు. కాని, ఒక్క వుదాహరణ మీ దృష్టికి తీసుకు వస్తాను. మా చీరాల హాస్పిటల్‌ను అనుకుని నైట్‌సాయిల్ వేసే ఒక భవనం వుంది. అదికూడా ఒక భవనంలాగానే కట్టారు. ఎందుకు కట్టారో తెలియదు. అక్కడ మనుషులు, ఆ ప్రక్కనే, పడుకుంటూ వుంటారు. ఆ పేషెంట్సు పడుకునే దానికి యాభై అడుగుల దూరంలో, ఆ బెడ్స్‌కు యాభై అడుగుల దూరంలో నైట్‌సాయిల్ బిల్డింగు కట్టి, చీరాలలోవున్న మలినాన్నంతా ఆ నైట్ సాయిల్ నంతా అక్కడికి తీసుకొచ్చి పారేస్తున్నారని నేను సంవత్సరంక్రిందట చెప్పాను. దానిని అక్కడనుంచి రిమూవ్‌చేసి మరొక ప్రాంతములో పెట్టించాలని చెబితే ఇంతవరకూ పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు దానిమీద చర్య తీసుకోలేదు. ఈనాడు ఎవరైనాసరే అధికారి హైదరాబాదునుంచి వస్తే నేను చూపిస్తాను. ఒక్కసారి చూస్తే ఎంత మలినమో, ఎంత దుర్వాసన కొట్టుతోందో తెలుస్తుంది. అక్కడ గవర్నమెంటు హాస్పటలులో 12 బెడ్స్ వున్నాయి. అక్కడవున్న రోగులకు ఎంత దుర్వాసన కొట్టుతోందో, ఆ డాక్టర్లు ఏ విధంగా సహిస్తున్నారో, ఆ మునిసిపాలిటీకి ఏ విధంగా మతి పోయిందో, పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు వారికి ఏ విధంగా మతిపోయిందో నాకు అర్థం కావడంలేదు. ఇప్పుడైనాసరే తక్షణం డి.ఎం.ఒ.కు ఒక టెలిగ్రాం యిప్పించి ఆ నైట్ సాయిల్ స్టోరేజిని అక్కడనుంచి వెంటనే రిమూవ్ చేయించవలసిందిగా ప్రత్యేకంగా అర్థిస్తున్నాను. ఈ మధ్య అక్కడ స్థానికంగా అధికారితో నేను మాట్లాడితే యీ హాస్పటలు అంతాకూడా కొత్త హాస్పటల్‌కు రిమూవ్ చేస్తున్నందువలన అంతవరకు యీ రోగులు యీ దుర్వాసన భరిస్తే వచ్చే నష్టం ఏమిలేదు అని చెప్పారు. ఎంత అన్యాయమో ఆలోచించండి. కొత్త హాస్పటల్ కాబోతున్నది కాబట్టి ఆ నైట్ సాయిల స్టోరేజి వల్ల ప్రస్తుతం వున్న దుర్వాసన అనుభవిస్తే అంత నష్టం లేదని అభిప్రాయం స్థానిక అధికారులు చెప్పారంటే ఎంత నిర్లక్షం వున్నదో ఆలోచించాలి. మునిసిపాలిటీలోవున్న పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటుగాని, జిల్లాలోగాని, పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటుగానీ నివేదించినతరువాత కూడా ఇంతవరకు ఆలోచించక పోవడం చాలా అన్యాయమని మనవిచేస్తున్నాను. ఇది కేవలం మెడిసిన్స్ వ్యవహారంకాదు. సెక్రటరీగారికికూడా ఒకసారి చెప్పాను. చీరాలలో ఒక హాస్పటలు వుంది. 30 వేలు లేక 25 వేల రూపాయల మెడిసిన్స్ యిస్తున్నా మంటున్నారు కాని వాస్తవంగా ఏరోగి అక్కడకు వెళ్లినప్పటికి మందులు దొరకని

పరిస్థితి వుందని చెప్పాను. వారు దానికి ఒక కారణం చెప్పారు. ఇండియా గవర్నమెంటువారి మెడికల్ స్టోర్సు డిపార్టుమెంటు వున్నది, వారి దగ్గరనే యీ మందులు కొనవలసివస్తోంది, అందువలన సకాలంలో కావలసిన మందులు రాక-ఎలాటుమెంటు మేరకు కూడా ప్రతిసంవత్సరం యీ మందులు ఉపయోగించుకోలేని స్థితిలో చాలా హాస్పటల్సు వున్నాయని వారుకూడా అంగీకరించారు, చాలా సంతోషం. ప్రక్కనవున్న మదరాసురాష్ట్రంగాని, మైసూరు రాష్ట్రంగాని యీ మెడికల్ స్టోర్సు డిపార్టుమెంటునుంచి మందులు కావలసిన బాధ్యత లేనప్పుడు మన ఒక్క ఆంధ్రప్రదేశ్ కే ఇట్లా కొనవలసిన అక్కర ఏమి వచ్చింది? ఇప్పటికికూడా చెబుతున్నారు. 7 వేల రూపాయల మందులు ప్రైమరీ హెల్తు సెంటర్సుకు యిస్తూ మెడికల్ స్టోర్స్ డిపార్టుమెంటు నుంచి రెండున్నరవేల రూపాయల మందులుకొని మిగతా మందులు సరాసరి కొనుక్కోడానికి డి. ఎం. ఓ. కూ. ప్రైమరీ హెల్తు సెంటరులోవున్న డాక్టరుకూ అవకాశమిస్తామన్నారు. అది సరికాదని మనవి చేస్తున్నాను. నంబరు వన్ మెడికల్ స్టోర్సు డిపార్టుమెంటుకు స్వస్థి చెప్పాలి. తరువాత. డి. ఎం. ఎస్. మొత్తం రాష్ట్రానికి ఎన్ని మందులు కావలసివున్నాయో ఏయేరకాలమందులు కావలసివున్నాయో అన్నింటినీకూడా టెండర్సు పిలిచి ఏ కంపెనీలనుంచి కొన దలచుకొన్నామో—ఆ మందుల ఆథరైజ్డ్ ప్రయిసెస్ ప్రింటు చేసి ప్రతి హాస్పిటలులోని డాక్టరుకూ అది పంపించాలి. అక్కడ వున్న డాక్టరులు తమ ఎలాట్మెంటు మేరకు డి. ఎం. ఎస్. యిచ్చిన ఆథరైజ్డ్ డీలర్సు దగ్గరనుంచి, అప్రూవ్డ్ కొటేషన్సు ప్రకారం మందులు తెప్పించుకోవాలి. పేమెంటుమాత్రం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ చేయాలి. క్రిందవున్న డి. ఎం. ఓ. లను కాని పబ్లిక్ హెల్తు సెంటరులోని డాక్టరునుగాని పేమెంటు చేయమంటే పదివేల రూపాయలమందులు కొన్నిట్లుగా రశీదులు చూపించి 2,500 రు.ల మందులు మాత్రమే కొనే పరిస్థితి రావచ్చు. Hence, Local doctors must be authorised to purchase medicines at the authorised prices from the concerned, approved by the Director of Medical Services and payment to be made by the Director of Medical Services to avoid mal-practices ఇట్లా చేసినప్పుడు ప్రతి హాస్పిటలులోమకూడా మందులు దొరుకుతాయి. గుంటూరు జనరలు హాస్పిటలులో నేను ఒక మనిషిని భుజములో నొప్పివున్నదని తీసుకువెడితే ఒక ప్రత్యేకమైన—కారికాన్ ఇంజక్షను చేస్తే తప్ప అది పోదని చెప్పిన తరువాత రెండుసార్లు ఆ ఇంజక్షను చేశారు, మూడవ సారి మందులులేవు బయటకు వెళ్ళండి అని చెప్పారు. అక్కడ మందులు లేవంటే నేను చక్ చేయడానికి అవకాశం వున్నదా ? గూడులో నొప్పి వచ్చింది, బయట ఎక్కడా బాగు కావడంలేదు, పరిశీలనచేసి ట్రీటు చేయండి అంటే నేను వెళ్ళినప్పుడు ఇంజక్షన్సు చేశారు, నేను వెళ్ళకుండా నా మిసెస్‌ను పంపిస్తే మందులు అవుటాఫ్ స్టాక్ అని త్రిప్పి పంపించారు. ఇంతకంటె దారుణం వున్నదా ? డాక్టరులకు ఒక ప్రత్యేకమైన అర్హత కావాలి. వారికి ఒక రిఫ్రెషర్ కోర్సు పెట్టమంటున్నాను. డాక్టరు అంటె ఆదరణ, అభిమానం వుండాలి. రోగి చేయిపట్టుకుంటే, మందు యివ్వకుండానే ఆ రోగికి తన జబ్బు కొంతవరకు నయమయిందని

పించే భావం రావడానికి డాక్టరులలో ఆదరణ, అభిమానం వుండాలి. చాల మంది చదువుకున్నారే తప్ప వారిలో యీ రెండు స్వభావాలూ తక్కువగా వుంటున్నాయి. అందువల్ల డాక్టరులకు వుండవలసిన గుణగణాలు, వారు రోగుల దగ్గర ఏవిధంగా ప్రవర్తించాలి, ఏలాంటి ఆదరణాభిమానాలు చూపాలి, ఎంత ఆప్యాయతతో వారిని పలకరించాలి అనేదానిని గురించి డాక్టరులకు ప్రత్యేకమైన రిఫ్రెషర్ కోర్సు పెట్టవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మన కాన్‌స్టిట్యూషనులోని ఆర్టికల్ 1644 లో బాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించి ఆర్థికంగా, విద్యావిషయకంగా వెనుకబడిన తరుగతులవారికి సర్వీసెస్‌లో, ఎడ్యుకేషనులో, ప్రొఫెషనల్ కాలేజీలలోగాని, టెక్నికల్ కాలేజీలలోగాని ప్రత్యేకింపు కావాల నేది చాలా స్పష్టంగా నిర్వచనం వుంది. మదరాసులోగాని, మైసూరులో గాని, ఇతర రాష్ట్రాలలో గాని బాక్‌వర్డ్ క్లాసెస్‌వారికి అందరికీకూడా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సులో కన్సెషన్సు వున్నాయి. రిజర్వేషన్సు వున్నాయి. సర్వీసెస్ వ్యవహారం అట్లావుంచి మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు మనప్రభుత్వ నిరాదరణ నిర్లక్ష్యం ఫలితంగా దాదాపు రెండుకోట్ల మందికి పైగా వున్న వెనుకబడిన తరగతుల వారికి ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ దొరకడం లేదు. సర్వీసెస్‌లోగాని, ఎడ్యుకేషనులలోగాని ఎక్కడా అవకాశంలేదు. తెలంగాణాలో 2:1 అని, 1/8 పాపులేషను వుంటే వారికి ప్రత్యేకత కావాలంటే ఎన్నో ఆలోచనలు చేస్తున్నాము, ఎంతో ఆప్పీజ్‌మెంటు పాలసీ అవలంబిస్తున్నాము. ప్రతి బాక్‌వర్డు ఏరియా అని కాకుండా రాష్ట్రంమొత్తంమీద వున్న బాక్‌వర్డ్ క్లాసెస్ గురించి ప్రభుత్వం ఎందుకు యిలాంటి నిరాదరణ, నిర్లక్ష్యం చేస్తున్నది. ఒక కమిషను వేసికూడా ఆ కమిషను రిపోర్టు ఫలానా తేదీలోపల తెప్పించి యీ అకడమిక్ యియర్‌తో అయినా అవకాశం కల్పిస్తారా అంటే అదికూడా లేకుండా, కేవలం ఐ వాష్ మాటలే తప్ప తగు న్యాయం, రక్షణ కలుగజేయడం లేదు. కాబట్టి, నేను చెప్పిన యీ ప్రతిపాదనల గురించి ప్రభుత్వం, మెడికల్ సర్వీసెస్ డైరెక్టరూ కలిసి తప్పనిసరిగా ఆలోచించి న్యాయం కలుగజేస్తారనిమాత్రం ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) — جناب اسپیکر صاحب - منسٹر صاحب نے جو ڈیمانڈ پیش کیا ہے اسکا پہلا جملہ ہی بہت اچھا ہے کہ ہر ترقی پذیر مملکت سب سے زیادہ اپنے عوام کی فلاح و بہبود کا خیال رکھتی ہے - لیکن حقائق کا جہاں تک تعلق ہے میں سمجھتا ہوں کہ ویسا کام نہیں ہو رہا ہے جیسا کہ ہوناچاہئے - خاص طور پر یہاں کے دواخانوں کی حالت دن بدن ابتر ہوتی جارہی ہے - آپ نے اپنی تقریر میں اس بات کا ذکر فرمایا کہ ڈھائی ہزار اور اس سے زیادہ دوائیں خریدنے کا اختیار ڈاکٹروں کو دیا گیا ہے - لیکن عملی تجربہ خود آپ کے سامنے ہے کہ دواوں کی خریدی کے سلسلے میں کسطرح پیسے بنائے جاتے ہیں اور کسطرح کے دھندے ہوتے ہیں - دواخانوں سے جو دوائیں دیجاتی ہیں وہ پھر میڈیکل اسٹور کو واپس کر دیجاتی ہیں اور دھندے بنائے جاتے ہیں - یہ

ایک کھلی ہوئی بات ہے - اس سے بہتر طریقہ یہ ہوگا کہ راست کمپنیوں سے دوائیں منگائیں جائیں - یہ جو اختیار دیا گیا ہے کہ ڈھائی ہزار سے ۲۰ ہزار تک دوائیں خریدی جاسکتی ہیں تو میں سمجھتا ہوں کہ اس کا نا جائز استعال ہوگا اور اسکی روک تھام نہ ہوسکیگی - اسکے بر خلاف رشوت اور نا جائز آمدنی زیادہ ہو جائیگی - جذامیوں کی روک تھام کے سلسلہ میں بیان کیا گیا ہے - میں سمجھتا ہوں کہ قدیم حیدرآباد میں انسداد گدا گری کا ایک قانون نافذ تھا اگر اسکو روبہ عمل لایا جائے تو اور منسٹر صاحب توجہ فرمائیں تو کافی روک تھام ہوسکتی ہے - آج کل حیدر آباد کے کالجس مدرسوں اور دواخانوں کے سامنے جذامی موجود رہتے ہیں انکی روک تھام کا کوئی انتظام نہیں ہے - پہلے کے قانون کے تحت پولیس کے ذریعہ اسکی روک تھام کا انتظام کروایا جاسکتا ہے - اس میں بھی ایک کاروبار چل نکلا ہے چار آنے میں بنڈی حاصل کی جاتی اور اسمیں جذامیوں کو بٹھا کر بھیک مانگی جاتی ہے - بلدیہ کو حکومت کی جانب سے ہر سال ۱۰ لاکھ روپیہ دئیے جاتے ہیں اسکے تحت خاص خاص اسکیمیں رکھی جاتی ہیں - ہمارے منسٹر صاحب اس پر غور کریں کہ دوسری چیزوں کے لئے کہاں تک اس میں رقم فراہم کیگئی ہے - اگر اس معاملہ میں زیادہ غور کریں تو زیادہ سہولت مل سکتی ہے - میں گزشتہ ۷-۸ سال سے دیکھ رہا ہوں کہ صحت اور صفائی کے لئے ۱۰ لاکھ روپیہ دئیے جاتے ہیں لیکن یہ رقم اوس پر خرچ نہیں ہوتی - حیدر آباد میونسپل کارپوریشن اپنے طور پر دواخانے چلا رہی ہے جسکا اوسکو اختیار نہیں ہے - میں چاہتا ہوں کہ حکومت ان دواخانوں کو بھی اپنے ہاتھ میں لے لے - اور اسکا انتظام خود کرے تو بہتر ہوگا - دواخانہ یونانی کا ذکر بھی آپ کی تقریر میں آیا ہے - اس دواخانے کی تعمیر یونانی دواخانے کے لئے کیگئی لیکن اب اس میں آیورویدک دواخانہ بھی شامل کردیا گیا ہے - میں آیورویدک دواخانے کا مخالف نہیں لیکن اس طرح آہستہ آہستہ یونانی دواخانے کو ختم کرنا غلط ہے - آیورویدک دواخانے کے لئے علحدہ عمارت بنائی جاسکتی ہے -

بلڈ بینک کے تعلق سے یہ افسوس ناک واقعات سننے میں آتے ہیں کہ رکشا والے جب کرایہ نہیں حاصل کرسکتے تو وہ بلڈ بینک میں آکر اپنا خون دیتے ہیں اور پیسے لیتے ہیں - اسکے لئے کوئی اصول بنانا چاہئے اور یہ دیکھنا چاہئے کہ جب کوئی شخص خون دیتا ہے تو آخر کس مقصد کے لئے دیتا ہے - اگر کوئی شخص محض بھوک اور افلاس کو مٹانے کے لئے خون دیتا ہے تو یہ کوئی ٹھیک بات نہیں ہے - ایک فلاحی مملکت میں اگر کوئی شخص بھوک سے مجبور ہوکر خون بیچتا

ہے تو اسمیں خود حکومت کا ہی نقصان ہے - کیونکہ خود اسکی صحت پر مضر اثرات پڑتے ہیں - اس کو ختم کرنا چاہئیے -

نوٹ میں ہیلتھ انسپکٹرس کی ٹریننگ کے متعلق بھی ذکر ہے میں یہ کہونگا کہ میونسپل کارپوریشن میں جو ہیلتھ انسپکٹرس ہیں اور انکا جو سکشن ہے وہاں عجب دھندا چلتا ہے - قانون یہ ہے کہ کسی ہیلتھ انسپکٹر کو تین برس کے بعد تبادلہ کرنا چاہئیے - لیکن بعض خاص خاص انسپکٹرس کا جن کا اثر رہتا ہے ۸ - ۸ برس تک بھی تبادلہ نہیں ہوتا - توسیع پر توسیع دیجاتی ہے - اور انکو ایک ہی مقام پر رکھا جاتا ہے - کیونکہ یہ لوگ اوپر سے لیکر نیچے تک کے عہدہ داروں کو رشوت فراہم کرتے ہیں - کارپوریشن میں اس سلسلہ میں کئی بار توجہ دلائی گئی لیکن کسی قسم کا کوئی قدم نہیں اٹھایا گیا - ڈاکٹروں کے تعلق سے مجھے افسوس کے ساتھ یہ کہنا پڑتا ہے کہ جس ڈاکٹر کے اثرات ہوتے ہیں ان کو حیدرآباد میں خاص خاص مقامات پر رکھا جاتا ہے لیکن جس ڈاکٹر کے پاس کوئی سفارش وغیرہ نہیں ہوتی اسکا تبادلہ چھ چھ مہینوں میں کردیا جاتا ہے - میں یہ بات آپ کے اور عہدہ داروں کے علم میں لانا چاہتا ہوں کہ جو بے چارے غریب ڈاکٹر ہوتے ہیں ان پر جھوٹے الزامات لگاکر چھ چھ مہینوں میں تبادلہ کیا جاتا ہے - اگر کسی پر کوئی الزام لگایا جاتا ہے اسکی چھان بین کیجاسکتی ہے - لیکن چھ چھ مہینوں میں ہی تبادلہ کرنا درست نہیں ہے -

حیدرآباد میں ایک کیس پکڑا گیا کہ جھوٹے صداقت نامے داخل کرکے میڈیکل کالجس میں داخلے دلوائے گئے لیکن چونکہ وہ ایک بڑے آدمی ہیں اس لئے انکا کیس ختم کردیا جاتا ہے - لیکن کوئی معمولی آدمی ہے تو اسکو پکڑلیا جاتا ہے - میڈیکل کالجس میں جن اسٹوڈنٹس کو داخلے دئے گئے آخر اس کیس کا کیا ہوا - کیا پولس کے ذریعہ اسکی انکوائری کیگئی - محض استعفا قبول کرلیا گیا اور کیس کو ختم کردیا گیا - میں سمجھتا ہوں کہ اس تعلق سے تحقیقات کیجانی چاہئیے تاکہ دوسروں کو عبرت ہو - اور اسطرح کھلا چھوڑ دیا جائیگا تو ٹھیک نہیں ہوگا - منسٹر صاحب اس کیس کے تعلق سے تحقیقات کریں اور عبرت ناک سزا دیں تو ٹھیک ہے - فقط

श्री गड्डन्ना (मदहोल ) :— जनाब स्पीकर साहब। मैं इस डिमांड की पूरि तरह ताअीद करते हुए यह कहूंगा कि यह बहुत अहिमियत रखनेवाला डिमांड है। मसल मशहूर है कि तनदुरुस्ती हजार नेमत है। अगर आदमी तनदुरुस्त हो तो सब काम किर सकता है। छोट बड अमीर गरिब सब के लिए सेहत जरूरि है। इस लिए इस डिमांड के लिए जितना भी पैसा रखा जाए अच्छा हैं। लेकिन हमारि आर्थिक स्थिति की वजह से जतना बजट रखा जाना चाहिए था उतना नहीं रखा गया कम रखा गया है यह मेरा खयाल

है। हमारे मिनिस्टर साहब और डाइरेक्टर साहब बडे अच्छ आदमी हैं लेकिन बजट न हो तो वह भी मजबूर हैं-मरीजों में यह एहसास पाया जाता है कि दवाओं अच्छी तरह सप्लाई नही की जा रही हैं। जिस मेकदार में दवाओं सप्लाई की जानी चाहिए उस मेकदार मे नहीं खास तौरपर सांपका सिरम और टिटानिस के इनजेक्शन की इन दवाखानों में बहुत जरूरत होतीहैं अगर देहात के दवाखानों में टिटानस के इनजेक्शन वगैरह सप्लाईन किए जाओं तो वहां के लोगों को बडी परेशानी होती है। बाज औकात निजामाबाद वगैरह दूर दराज मकामात से मरिजों को हैदराबाद लाना पडता है। और यहां लाने लाने तक मरिज खत्म हो जाता है। इस लिए मैं कहूगा कि छोटे छोटे दवाखानों में इन दवाओं को सप्लाई किया जाना चाहिए। हो सकता है कि यह दवाओं जल्द खराब हो जाए इस लिए इन को महफूज रखने के लिए रेफरिजियेटर भी सपलाई करना चाहिए। जजगीखानों के ताल्लुक से मैं यह कहूंगा कि चूंकि हम सब बच्चे वाले हैं इस लिए हम जानते है कि इसका अच्छा इन्तजाम होना कितना जरूरी है। जजगी औरत की दूसरी जिन्दगी होती है। देहात में जजगी के लिए कितनी मुशकिल होती है यह बात देहात में रहने वालों को अच्छी तरह मालूम है। इस लिए मै चाहता हूं कि जजगीखानें का अच्छे से अच्छा इन्तेजाम किया जाय। देहाता में सेन्टर कायम करके दवाओं का इन्तेजाम किया जाए ताकि देहातियो को मुसीबतों का सामना न करना पडे। इस के बाद में मलेरिया के ताल्लुक से यह कहूंगा कि पहले मच्छरों को मारने के लिए डी डी टी इस्तेमाल की जाती है थी। उससे खटमल भी मर जाते थे। अब वह स्कीम खत्म हो गई है जिस से देहात में बडी परेशानी हो रही है। गरीबों की नीदें इन मच्छरों की वजह से हराम होगई हैं। वह लोग दिनभर मेहनत करते हैं लेकिन इन मच्छरों की वजह से रातों को आराम से सो नही सकते। इल लिए इस स्कीम को फिर चालू किया जाए और मच्छरों की मुसीबत को खत्म किया जाए।

दवाखानों में जो पलग होते हैं उन की गद्दियां अैसी होती हैं कि उन पर कोअी सो नही सकता। अगर इन पर कोई सोजाए तो उस को नई नई बीमारियां पैदा होने का अन्देशा रहता है। उन पुरानी गद्दियों को निकाल कर नई गद्दिया सप्लाई किया जाए।

मरीजों की खूराक के सिलसिले में बहुत जमाना पहले पैसे मुकर्रर किय गए थे जो काफी नहीं हो रहे हैं। इसको बढाना चाहिए। हमारे ताल्लुके मदह्नोल में डाइरेक्टर साहब आए थे वह देख कर गये। मुख्य मंत्री भी देख थे। वह दवाखाना ५० साल पहले का है। वहां पर बेड्स (beds) काफी नहीं हैं। बेड्स के इजाफे के लिए उन्होंने मंजूर कर लिया कि वहां सिर्फ १६ बड्स हैं। ताल्लुके मदह्नोल पर जजगीखाना नहीं है लेडी डाक्टर भी नहीं है वहां सेन्टर बनाकर लेडी डाक्टर और जजगीखानें का इन्तेजाम किया जाए तो ठीक है। भैंसा में जजगी खाना भी है और लेडी डाक्टर भी है। लेकिन बद-किस्मती से यहां नहीं है। १५ साल पहले कनट्रिब्यूशन से वह दवाखाना खायम किया गया थी। इस लिए नया जजगीखाना बनाम के लिए इस साल फंड्स रखे जाअें तो ठीक होगा।

आयुर्वेदिक दवाखाने के ताल्लुक से मै यह कहूंगा कि एक स्पेशल आफिसर इस के लिए हैं लेकिन मुफ्त मकान में दवाखाना रहने से जगह कम रहती है। मुफ्त मकान हासिल किया जाए तो एक आध कमरा दे दिया जाता है। वहां मरीजो के बेठन के लिए भी जगह नहीं रहती। इस लिए बडा मकान किराये पर हासिल करके आयुर्वेदिक दवाखाना खोलना चाहिए। मैं जो सुझाव आपके जरिय मंत्री साहब के पास पेश किया हूं मुझे उम्मीद है कि वह उस पर अमल करेगे। आपन मुझ जो समय दिया है उस के लिए मैं आप का शुकरिया अदा करता हूं।

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల):—అధ్యక్షా మంత్రిగారి హెల్త్ డిమాండును చూస్తూ ఎంత డబ్బు ఖర్చవుతుందో అంచనా చెప్పినారు మనం ఈ రోజులలో ఎక్కడ చూసినా త్రికోణం గుర్తుతో డేంజరస్ సింబల్ జ్ఞాపకానికి వస్తుంది. ఏదో విధముగా యిది కనిపిస్తుంది. ఇవ్వాళా రేపు మందులు యిచ్చి రోగులను బ్రతికించే బదులు ఎక్కువ డబ్బు బర్త్ కంట్రోల్ పైన ఖర్చు పెడుతున్నారు. పల్లెటూర్లకు విజిటర్సుగాని, నర్సెస్ గాని వెళ్లడంవల్ల ఒక విధమైన అసహ్యకరమైన భావన వచ్చేటట్లు హెల్తు డిపార్టుమెంటు చేస్తున్నారని చెప్పకతప్పదు. సెంట్రలు మినిస్టరు అనేక విధాలు బర్త్ కంట్రోలు, బర్త్ కంట్రోలు, బర్త్ కంట్రోలు అని స్మరిస్తూ పిల్లలు లేని సంవత్సరం ఉంటే సంతోషిస్తాను, మూడు సంవత్సరాలు పుట్టకుండా చేస్తాను అని ప్రకటిస్తున్నారు. నేను హార్టు కంప్లయింటుగాని, టి. బి. గాని కుష్టుగాని రాకుండా చేస్తానని చెప్పడానికి బదులు వారు ఆ విధముగా ఎందుకు చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఉన్న వనరులను వినియోగించకుండా పిల్లలు పుట్టకుండా చేస్తామనడం ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వీరి ప్రచారం వల్ల గ్రామాలలో వీరు కనిపిస్తే చాలు పట్టుకోండి అనేవరకు పరిస్థితి దిగజారి పోయింది. నాకు రెండు ఉదాహరణలు తెలుసును. బర్త్ కంట్రోలు ఆపరేషనువల్ల ఒకాయన మళ్లా భార్య అక్కర లేకుండా అయిపోయింది. డైరెక్టరుగారికి కంప్లయింటు యివ్వడం కూడా జరిగింది. ఒకాయన ఈ ఆపరేషనువల్ల వెంటనే చచ్చిపోయాడు. ఈ ఆపరేషనువల్ల భార్యను కొట్టే పరిస్థితికి తీసుకువచ్చింది. ఈ లూపులు, టేబ్లెట్సు గురించి గ్రామాలలో చెబితే అసహ్యించుకుంటారు. బర్త్ కంట్రోలు ప్రచారం సిగ్గువిడిచి చేస్తున్నారు. ఎక్కడ చూసినా త్రికోణం. ఇద్దరు, ముగ్గురు చాలు అనే నినాదాలు. మంత్రులు గ్రామాలకు వచ్చినప్పుడు చిరుతలు చేత పుచ్చుకుని యిద్దరు లేక ముగురు చాలునని పాడుకుంటూ వెళితే బాగుంటుంది. ఇది హెల్తుకి సంబంధించిన విషయం. దీనివల్ల ఎంత సక్సెస్ అయినారో చూడాలి. దీనివల్ల చెడు లేదని చెబుతున్నారు. కాని ఒకవిధముగా చూస్తే దీనివల్ల మన దేశానికి హానికరమైన విషయమని హెచ్చరించక తప్పదు. మానవుని ఆరోగ్యం కాపాడి ఏ విధముగా ఎక్కువకాలం బ్రతికేటట్లు చేయగలం అని ఆలోచించాలి. టి. బి. విషయం ఆలోచించండి. ప్రతి వారికి వస్తున్నది. ఏజ్ రెస్ట్రిక్షన్స్ లేకుండా వస్తున్నది. ఇంతకుముందు 40 సంవత్సరాల వారికి హార్ట్ ఎటాక్ బాధని

50 సంవత్సరాలు దాటినవారికి నీరసంగా ఉన్నవారికే టి. బి. వస్తుందని ఏజ్ రెస్ట్రిక్షన్స్ ఉండేవి. ఆ విధమైన రూల్స్ అండ్ రెగ్యులేషన్సు ఉండేవి. కాని యిప్పుడు వయస్సుతో నిమిత్తం లేకుండా రోగాలు వస్తున్నాయి. 24 సం రాల అబ్బాయికి హార్టు ఎటాక్ వస్తున్నది. మూడు సంవత్సరాల అమ్మాయికి టి. బి. వస్తున్నది. ఈ విధముగా దేశంలో రోగానికి వెనుకని ఏజ్ రెస్ట్రిక్షన్ లేకుండా పోయింది. మందులు బాగా అభివృద్ధి చెందుతున్నాయి. హార్టు తీసి హార్టు పెట్టే పరిస్థితి ఉన్నప్పుడు సరిగా మందులు లేని పరిస్థితి ఉంచడం ఏమి న్యాయం? మీరు చేసే వైద్య సౌకర్యం ఎంతవరకు అందుతున్నాయి? ఈనాడు హాస్పిటల్‌లో బెడ్స్ దొరకడం లేదు. దానికి కూడా ఎం. ఎల్. ఏ రికమెండేషను కావలసి వస్తున్నదంటే మన హాస్పిటల్సు పరిస్థితి ఎట్లా ఉందో ఆలోచించుకోవాలి. సీరియస్‌గా ఉన్న కేసు తీసుకుని వెళితే బెడ్స్ కాళీ లేవు క్రిందను పడుకో పెడతామంటారు. వారికి యిష్టం వచ్చినవారికి బెడ్స్ యిచ్చిన ఉదాహరణలు చాలా ఉన్నాయి. పరిస్థితి ఈ విధముగా ఉంటే ప్రజలకు ఏవిధముగా సహాయం దొరుకుతుందని ఆలోచించుకోవాలి

శ్రీ సి. జంగారెడ్డి:—ఇచ్చే మందులు ఎక్కడకు పోతున్నవి, ఎంత మందికి వైద్య సౌకర్యాలు దొరుకుతున్నవి ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ప్రైవేటు ప్రాక్టీసు తీసివేసిన తరువాత ప్రైవేటు డాక్టర్లకు గిరాకీ పెరిగినది. ఆర్. యమ్. పి. లు అని సూదులు గ్రుచ్చి డబ్బును బాగా సంపాదిస్తున్నారు. వారికి వున్న గౌరవము ప్రైమరీ హెల్తు సెంటర్సులో వున్న డాక్టర్లకు కూడ లేని పరిస్థితి వున్నది. ప్రైమరీ హెల్తు సెంటరు పెట్టినచోట ఆ డాక్టరు గ్రామాలు తిరగవలసిన బాధ్యత వున్నది. విలేజెస్‌ని గ్రూప్ చేసి క్యాంపులు పెట్టాలి. ఆ రోజున పోయి మందులు యివ్వాలి. కాని డాక్టరు దవాఖానాలోనే కూర్చొంటారు. వారు తిరిగే పరిస్థితి లేదు. హంగు బాగా వుంటుంది. 4 గురు ఇనస్పెక్టర్సు వుంటారు. నలుగురు నర్సులు వుంటారు. వారికి జీప్ వుంటుంది. ఆ జీప్ సినిమాకు పోవడానికి పనికి వస్తున్నది కాని పల్లెలలో తిరిగి రోగులకు మందులు యిచ్చే పరిస్థితి లేదు. వెనుకటి రోజులలో పల్లెలలో పసర్లు. అవి యిస్తూ వుండేవారు. చిన్న డాక్టర్లకు వున్న గౌరవము కూడ ప్రైమరీ హెల్తు సెంటర్సులో వున్న M. B. B. S. డాక్టర్లకు వుండటము లేదు. పట్టణాలలో కరెంటు, taps కి అలవాటుపడి వుంటారు. కాలేజీ విడిచి పెట్టగానే పల్లెలలో వేస్తారు. వారికి వారానికి ఒకసారి సినిమా చూడకపోతే నల్ల నీరు త్రాగకపోతే వారి మనస్సు ఒప్పదు. కోర్టు కేసులు కూడ వుంటాయి అందువల్ల పట్టణములో 3, 4 రోజులు మజాగా వుండిగాని ప్రైమరీ హెల్తు సెంటరుకు వెళ్లరు. హౌస్ సర్జన్ పూర్తి అవగానే ప్రైమరీ హెల్తు సెంటరుకు పోస్టు చేయడము వల్ల యిటువంటి ప్రమాదాలు ఎన్నో కన్పిస్తున్నవి. విచిత్రమైన రోగాలు వస్తున్నవి. 5-6 సంవత్సరాలు అనుభవము వున్న, ఓపిక వున్న డాక్టర్లను వేయడము చాల అవసరము. రోగులు చెప్పే విషయాలను ఓపికగా వినే డాక్టరు వుంటే రోగికి తృప్తి వుంటుంది. గవర్నమెంటు హాస్పిటల్‌కి పోతే

రోగిని పరీక్ష చేసేది లేదు. నీ పేరు ఏమిటి అని అడగడం, వ్రాసి యివ్వడము జరుగుతుంది. డాక్టరు ముందు 3,4 రకాలు గోళీలు వుంటాయి. 2 గోళీలు యిస్తారు. ఎప్పుడు వేసుకోవాలి, ఎట్లా వేసుకోవాలి అనేది చెప్పరు కాంపౌండరు దగ్గరకుపోయి తెలుసుకోవలసి వుంటుంది. గవర్నమెంటు చేస్తున్న కృషికి ఏమీ ఉపయోగము లేకుండా వున్నది. కాకతీయ మెడికల్ కాలేజిలో 1200 మంది విద్యార్థులు వున్నారు. ఈ మధ్య ఆందోళన సందర్భముగా విద్యార్థులు ఫీజు కట్టకపోతే స్టాఫ్‌కి జీతాలు రావడములేదు దానిని ప్రభుత్వము తీసుకోవాలని ఎన్నాళ్ల నుంచో పోరాడుతున్నాము ఇంతవరకు గవర్నమెంటు తీసుకొనలేదు. తీసుకోకపోతే దానికి కావలసిన ఎయిడ్ యివ్వకుండా యిబ్బంది పెడుతున్నారు గవర్నమెంటు వెంటనే తీసుకొని విద్యార్థులకు అదనముగా వున్న భారాన్ని గురించి ఆలోచించాలని కోరుచున్నాను. ఆయుర్వేదము, యునాని; హోమియోపతి గురించి మన ప్రభుత్వము ఏమీ పట్టించుకొన్నట్లు లేదు. ఆయుర్వేదములో గత సంవత్సరము డిగ్రీ కోర్సును పెట్టారు. వారికి ఉద్యోగాలు ఎక్కడ యిస్తారు? వారి స్కేలు ఏమి అనేది ఆలోచనే లేదు. ప్రభుత్వము ఇచ్చే ఆర్డర్సు గవర్నమెంటు కాలేజీకి వర్తిస్తుంది. కాని అనంత లక్ష్మి ఆయుర్వేద కళాశాలకు ఆ జి. ఓలు వర్తించవు. గవర్నమెంటు కాలేజీని యూనివర్సిటీ రికగ్నయిజు చేస్తుంది. అనంత లక్ష్మి ఆయుర్వేద కళాశాలను రికగ్నయిజు చేయరు. అక్కడున్న విద్యార్థులకు అడ్మిషను లేదు. అక్కడున్న విద్యార్థులకు స్టైపండు లేదు. ఆయుర్వేదము పైన మనము సవతి తల్లి ప్రేమను చూపుతున్నాము. డాక్టర్సు పిల్లలు, తల్లులే ఆయుర్వేద మందులు వాడుతూ ఈ మందులే గొప్పవని చెపుతున్నారు. దీనిని గురించి సరియైన ఆలోచన లేకపోవడము వల్ల ఆయుర్వేద వైద్యము క్షీణించిపోతున్నది. ఇండియన్ మెడిసిన్ మంచి మందులు కాబట్టి సరియైన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. B. Sc. పబ్లిక్ హెల్తు అని పెట్టారు. M. B. B. S. చదివే వారు చదివే పుస్తకాలు వీరు చదువుతారు. B. Sc. పబ్లిక్ హెల్తు అంటే ఒక సంవత్సరము కోర్సు ఎక్కువ. వారికి శ్రమ ఎక్కువ. స్కేలు చాల తక్కువ. బర్తు కంట్రోల్ విషయములో ప్రాపగాండా చేయడానికి సోషల్ ఎడ్యుకేషను ఆఫీసరు వుండేవారు. వారు సరిపోవడములేదని ఈ ప్రచారము కొరకు B. Sc పబ్లిక్ హెల్తు వారిని వేశారు. డాక్టర్సు లేనప్పుడు వారు చేయవలసిన పని అంటే మందులు యివ్వడము. రోగిని పరీక్ష చేయడము చేయవలసి వుంటుంది. మందులు యిస్తూ వుంటారు వారికి యిచ్చే స్కేలు రు. 150/- లు అగ్రికల్చర్ B. Sc. వారికి రు. 350/- లు, వీరికి రు. 150/- లు. ఎక్కువ తక్కువ ఈ బర్తు కంట్రోల్ విషయములో చెబితే ఆడవారిచే, మగవారిచేత తన్నులు తినవలసిన పరిస్థితులు ఏర్పాడుతాయి. అందుచేత వారి స్కేలు విషయము ప్రభుత్వము ఆలోచన చేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, వైద్య శాఖ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. న్యూరో సర్జికల్

యూనిటును జనరల్ హాస్పిటల్, గుంటూరులో నెలకొల్పవలసిన అవసరము వున్నది. కృష్ణా, గుంటూరు జిల్లాలలో జన సమ్మర్దము ఎక్కువగా వుండడం వల్ల, వెహికిలర్ ట్రాఫిక్ ఎక్కువ అయిపోయి యాక్సిడెంట్సు ఎక్కువగా అవుతున్నవి. హెడ్ ఇంజరీస్‌కి ఇమీడియట్ అటెన్షన్ లేకపోతే కోలుకొనడము కష్టము Intra franil tumors, brain tumors విషయములో ఇమీడియట్ ఆపరేషను అవసరము. హెడ్ ఇంజనీరీస్‌కి ఏ హైదరాబాదుకో, మద్రాసుకో వెళ్లవలసినదే. కాని గుంటూరులో ఏ విధమైన సౌకర్యము లేదు. ఈలోపల brain కి irreversible damage జరిగి సాధారణముగా పేషెంటు చనిపోవడము జరుగుతున్నది. ఇప్పుడు న్యూరో సర్జికల్ డాక్టర్సు యిద్దరు వున్నట్లుగా తెలుస్తున్నది. అవసరమైతే ఒకరిని గుంటూరుకు పోస్టు చేయడముగాని, లేకపోతే కొత్త పోస్టును క్రియేటు చేయడముగాని అవసరమని మనవి చేస్తున్నాను. గుంటూరులో ఎండలు హెచ్చు. ఎండకాలములో 2, 3 నెలలు సర్జరీ చాల తక్కువగా వుంటుంది. మేజరు సర్జరీ almost impossible అందువల్ల ఆపరేషను థియేటరును ఎయిర్ కండిషను చేయడము, పోస్టు ఆపరేటివ్ వార్డును ఎయిర్ కండీషనుచేస్తే మంచిదని మనవిచేస్తున్నాను. ఇక కేన్సర్ ఎక్కువ అవుతున్నట్లుగా తోస్తున్నది. గుటూరులో ఫిమేల్ కేన్సర్ కేసెస్ దాదాపు 700 వున్నవి. అంటే యిక్కడ హైదరాబాదులోని కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో వున్న సంఖ్యకు సమానము. 700 ఫిమేల్ కేసెస్. యితరత్రా ఎన్ని వున్నాయో. ఇటువంటి సందర్భములో అక్కడవున్న డీప్ ఎక్సరే ప్లాంటు చాల పాతది. Out moded అక్కడ కోబాల్ట్ యూనిట్ చాల అవసరము. కేన్సర్ ట్రీట్‌మెంటు చాల ఇన్ ఆడిక్వేట్ ట్రీట్‌మెంటు. It is not equal to the needs of the patient. అందువల్ల గుంటూరులో కోబాల్టు యూనిట్‌ని నెలకొల్పవలసిన అవసరము ఎంతైనా ఉన్నదని మనవిచేస్తున్నాను ఔట్ పేషేంట్సు అటెండెన్సు మాగ్జిమమ్ నంబరు గుంటూరులో వున్నది. స్టేటు మొత్తముమీద మాగ్జిమమ్ నంబరు గుంటూరుదే It is in thousands, all departments put together. That is an established fact. varieties of cases చాలా హెచ్చు. రిసర్చి చేయదలచుకొంటే it affords great opportunity. అక్కడున్న టీచింగ్ హాస్పిటల్సు ఆల్ ఇండియా లెవెల్ ఇన్‌స్టిట్యూట్‌గా రెయిజ్ చేయవలసిన సందర్భమువుంది. Clinical material available at Guntur affords great opportunity for the establishment of an all India Research Institute.

ఫామిలీ ప్లానింగ్ గురించి చాలామంది చెప్పారు. నా అనుభవంలో చూస్తే దీనికి చాలా డబ్బుఖర్చు పెడుచున్నారుకాని అందులో 50% మాత్రమే ఉపయోగ పడుతున్నది. దీనిగురించి చాలామంది ఫాల్స్ ఫిగర్స్ ఇస్తున్నారు. మనకు వచ్చే లెక్కలు నమ్మటానికి వీలులేనివి.

ఈబడ్జెటులో లెప్రసి కంట్రోలుకు పద్దెనిమిదిన్నర లక్షలు కేటాయించారు. అది కుష్టురోగుల సర్వే కార్యక్రమానికి, శిక్షణ కార్యక్రమానికి సంబంధించినది. నిజానికి చూస్తే More than everything else, compulsory treatment is the thing that is required to eradicate leprosy. అవసరమైతే లెజిస్లేషన్

అయినాచేసి కెవ్రసికి కంపల్సరి ట్రీట్‌మెంటు ఏర్పాటుచేసి కెవ్రసిని పూర్తిగా రూట్ అవుట్ చేయడం చాలా అవసరం. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నప్పటికీ ఈ శాఖకు కొంతడబ్బు కేటాయించడం సంతోషమే కాని అవసరమైనన్ని హెల్త్ మెజర్స్ తీసుకోలేక పోతున్నాము. అవసరమైతే హెల్తుసెస్ అయినా విధించి దీనికి అవసరమైన డబ్బు పూర్తిగా కేటాయించాలని, ఇంకా ఎక్కువగా ఆరోగ్యపథకాలు చేపట్టాలని నేను సూచిస్తున్నాను.

ఇక, డయిట్ విషయంలో ఒక రోగికి రూపాయి పావల ఇస్తున్నారు ఈనాటి ఆహారపదార్థాల ధరల పెరుగుదలచూస్తే అది సరిపోదు. కేన్సర్ హాస్పిటల్స్‌లోకూడ అదేధర ఇస్తున్నారు. ఈనాటి పరిస్థితులలో అదిచాలదు కనుక ఆచార్జిని పెంచి రోగులకు పుష్టికరమైన ఆహారాన్ని అందజేయాలని మనవి చేస్తున్నాను.

ఇక, ప్రైవేటు ప్రాక్టీసు విషయం చేస్తే It may be too early to go back. టీచింగ్ హాస్పిటల్స్‌లో చండీగర్‌లో మాదిరి స్కేల్స్‌ఇచ్చి ఎటాక్ ఓష్టేషన్ చేయించవచ్చు. కన్సల్టేషన్ ప్రాక్టీసు మఫసిల్స్‌లో వీలు అవుతుందేమో ఆలోచించవలసిందిగా మనవిచేస్తూ, ఈ డిమాండును పూర్తిగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Smt. Rama Kumari Devi (Madugula):—Mr. Speaker. Sir, in supporting the Demand on Medical and Public Health, I will have to bring to the notice of the House certain necessities to improve the K. G. Hospital. Today most of the people of the Vizag District as well as Srikakulam District have complaints against the Management of K. G. Hospital. What these complaints are, everyone knows very well, but no one will look into the complaints. Someone should bring it to you. I feel that if I do not bring it to you and to the Government it will be an injustice to the people. Although the Superintendent of the K. G. Hospital is a responsible person, he is helpless and he cannot do many things because for most of the things he will have to send up his papers to the D M.S. So, I feel that if I do not bring the facts to the notice of the Government, it won't be fair.

You know, Sir, that the K. G. Hospital at Vizag is one of the oldest and well-known institutes serving the needs of most backward regions i. e., the twin districts of Vizag and Srikakulam. You know very well, Sir, that the Vizag town area has gained importance during recent years due to the precent industrial development. This city and the surrounding area has grown very rapidly but it pains me to say that the Hospital has not grown to meet the just needs of the local public.

During 1952, an area of 5½ acres was acquired adjacent to the Hospital buildings and quarters for post-graduates and House-Surgeons was constructed there. Then, the bed strength of the Hospital was only 700. The bed strength has subsequently increased to 1,033 with many special wards like Neuro Surgery, Orthopaedic Surgery Thorasic Surgery etc., and Medical Records Department, Central

Sterile Supply Deparment and Hospital Pharmacy etc. added to it. No additional construction of buildings was made.

It is most unfortunate that even one Doctor from the biggest hospital was not taken into the Consultative Committee to represent the just needs of the said hospital when from the twin cities two persons were taken. I do not like to mention their names.

I place the following facts before you and the Government for kind consideration and for taking necessary and urgent steps to improve K. G. Hospital. The first and foremost thing is construction of new buildings. At present the hospital is very congested. There are many special departments added to this Hospital. Special mention may be made of Neuro Surgery, Orthopaedic Surgery, Thorasic Surgery, Medical Records Department etc. Inspite of adding all these departments to the Hospital, no new buildings have been constructed to accommodate these departments. All these departments are located in the same old building. Now the Hospital is very congested and both the staff and the patients feel difficult to be there There is not much space in the Department. When I just think about OP. there are four out patient departments - General Opthalmic, ENT and Paediatric. Except the General, the other three OP Departments are located far from their respective wards. The patients feel difficult to get in the wards after admission. Therefore, in this respect, the Government must acquire the private lands nearby the said Inpatients ward and construct new building for the said OP Wards,

I have already pointed out that the patient strength has considerably increased but not the number of Nurses. Neither the staff nurses nor the Head nurses have been increased. As I said, while the previous strength of in patients in the Hospital was 700 in 1952, it has increased, almost doubled, now. The In-patient wards are morecongested and the patients are put up in the verandahs. It is not good. They are facing lot of difficulties during the rainy and cold season. This Hospital requires additional construction for which further acquisition of adjacent lands should be taken up, Operation theatres also require more accommodation. Operations are very complicated and as the Department knows very well certain facilities are called for and the patients need lot of care. It is very regrettable to say that the Doctors also feel sometimes that they are not doing the operations but they are just making experiments.

It is most unfortunate that the repairs of the building are not kept with the needs. The flooring of the Surgical wards and other departments are not kept up well. We need Mosaic flooring. 5 years back, it was recommended by the Secretary, Krishnaswamy. Ministers also had visited the Hospital from time to time and they also said it is most essential because the old flooring is so bad that lot of infections will be caused to the patients after operations when they need more care. I am sorry to point out that still the work has not been taken up.

(Mr. Speaker in the Chair)

Then, there are no proper sanitary conditions in the Hospital.

In respect of drainage, I wish to say that at present there are open drains. Since varandahs are open, due to the open drainage, foul smell is spreading all over and more infections are coming which is not good for the patients. Because of these open drains, the doors should be closed. Our hon. Minister has not yet passed any orders for covering them with cement slabs.

The water supply is not adequate to meet the needs of the Hospital. It is also a known fact that when we approached the Minister, he said, the authorities are willing to give more water, but it will not help the position as the pipes are all old. We need over-head tanks to be constructed. Many water supply pipes are old and rusty and lot of leakage is there. The entire pipe-line which is old and rusty needs to be replaced. The Municipality will definitely give more water if the pipe-line will be repaired.

There is so much rubbish in the K.G. Hospital and we do not know how to get rid of it. When I went and reported the matter to the PWD authorities, they said it is not their work. When I referred the matter to the Superintendent, he said, he has no money to do it. It was very surprising for me to hear this, because in the twin cities here, to he conditions in many hospitals are different. At least something should be done to remove all this rubbish and clear off the weeds. Green lawns should be laid so that patients will have some place to relax outside.

As regards equipment, I may state that every time when the list was sent up from there, for one reason or the other, it was rejected. For the running of the Hospital, certain things are most essential which should be sanctioned. I have got a list of their requirements viz., Neuro Surgical Chair, Skin Planning machine, Spectro Photo Electric Colorimeter. Bennets Respiration, Ciniradio-graphy and Projector, Lowens Cardiovertex etc., but I do not know why their requirments have already been cancelled. Then, there is this Blood Bank. Some of the machines are condemned, but the Superintendent has no right to remove them. He has to send it every time to DMS. This is a pitiable state of affairs when people are pouring in to give blood donations. When the area of the town is increasing with so many industries, there are bound to be more casualties., and you need more and more blood. But we cannot give sometimes because the arrangements are not perfect.

We need to aircondition two rooms because we have two machines: one is 700 MA and another 500 MA. When they were given it was recommended that they should be placed in airconditioned rooms. These are facts known to the Department. Though the DMS is competent to sanction air-conditioning of the rooms, he has not done it for the last two years. If these machines are not used in air-conditioned rooms, the DMS will be responsible for all the damages arising therefrom. It is most unfortunate that he is neglecting his duties. There are so many small things for which the Superintendent will have to write to the DMS. I want certain general permis-

sion to be given to the Superintendent to take up matters. Otherwise it will be difficult for us to come here often. Especially after Session I do not like to come to DMS

శ్రీ టి. చంద్రశేఖర రెడ్డి :— అధ్యక్షా, డిమాండును సమర్థిస్తూ ఆరోగ్య విషయంలో కొన్ని సూచనలు చేయదలచాను. ఆరోగ్య కేంద్రాలు దశలవారిగా ప్రారంభించబడ్డాయి. దశలవారిగా ప్రారంభించబడిన యీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్టాఫింగుపాటరన్‌కు సంబంధించినంతవరకు ఒక్కొక్క సంవత్సరం ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒక విధమైన స్టాఫింగు పాటరన్ ఉంది. రాష్ట్రమంతా యూనిఫారం స్టాఫింగు పాటరన్ చేయాలని చాలసారులు చెప్పాము. అయినా ఉన్న ప్రాథమిక కేంద్రాలలో యూనిఫారం స్టాఫింగు పాటరన్ ఎందుకు అమలుచేయలేదు అనే విషయం విచిత్రంగా ఉంది. ఇదే కాకుండా యీ కేంద్రాలు ఏ రకంగా పని చేస్తున్నాయనేది ఆలోచిస్తే చాల అధ్వాన్నంగా ఉన్నాయని చెప్పకతప్పదు. ముఖ్యంగా యీనాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాను దానికి కావలసిన హెల్తు ఇన్‌స్పెక్టర్సు ఉంటే 85,000 రూపాయలు బడ్జెటులో కేటాయించడం జరిగింది. యీ 88 వేలలో ఏడువేలు మందుఖర్చు వ్యాను రిపేరుకు 12 వేలు ఇవన్నీ కలిపి 88,000 కేటాయించారు. పంచాయితి సమితులలో యీ 88 వేలు కాక అదనంగా డాక్టర్సుకు సిబ్బందికి జీతబత్యాలక్రింద 16 వేలకంటె ఎక్కువ వారి జనరల్ ఫండ్సునుంచి ఖర్చుచేసే స్థితి ఉంది. ఆ రకంగా కొన్ని పంచాయితీలలో 28 ప్రాథమిక కేంద్రాలున్నాయి. యీ ప్రాథమిక కేంద్రాలే కాకుండా యల్. యఫ్. డిస్పెన్సరీనుకూడ పంచాయితి సమితులే నిర్వహిస్తున్నాయి. ఇవికాకుండా రూరల్ డిస్పెన్సరీలుకూడ పంచాయితి సమితులే నిర్వహించే అవకాశంకూడ ఉంది. రాయలసీమలో ప్రత్యేకంగా పంచాయితీ సమితులలో జనరల్ ఫండ్సు లెక్కవేస్తే సెస్‌లు రిజిస్ట్రేషను ఫీజు అన్నీ కలిసి పంచాయితీ సమితులలో జనరల్ ఫండ్సుక్రింద అవుతున్నాయి. పంచాయితీ సమితులు సిబ్బందికి జీతాలు ఇవ్వలేనప్పుడు ప్రతి ప్రాథమిక కేంద్రానికి పంచాయితీ సమితినుంచి 15–16 ఖర్చుచేసి ఈ రకంగా ప్రతి సంవత్సరం 40–50 వేలు ఇవ్వవలసిన పరిస్థితి యేర్పడుతోంది. చాలమటుకు అన్ని కేంద్రాలలో నెలసరి జీతాలు డాక్టర్సుకు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. వారికి జీతాలు రాకపోతే డబ్బు ఉండికూడ డాక్టర్సుకు జీతాలు బ్లాక్ డెవలప్‌మెంటువారు ఇవ్వడంలేదని అపవాదుకు పంచాయితి సమితులు లోనవుతున్నాయి. యీ విషయంలో ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకుని కనీసం వారి జీతాలమట్టుకయినా డబ్బు కేటాయించి యీ పంచాయితి సమితులకు ఇవ్వాలని ఎక్కువగా ప్రాథమిక కేంద్రాలున్నచోట ఎక్కువగా డబ్బు పంచాయితి సమితులకు కేటాయించాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాము. యీనాడు మందుల సరఫరా గురించి మెడికల్ స్టోర్సు డిపార్టుమెంటు రెండు సంవత్సరముల క్రితం యీ పంచాయితి సమితులు యీ మెడికల్ స్టోర్సు డిపార్టుమెంటుకు ఇండెంట్సు పంపడం అక్కడ మందులు లేవని పంచాయితీ సమితులకు వచ్చిన తరువాత టెండర్సుద్వారా మందులు

సరఫరా చేయడం జరుగుతూ వచ్చింది. పోయిన సంవత్సరం యీ పద్ధతి కొంత మార్చారు. ఆ విషయం డిమాండులో చెప్పడం జరిగింది. మళ్లీ యీ సంవత్సరం ఆ పద్ధతి మార్చడం జరిగింది. యీ ఏడు వేల రూపాయలలో 2,500 మందులు మెడికల్ స్టోర్సు డిపార్టుమెంటునుంచి సప్లయి చేయాలని 60 రోజుల లోపల సప్లయి చేయాలంటారు. 4,500 రూపాయలకు డి. యం. ఓ. గారు ఇండెట్సు ఆర్డరు ప్లేస్ చేసి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సప్లయి చేయాలని తెలియ చేయడం జరిగింది. యీ పద్ధతి సరిగా జరగదని మనవిచేస్తున్నాను. ఈ పద్ధతి సరిగా జరగదని మనవి చేస్తున్నాను. ముందుపద్ధతే ఉండాలి. మెడికల్ స్టోర్స్ డిపోలో సరఫరా చేసే మందులకు యీ పేకేజిక్రింద ట్రాన్స్‌పోర్టుక్రింద మందు ఖర్చుకంటె 33 1/3 పర్సెంటు ఎక్కువగా చార్జిచేసి వసూలు చేస్తున్నారు. స్టాండర్డు కంపెనీస్‌నుండి ఓపెన్‌గా టెండర్స్‌తో మనం మందులు తెప్పించుకొంటే పర్‌శర్డు ఎక్కువగా మందులు తెప్పించుకోటానికి అవకాశం ఉంటుంది. ఆ విషయంకూడ గమనించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వంనుండి ప్రతి జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కొంత ఫామిలీప్లానింగు క్వార్టర్స్ నిర్మించటానికి డబ్బు కేటాయించటం జరిగింది. చిత్తూరులో 4 ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌లో యీ ఫామిలీ ప్లానింగు క్వార్టర్స్ కట్టాలని జిల్లాపరిషత్‌కు డబ్బు కేటాయించారు. అక్కడ ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇక్కడ ఉన్న పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీర్ క్రింద పని చేస్తున్నారు. ఆ చీఫ్ ఇంజనీర్ సెంక్షెయిడ్ చార్జెస్ మెడికల్ డిపార్టుమెంటునుండి వచ్చేంతవరకు యీ కార్యక్రమం మీరు సాగించకూడదు. ఈ కన్‌స్ట్రక్షన్ చేయటానికి వీలులేదు అని ఉత్తరువు ఇవ్వటం జరిగింది. అటు డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ ఆ కార్యక్రమంకు ఆ డబ్బు అక్కడే ఖర్చుపెట్టాలని ఆదేశం ఇవ్వటం జరిగింది. డైరక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగు మెటర్‌నటీ సెంటర్స్‌కు, డాక్టర్ క్వార్టర్స్‌కు యీ ప్లాన్స్ తెప్పించుకోవాలని ఆదేశించటం జరిగింది. ఈ ముగ్గురు ఆఫీసర్స్ మధ్య ఒక సంవత్సరకాలం ఆ డబ్బు ఖర్చుకాకుండా లేప్స్ చేయటం జరిగింది. మళ్లీ ప్రభుత్వానికి వ్రాశారు. ఆరు మాసాల్లో యీ గ్రాంట్ మీరు ఖర్చు పెట్టవచ్చునని తెలియజేశారు. అది జరిగి 24 మాసాలు అయినా, ఇటు చీఫ్ ఇంజనీర్ పంచాయితీరాజ్‌గాని, అటు డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీస్‌గాని, ఇటు డైరక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగుగాని ఒక నివారణకు రాకుండా ఈ డబ్బు లేప్స్ చేయటం జరిగింది. అసలు కేంద్ర ప్రభుత్వంనుండి డబ్బు తెచ్చుకోవటమే దుర్లభమైన విషయం. అటువంటప్పుడు కొన్ని లక్షల రు. లు మన స్టేటులో ప్రతి జిల్లాలో కేటాయించిన ఈ డబ్బు గ్రాంట్సు లేప్సు చేయటంవల్ల చాలా నష్టం జరిగింది. క్వార్టర్స్ నిర్మించే ఈ చిన్న విషయాలలో ఈ ముగ్గురు ఉద్యోగస్థులు 24 మాసాల కాలం ఒక నిర్ణయానికి రాకుండా ఈ గ్రాంట్సు లేప్సు చేస్తున్నప్పుడు వీరు ఎంత కఠిన చర్యలకు లోనవుతారో అన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

Mr. Speaker :—Please note that point.

Sri T. Chandrasekhar Reddy :— Regarding this amount, even the Zilla Parishad, Chitoor, requested fo

extension of time but the Government refused to give time to spend that amount. This is a grant given by the Central Government. I request the Minister to take special action in this matter on the officers concerned. స్టేటు హెల్తు ట్రాన్స్‌పోర్టు ఒకటి ప్రారంభించారు. అది ఐదారు సంవత్సరాల నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్నది. రాష్ట్రంలో 300, 400 మైళ్ళనుండి ప్రయిమరీ హెల్తు సెంటర్స్‌లో ఉన్న వేన్సు. హైదరాబాదు తీసుకువచ్చి మేజర్ రిపేర్స్ చేసుకోవాలి అన్నారు. 1, 2, 3 సం. లనుండికూడ ఇక్కడనుండి రిపేర్ అయి పోని టువంటి వెహికిల్సు చాలా ఉన్నవి. ఈ స్టేట్ హెల్తు ట్రాన్స్‌పోర్టును రిఆర్గనైజు చేయాలని ప్రత్యేకంగా మంత్రిగారిదృష్టికి, డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ దృష్టికి తీసుకురావటం జరిగింది. ఈనాటికి అక్కడ ఆఫీసర్స్ లేరు, దానిని పెట్టి 1100 రూపాయలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇచ్చేగ్రాంట్ కట్‌చేసి ఇక్కడ పెద్ద ఆర్గనైజేషన్ పెట్టి చేసే బదులు, దీనిని డిసెంట్రలైజుచేసి ప్రతిజిల్లాలో అవి రిపేర్ చేసుకొనటానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈనాడు తాలూకా కేంద్రాలలో ఉన్నటువంటి హాస్పటల్సు అంతా ప్రొవెన్సిలైజుచేయటం జరిగింది. తాలూకా కేంద్రాలలో ఉన్నటువంటి హాస్పటల్స్‌యే కాకుండా ముఖ్యమైన పట్టణాలలో ఉన్న హాస్పటల్స్‌నుకూడ ప్రొవెన్సిలైజుచేయాలి. అయితే అవి ప్రొవెన్సిలైజు చేయటానికి ధనభావమువల్ల వీలులేదని పదిసంవత్సరాలనుండి రెన్యూయువల్ అప్లికేషన్ సెకన్డుఇయర్ అని వ్రాసి పంపించిన సంగతులు చాలా ఉన్నవి. ముఖ్యమైన కేంద్రాలలో ఉన్న హాస్పటల్సునుకూడ ప్రొవెన్సియలైజు చేయాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా చిత్తూరు హాస్పటల్‌లో బెడ్సుసంఖ్య పెంచాలని కోరుతున్నాను. మంత్రిగారు వచ్చిచూశారు. 22 పడకలు ఎక్కువచేసినట్లు యీడింమాండులో ఉన్నది. దానికి కొంత ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని జిల్లా కెంద్రాలలో ఉన్న హాస్పటల్సుకు ప్రత్యేకమైన వసతులు కల్పించాలని కోరుతూ యీఅవకాశం ఇచ్చినమీకు నాధన్యవాదాలు తెలుపుతున్నాను.

Sri T. C. Mareppa (Kalyandurg) :—Sir, I rise in support of the Demand presented by the Minister for Health and Medical. Here I would like to stress only a few points which are most essential.

It is very well said in the introductory note that the maintenance of Public Health has been given paramount priotity and as such it is an essential service which is to be attended by the State Government with all its efforts.

At the outset, I would like to impress upon the House that there are certain primary health centres, say, in each taluk or in each samithi which are something like white elephants, as Mr. Chandrasekhara Reddy said just now. Very well; primary health centres are quite essential in the rural areas. So also, there is at least one taluk headquarters hospital in each taluk, besides these primary health centres. In a taluk having inadequate medicines, inadequate staff and inadequate funds, having a number of primary health centres is of no use. In the taluk headquarters, if one primary health centre is

well equipped with medicines and staff, it is more than enough. So, primary centres have today just become something like an administrative office. They have been allotted upto Rs. 33,000 each year and each P. H. C. is being given medicines upon Rs. 7,000. These medicines are not being supplied properly or in time or in other words they are supplied untimely which serves no purpose at all. Doctors and other staff who have been employed in the P. H. Cs. will be just idly sitting in the P. H. C. building. In my constituency at Kambadur and Beluguppa there are two primary health centres in Kalyandurg taluk. Both of them have no permanent buildings and are housed in rented buildings. They are neither hospitals nor houses. They are something like dungeons. There is no adequate accommodation and they are not at all to be called as buildings fit to be run as primary health centres. In 1965 or 1966, a sum af Rs. 60,000 was allotted for building a primary health centre at Kambadur. So far no estimate is ready. The amount has been allotted, but no construction work has been taken up. The amount has been diverted to general funds and has been duly expended on some other items by the Panchayat Samithi, Kambadur. It speaks very bad of the Government or the Samithi, At least when we have sanctioned amount for a specific purpose, it should have been spent on the particular purpose for which it has been sanctioned and received by the Samithi. The second thing is there is another P. H. C. at Beluguppa. There is no permanent building here also. Both these items are to be attended to atleast in the current year.

There is one taluk hospital at Kalyandurg which is remote from the headquarters. For a population of about 20,000 that is the only hospital in Kalyandurg. Its name L. F. dispensary has been changed into Government Taluk Headquarters hospital but no changes have been done. There is no practical improvement at all, either in the staff position or in accommodation or in the ward section or in the bed strength or in any respect. It just remains as if it is only an L. F. dispensary. It is a backward area wherein people come from 30 to 40 miles, from the nook and corner of the taluk. It is situated in the border area between Mysore and Andhra. These people reach the taluk headquarters after undergoing so many difficulties for the conveyance. Even after their reaching Kalyandurg, there is no porper treatment for the patients in the hospital just because medicines are not supplied. I am glad that there is a Male Medical Officer and one Lady Doctor but the taluk headquarters hospital is supplied medicines worth only Rs. 2,000 or even below Rs. 2,000 per annum. I cannot understand how this is sufficient for a taluka headquarters hospital when we are supplying upto Rs. 7,000 worth to a P. H. C. I request the Government to see that special attention is given to backward areas like Kalyandurg and others. Thank you.

శ్రీ ఎన్. రాములు (చెన్నూరు):—అధ్యక్షా, ఈనాడు ఆరోగ్యవైద్య శాఖలకు సంబంధించిన డిమాండు ప్రతిపాదించారు. ఆరోగ్య వైద్యశాఖ [illegible]నంపై ఆదరణ చూపలేకపోయినప్పటికీ, ప్రజలపైన చూపుతున్న నిరాదరణను తగ్గించడానికి ఏమాత్రము ప్రయత్నాలు చేయుటలేదని చెప్పక తప్పదు.

ఆంధ్రప్రదేశ్ 20 జిల్లాలలో శ్రీకాకుళం జిల్లాకు తీరని అపచారం చేసిందని నేను చెప్పడమే కాదు. ఈనాడు ప్రభుత్వం అందజేసిన లెక్కలలో, ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతీయాభివృద్ధి అనే పుస్తకం యిచ్చిఉన్నారు. ఆపుస్తకంలో యిచ్చిన లెక్కలనుబట్టి అర్థంఅవుతున్నది. శ్రీకాకుళంజిల్లా పాపులేషనులో గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాలతరువాత మూడవది. గుంటూరుజిల్లా 30 లక్షలు, తూర్పుగోదావరిజిల్లా 26 లక్షలు శ్రీకాకుళం జిల్లా 23 లక్షల జనాభా. ఈజిల్లాలో చ. మై. కు ఎంత జనం నివసిస్తున్నారని లెక్కలు చూసుకున్నా, 600 మంది నివసిస్తున్నారు. మొత్తం రాష్ట్రంలో 5 జిల్లాలలో ఎక్కువ నివసిస్తున్నారు. అందులో ఇది అయిదవది. 600 మంది నివస్తున్నారు. ఇటువంటిజిల్లాలో వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఏవిధంగా సమకూరుతున్నాయని చెప్పుకుంటే-1965-66 కి ప్రతిలక్షమందికి అందుబాటులోవున్న పడకలసంఖ్య—శ్రీకాకుళంజిల్లాలో-12, విశాఖపట్టణం-145, తూర్పు గోదావరి జిల్లా-78, పశ్చిమగోదావరిజిల్లా-52. ఈపద్ధతిలో లెక్కచెప్పారు. అన్నిటికన్న తక్కువ 20 జిల్లాలలో శ్రీకాకుళంజిల్లాకు 12 మాత్రమే. ఇటువంటిదుర్గతి శ్రీకాకుళం జిల్లాకు పట్టింది అంటే నిజంగా ప్రభుత్వంవారు ఎటువంటి వైద్య సౌకర్యం కలుగ జేస్తున్నారనేది తమకు మనవిచేస్తున్నాను. ఈడిమాండులో ఈసంవత్సరం శ్రీకాకుళంజిల్లాకు కల్పించబడే వైద్య సౌకర్యం మెరుగుగా ఉంటుందా అంటే అందుకు ఏమాత్రం ప్రయత్నంకూడ చేసినట్లు కనబడదు. శ్రీకాకుళం జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్టల్ కు బెడ్సు సంఖ్య పెంచాము. పాతపట్నము తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్టల్ కట్టించడానికి కొంతధనం కేటాయించాము అని చెపితే కాదనం. అది ఏమాత్రంచాలదని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో 600 మైళ్ళు సముద్రప్రాంతం ఉన్నది. ఆదేవిధంగా కొండప్రాంతం ఉన్నది, సముద్రప్రాంతంలో ఉండేప్రజలు, కొండప్రాంతంలో ఉండేప్రజలు కనీసవైద్య సౌకర్యాలుకూడ నోచుకోని పరిస్థితి కనబడుతున్నది. అదిఈనాడు ఋజువుకాబడుతున్నది. ఆప్రాంతంలోనే నక్సలైట్ యాక్టివిటీస్ జరుగు తున్నాయి. ప్రభుత్వంవారు యిటు చిన్నచూపు చూస్తున్నారు. కనీసం త్రాగడానికి మంచినీళ్ళులేవు, పనిపాట్లు కల్పించే అవకాశములుకూడలేవు. ఇటువంటి పరిస్థితులలో మీరుఉన్నారు. స్వరాజ్యంవచ్చికూడ యిటువంటి దుర్గతి పాలవుతున్నారు. మీరు మేలుకోండి, ఏదోవిప్లవం చేయండి అనివారిని ప్రేరేపిస్తూ వ్యవహారం చేస్తున్నారు. ఈ జిల్లా యింత వరకు నిర్లక్ష్యం చేయబట్టే యిదంతా జరుగుతున్నదని చెప్పక తప్పదు. అందుచేత తప్పనిసరిగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి మంత్రిగారు తగు వైద్య సౌకర్యాలు కలుగజేయాలని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పటల్ కట్టి ఉన్నామని చెపుతున్నారు. నిజమే, శ్రీకాకుళం జిల్లాలో జిల్లా కేంద్రంలో హాస్పటల్ కట్టి ఉన్నారు. ఈ హాస్పటల్ ఎక్కడ కట్టి ఉన్నారు? పట్టణానికి రెండు మైళ్ళు మూడు మైళ్ళు దూరంలో కట్టి ఉన్నారు. వసతిగా, సౌకర్యంగా మంచి ప్రదేశంగా ఉన్నది కాబట్టి అక్కడ కట్టాలి అనేదానికి నేను కాదనను. అక్కడ కట్టడం మంచిదే,

Originally the Special Secretary to Government Panchayati Raj Department, was also functioning as the Additional Commissioner of Panchayati Raj. Thus both the Secretariat and executive functions and powers in relation to Panchayati Raj institutions were vested in him. It was felt that in a vast organisation having about 15,000 panchayats, 321 panchayat Samithis and 20 zilla parishads and a large staff employed in them, it would not be possible for a single officer to discharge both the Secretariat and executive functions so as to be able to ensure efficient administration. Government, therefore, decided that the Panchayati Raj Secretariat should divest itself of all executive functions and confine its attention purely to Secretariat work and that the executive functions should be entrusted to the Board of Revenue, designating for the purpose one of the Members of the Board of Revenue as Commissioner of Panchayati Raj. Accordingly, the Panchayati Raj Secretariat has been merged with the Planning Secretariat and the enlarged Department has been designated as Planning and Panchayati Raj Department. One of the Members of the Board of Revenue has been designated as the Commissioner, Panchayati Raj who has been empowered to exercise the executive powers and functions, exercised by the Special Secretary and Additional Commissioner of Panchayati Raj, besides the powers already being exercised in the Board of Revenue, in connection with the inspection of Zilla Parishads.

*Prescription of Assessment Roll Forms:*

In view of the growing feeling among the Government employees that the confidential report in the

present form does not provide for the true assessment of the merits of the employees reported upon and the determination of their claims for promotion based solely on confidential reports does not always ensure justice, an assessment roll has been prescribed, in addition to the existing confidential report, with a view to making an objective assessment of the actual performance of the officials, both gazetted and non-gazetted, in respect of each of the basic tasks which they have to perform. On the basis of the targets prescribed therefor, for the year, and upon the achievements of the tasks, the officers will be graded as 'Outstanding', 'Good', 'Satisfactory', or 'Poor', as the case may be.

The performance of officials will be watched and reviewed every quarter with reference to targets fixed. The grading as 'Outstanding', 'Good', 'Satisfactory' or 'Poor' as the case may be is done by the Grading Authority at the end of the year, i.e., after the close of the month of March and an evaluation of the performance of the officials for the year, as a whole, is made strictly on the basis of the yardstick prescribed. The Head of the Department or the Unit Officer as the case may be, will communicate the grading to all the officials concerned before the expiry of the month of June of the succeeding year.

Selections for promotion to higher posts will be based on the assessment of the assessment rolls and the confidential reports of the candidates eligible for consideration for promotion.

*Incentive Awards*:

A Committee consisting of the First Member, Board of Revenue, the Special Secretary to Government, Home Department and the Secretary to Government, Industries Department, (since substituted by Additional Chief Secretary) is entrusted with the scrutiny of proposals received for the grant of incentive awards for suggestions of extremely useful nature and for outstandingly good work turned out and initiative, zeal, *etc.*, shown. On the recommendations of the above Committee, cash awards to the tune of Rs. 13,902 were ordered to be given during 1968-69 in the shape of National Savings Certificates to 34 employees and advance increments were sanctioned to 11 employees.

## OFFICIAL LANGUAGE

Since I spoke to you in the last budget session on the official language some more steps have been taken to implement the Andhra Pradesh Official Language Act, 1966.

As a step further to introduce Telugu as Official Language another notification has been issued extending the use of Telugu as Official Language in the Taluk Level Offices of Fire Services, Port and Women's Welfare Departments. There is also a proposal to extend the use of Telugu as official language to some more departments at district level offices.

One hundred and six typists have been trained in Telugu typewriting in the first batch of training during February to June, 1968. It has also been decided to conduct two more sessions for giving training in Telugu Typewriting to about 500 candidates so that all the offices in which Telugu has been introduced as official language will have at least one Telugu Typist each in these offices. The proposed training centres will be started at each of the district headquarters except Hyderabad and Medak. Besides that, there will be a centre at Hyderabad for the two districts of Hyderabad and Medak and for the offices situated in the twin cities.

The Official Language Review Committee constituted with the Minister (Education) as Chairman and 5 other legislators as Members is visiting various offices in the State where Telugu has been introduced as official language. The Committee has so far visited some of the Taluk and Panchayat Samithi Offices in the districts of Hyderabad, East Godavari, West Godavari, Warangal, Krishna and Guntur. The term of the Committee is up to 22nd November, 1969.

The proposal to evolve a keyboard for lino composing machine in Telugu is under consideration and is likely to be finalised soon.

The various forms used in the Department of Government are being translated into Telugu and are being printed in diglott.

K. ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION

(Charged ... Rs. 10,83,000)

The Andhra Pradesh Public Service Commission is established by virtue of the provisions in the Constitution of India. It consists of a Chairman and Members not exceeding three in number and the supporting staff.

The main functions of this body are:—

(i) to conduct examinations for appointment to the services of the State;

(ii) to advise on all matters relating to the methods of recruitment to Civil Services, the principles to be followed in making appointments to Civil Services and on the suitability of candidates for such appointments, promotions or transfers and to advise on all disciplinary matters affecting a person serving the Government, including, memorials or petitions relating to such matters, etc., except to the extent excluded from its purview by regulations made under the Constitution.

The Commission also helps the Union Public Service Commission and the National Defence Academy in the conduct of the examinations at the Hyderabad Centre and conducts departmental tests for employees in various departments. It acts with rectitude and impartiality necessary for maintaining the quality and the morale of the Public Services. Its existence is essential.

S. TRIBUNAL FOR DISCIPLINARY PROCEEDINGS

(Voted ... Rs. 1,25,800)

The Tribunal for Disciplinary Proceedings has been constituted under the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960 to enquire into allegations of "Misconduct" on the part of the Government servants as defined in Section 5 (1) of the Prevention of Corruption Act, 1947 including wilful contravention of Andhra Pradesh Civil Services (Conduct) Rules, 1964. The Tribunal deals with:—

(1) Cases of Government servants on a monthly salary of Rs. 180 and above in respect of matters involving misconduct; and

(2) Any other case or class of cases of misconduct which the Government consider should be dealt with by the Tribunal.

The Tribunal inquires into the cases referred to it by the Government and submits its reports to Government for further action, as laid down in the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961 framed under the above act.

Cases arising in the judicial department will not, however, be referred to the Tribunal.

The Tribunal relieves the Heads of Government Departments of enquiries in these cases. It ensures not only impartiality but also thoroughness and uniformity in procedure. During 1968, the Tribunal completed enquiry in 96 cases and sent its reports to the Government for necessary further action. Consequent on the expansion of the Anti-Corruption Bureau and the establishment of its offices in the districts, the number of cases being referred to the Tribunal is on the increase. Hence there is an imperative need for the continuance of the Tribunal.

## ANTI-CORRUPTION BUREAU

(Voted ... Rs. 13,99,100)

The Anti-Corruption Bureau was brought into being on the 2nd January, 1961 as a separate department independent of the Police Department with a view to check effectively the increasing evil of corruption in the services and to improve the moral tone of the administration and placed under the direct control of the Chief Secretary to Government.

The Bureau is authorised to conduct preliminary enquiry *suo motu* besides cases referred to it by the Government and the Vigilance Commission. It conducts regular enquiries under the instructions of the Vigi lance Commission in all cases investigated b it or otherwise. on complet ion of investigation and open o regular enquiry the Bureau sends up the final report to the depart ment/undertaking concerned through the Vigilance Commi sion. I also lays traps agains thoro ughly corrupt officials and apprehend them.

During the year 1968, the Bureau handled a large number o complaints of corruption and misconduct against Governmen servants.

Besides 68 preliminary enquiries of 1967 pending at the begining of the year, 166 cases—85 *suo motu* and 81 at the instance of Government, Vigilance Commission, *etc.*—were taken up for enquiry during the year 1968. In 95 cases, the orders of the Vigilance Commission for regular enquiry were requested by the Bureau and in 13 cases, the departments were asked to pursue the matter. At the end of the year, 69 cases were pending.

Besides 232 regular enquiries pending at the end of 1967, 188 regular enquiries were taken up in 1968. Final reports were sent to the Government through the Vigilance Commission in 210 regular enquiries (99 gazetted and 111 non-gazetted) and of them in 166 enquiries, allegations of corruption or serious irregularities were suhs antiated and the Bureau recommended criminal prosecution in 88 cases (11 gazetted and 22 non-gazetted), enquiry by the Tribuaal for Disciplinary Proceedings in 72 cases, (4) gazetted and 82 non-gazetted); departmental action in 59 cases. (28 gazetted and 31 non-gazetted), and the investigation by the Crime Branch, C. I. D. in 2 cases (1 gazetted and 1 non-gazeted). The Bureau laid 29 traps successfully during the year involving 5 gazetted and 81 non-gazetted officers). Investigation was complted in 13 cases out of which criminal prosecution was recommendnd in 11 cases and the reports of investigating officers in the remaining 2 cases were under scrutiny by the Bureau at the end of the year. The remaining cases are pending completion of investigation at the end of the year.

During the year 1968, the following punishments were awarded:—

| Nature of Punishments | No. of Officers Punished. | | |
|---|---|---|---|
| | *Gazetted.* | *Non-Gazetted.* | *Total.* |
| Dismissal | 7 | 9 | 16 |
| Removal from service | — | 2 | 2 |
| Compulsory Retirement | — | 1 | 1 |
| Reduction in Rank | — | — | — |
| Reduction in Pay | — | 2 | 2 |
| Postponement or stoppage of increments | 1 | 7 | 8 |
| Cut in pension | 4 | — | 4 |
| Censures and other punishments | 5 | 2 | 7 |
| Convictions in Courts | 1 | — | 1 |
| Total | 18 | 23 | 41 |

A vigorous drive was launched and strenuous efforts were made to reduce the pendency. As many as 210 regular enquiries and 160 preliminary enquiries were disposed of during the year 1968 as against 162 regular enquiries and 163 preliminary enquiries in 1967. Two hundred and ten regular enquiries and 69

preliminary enquiries were pending at the end of the year 1968 while the pendency at the beginning of the year was 232 and 63 respectively. The Director, Anti-Corruption Bureau, has submitted proposals for additional staff and the proposals are under examination.

## ANDHRA PRADESH VIGILANCE COMMISSION

(Voted ... Rs. 1,39,800)

Based on the pattern of the Central Vigilance Commission set up by the Government of India, pursuant to the recommendations of the Santhanam Committee Report on Prevention of Corruption, the State Government set up a one-member Vigilance Commission in 1964 with a retired Judge of the High Court of Andhra Pradesh, as the First Vigilance Commissioner. The first Vigilance Commissioner held office from 27th June, 1964 to 27th June, 1967 forenoon. The Second Vigilance Commissioner, assumed office (after additional charge arrangement for some period) on 29th October, 1967.

According to the scheme of Andhra Pradesh Vigilance Commission, the Commission has jurisdiction and powers in respect of matters to which the executive power of the State extends to make or cause an enquiry to be made into any transaction or complaint relating to corruption, misconduct, lack of integrity or other kinds of malpractices or mis-demeanour on the part of the public servants, including the members of the All-India Services through appropriate agency. On receipt of reports of enquiry conducted by the departments and the Anti-Corruption Bureau, the Commission will advise the concerned authority as to the further action to be taken, *viz.*, launching of criminal prosecution or enquiry by the Tribunal for Disciplinary Proceedings or departmental action or dropping of further action. It also considers the reports of the T.D.P. and advises the Government regarding the further action to be taken both before the Government arrive at a provisional conclusion in regard to the penalty to be imposed and also after the receipt of any representation of the Government servant charged against the particular penalty proposed to be imposed, but before the actual imposition of the penalty.

As provided in the Scheme of the Commission, one Chief Vigilance Officer for each Secretariat Department, who may be not lower than the rank of Deputy Secretary to Government, has been appointed. The duties of the Chief Vigilance Officer and the Organisation and Methods Officers have been ordered to be combined in one and the same officer in each department of the Secretariat. The Collectors have been designated as the Chief Vigilance Officers for their jurisdiction. Vigilance Officers have been appointed in the offices of Heads of Departments and Undertakings.

The Commission has been provided with the necessary staff for the proper and efficient discharge of its duties and responsibilities; besides, it has been given the services of a Flying Squad to make on-the-spot enquiries and follow the trail when it is still hot.

The First Report of the Commission for the period from 27th June, 1964 (from the date of its inception) to 31st March, 1966, detailing its activities, was placed before both the Houses of State Legislature on 7th July, 1966. The Second Annual Report for the period from 1st April, 1966 to 31st March, 1967 was placed on 3rd August, 1967. The Third Annual Report of the Commission for the period from 1st April, 1967 to 31st March, 1968 was laid on the Table of the Andhra Pradesh Legislative Council on 11th December, 1968 and on the Table of the Andhra Pradesh Legislative Assembly on 8th March, 1969.

During the period from 1st April, 1968 to 31st December, 1968, the Commission received 4,291 cases comprising complaints, advices, opinions, *etc.* During this period, 91 preliminary enquiries and 92 regular enquiries were ordered by the Commission. Twenty-nine instances of trap were brought to the notice of the Commission by the Anti-Corruption Bureau. The Commission advised the Government to launch criminal prosecution in 4 cases, to place the officers concerned on their defence before the Tribunal for Disciplinary Proceedings in 18 cases and to take departmental action in 30 cases. In 124 cases, the departments were advised to drop further action. The Commission also disposed of 233 Audit Reports during the period. The Government made 59 references to the Commission in

regard to the reports of the T.D.P. including those after representations have been made (some references consisting of batches of cases). The Commission advised the Government in 65 cases in regard to the further action to be taken.

There have been no instances so far in which the advice of the Commission has not been accepted by the Government.

It may not be out of place to mention that the existence of the Commission has created a feeling among the members of the public that there is a special agency that will attend to their complaints. The Commission has not only been pursuing individual cases of corruption but has also been tendering its advice to the Government in regard to procedure, delays and other connected matters.

h. B GOVERNMENT HOUSE AND GOVERNMENT GARAGE

(Voted ... Rs. 6,44,300)

The Government House Department has two guest houses at Hyderabad under its control, *i.e.*, (1) Lake View Guest House, and (2) Greenlands Guest House. The expenditure incurred in connection with the visits of Very Important Persons and other guests for their stay as well as conveyance is debited to the above head of account. The entire expenditure on furnishing the residences of Ministers and maintenance of Government Cars used by the Ministers *etc.*, and for holding State functions is also debited to the above head of account. The expenditure on running the Jubilee Hall where Government functions are held is also debitable to the above head of account.

D. HYDERABAD HOUSE, NEW DELHI

(Voted ... Rs. 3,12,500)

The Hyderabad House at New Delhi is on lease to the Government of India. The establishment and maintenance charges of Hyderabad House, New Delhi are debited to the above head of account.

The Government of Andhra Pradesh have a Guest House at New Delhi. The Ministers, Members of Legislature of Andhra Pradesh and Officers of Andhra

Pradesh Government who visit New Delhi are accommodated in this Guest House. The expenditure on running the Guest House is debited to the above Head of Account.

A. II. SPECIAL COMMISSIONER GOVERNMENT OF ANDHRA PRADESH AT NEW DELHI

(Voted ... Rs. 76,400)

The functions and responsibilities of the "Special Commissioner" are to hold that post with a view:—

(1) to keep in close touch with the Central Government and pass on useful information and prospective developments of importance particularly in regard to plan schemes to this Government;

(2) to follow up action initiated by this Government;

(3) to represent officers of this Government at meetings, conferences and committee work at New Delhi where the Agent of this Government at Delhi would be competent to take their place with the assistance of a brief;

(4) to keep this Government informed of the visits of foreign technical teams, representatives of international organisations and foreigners of importance, with whom direct contact may possibly help the industrial and economic development or other interests of this State;

(5) to look after the interests generally of this Government in so far as they are affected by activities in all fields of the Union Government and All India Organisations with economic, social and similar non-political activities; and

(6) to act as Agent to this Government in all miscellaneous matters where so specifically instructed by any Department of this Government.

In order to enable the said officer to be in constant touch with the State Government and for quick transmission of messages, a Telex machine has been installed in his office at Delhi and also in General Administration Department in Hyderabad.

## శాసనసభలో IX వ నెంబరు డిమాండును ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి చేసిన వివరణ

సభాపతి మహోదయా,

సభ వారి పరిశీలన నిమిత్తం నెం. IX డిమాండును ప్రతిపాదిస్తున్నాను.

ఆర్థిక మంత్రి సభవారికి సమర్పించిన సవివరమైన బడ్జెటు అంచనాలలో నెం. IX డిమాండు పైకం పొందుపరచబడింది. అది గవర్నరుకు, వారి సిబ్బందికి, మంత్రులకు, సచివాలయ శాఖలకు, శాఖాధిపతుల క్రింద వున్న కొన్ని శాఖలకు, అనుబంధ కార్యాలయాలకు చెందిన ఖర్చుకు సంబంధించినట్టిది.

వివిధ శాఖలకు చెందిన విధానాలను ఆ యా శాఖల మంత్రులు తమ డిమాండులను ప్రతిపాదించేటప్పుడు వివరించగలరు.

సాధారణ పరిపాలన శాఖను గురించి, దాని పరిపాలక నియంత్రణ క్రింద వున్న ఈ క్రింది శాఖలను గురించి నేను వివరిస్తాను

(1) ఆంధ్రప్రదేశ పబ్లిక్ సర్వీసు కమీషను,

(2) ఆంధ్రప్రదేశ విజిలెన్సు కమీషను,

(3) క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు,

(4) అవినీతి నిరోధక శాఖ,

(5) ప్రభుత్వ గృహాల శాఖ,

(6) క్రొత్త ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ప్రత్యేక కమీషనరు.

## పెద్ద పద్దు నెం. 19—సాధారణ పరిపాలన శాఖ

రాష్ట్ర అధిపతి:

గవర్నరు పదవి భారత రాజ్యాంగ చట్టంలోని 153, 158 పరిచ్ఛేద ననుసరించి ఏర్పాటు చేయబడింది. గవర్నరు అద్దె చెల్లించనవసరం లేకుం తమ అధికార నివాసాన్ని వినియోగించుకోవడానికీ, పార్లమెంటు శాస ద్వారా నిర్ణయించే జీత, భత్యాలు పొందడానికీ, విశేషాధికారాలు కలిగి ఉం డానికీ ఆయనకు హక్కు వున్నదని అందులో నిబంధించబడి ఉన్నది.

1956, రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 78 వ విభాగం క్రిం రాష్ట్రపతి జారీచేసిన 1957, రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ (గవర్నరు భత్యా విశేషాధికారాలు) ఉత్తరువు గవర్నరుకు, ఆయన సిబ్బందికి సమకూర్పవల

ఖర్చు పద్దులను నిర్దేశిస్తున్నది. వాటికోసం 1969-70 బడ్జెటు అంచనాలలో ఈ క్రింది విధంగా కేటాయింపులు చేయబడినాయి :—

| | | రూ. |
|---|---|---|
| గవర్నరు జీతం | | 59,400 |
| | | (స్వచ్ఛందంగా తగ్గించుకొన్న మొత్తం పోను) |
| గవర్నరు సచివాలయ సిబ్బంది | .... | 1,23,800 |
| గవర్నరు సిబ్బంది, ఆయన ఇంటి సిబ్బంది | ... | 1,76,800 |
| కాంట్రాక్టు భత్యం నుంచి ఖర్చు | .... | 79,500 |
| పర్యటన ఖర్చులు లేక సైడింగులు | .... | 80,000 |
| గవర్నరుకు, ఆయన కుటుంబానికీ, సిబ్బందికీ వైద్య సదుపాయాలు | .... | 40,000 |
| వినోద, అతిథి సత్కారాల ఖర్చులు | .... | 18,000 |
| | మొత్తం : | 5,82,000 |

1957, రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ (గవర్నరు భత్యాలు, విశేషాధికారాలు) ఉత్తరువును భారత రాజ్యాంగ చట్టములోని 202 (3) (ఎ) పరిచ్ఛేదాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం, అంటే, 1968-69 లో అయిన ఖర్చును దృష్టిలోకి తీసుకొని పై కేటాయింపు చేయబడింది. ప్రతి రాష్ట్ర విస్తీర్ణం, జనాభా మొదలైనవాటిని దృష్టిలోకి తీసుకొని గవర్నరు భత్యాల, విశేషాధికారాల ఉత్తరువు క్రింద రాష్ట్రపతి ఈ కేటాయింపులను నిర్ణయించి వుండడం చేత, రాష్ట్ర ప్రభుత్వం వాటిని మార్చడానికి వీలులేదు. ఆంధ్రప్రదేశ రాజభవన్ విషయంలో చేసిన కేటాయింపులు, గవర్నరు భత్యాల, విశేషాధికారాల ఉత్తరువులో నిర్ణయించిన పరిమితులకు మించలేదు. గవర్నరు తమ జీతం నుంచి ఏడాదికి రూ 6,600 ల మొత్తాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకొన్నారు.

## [బి] మంత్రులు

*(ఓటు చేసినది రూ. 15,21,200)*

ఈ పద్దు క్రింద కేటాయింపులో మంత్రులకు, వారిక్రింద పనిచేసే సిబ్బందికి జీతభత్యాలకు అయ్యే ఖర్చు, కంటింజెంటు ఖర్చు చేరి వుంటాయి. మంత్రుల జీతభత్యాలు రాష్ట్ర శాసనమండలి అప్పుడప్పుడు నిర్ణయించే విధంగా ఉండాలని భారత రాజ్యాంగ చట్టంలోని 164 వ పరిచ్ఛేదం నిబంధిస్తున్నది సవరణ పొందిన 1958, ఆంధ్ర జీతాల చెల్లింపు, అనర్హతల తొలగింపు చట్టంలో మంత్రుల జీతభత్యాల చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు చేయబడ్డాయి. ప్రతి మంత్రికి ఇద్దరు పర్సనల్ అసిస్టెంట్లు, ఒక ప్రయివేటు సెక్రటరీ ఉండవచ్చును.

**ఇతర పద్దులు :**

## ప్రయివేటు భవనాల అద్దె, ప్రత్యేక మరమ్మతులు, అభివృద్ధులు, నిర్వహణ

(ఓటు చేసినది రూ. 81,400)

1969–70 బడ్జెటులో పై పద్దు క్రింద కూడ కేటాయింపు చేయబడింది. మంత్రుల ఇళ్ళలో పట్టువేళ్లు, గడ్డి కలిపి చేసిన తట్టీలు ఏర్పాటు చేయడానికి, మంత్రుల నివాసం కోసం ప్రభుత్వం తీసుకున్న ప్రయివేటు భవనాల అద్దెలు, ప్రత్యేక మరమ్మతులు, అభివృద్ధులు, చేర్పులు, మార్పులు, నిర్వహణకు అయ్యే వ్యయాన్ని భరించడం కోసం ఈ మొత్తం ఉద్దేశించబడింది.

## సివిల్ సచివాలయం

## ఎ. I. సాధారణ పరిపాలన శాఖ

(ఓటు చేసినది రూ. 13,26,200)

సాధారణ పరిపాలనశాఖకు చెందిన అధికారుల సిబ్బంది, జీతభత్యాలు, కంటింజెన్సీలు, టెలిఫోను ఖర్చులు ఇతర కంటింజెంటు ఖర్చులు ఈ పద్దు క్రింద కేటాయింపులో చేరివున్నాయి. సర్వీసు విషయాలు, వ్యవస్థీకరణకు, కార్య విధానాలకు సంబంధించిన పని, రాష్ట్రంలోని న్యాయమూర్తులు, కలెక్టర్లు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులకు సంబంధించిన సిబ్బంది విషయాలు, శాంతి భద్రతలు, రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ, దక్షిణ రాష్ట్రాల మండలి, జాతీయ సమైక్యత, ప్రాంతీయ సంఘం, విజిలెన్సు కమీషను, అధికార భాషకు సంబంధించిన పనులు, రాష్ట్రంలోని అల్పసంఖ్యాక భాషావర్గాలవారికి రక్షణలు–ఇవి సాధారణ పరిపాలన శాఖ ముఖ్యంగా నిర్వహించే పనులు.

## పరిపాలనా సంస్కరణల విభాగం

సాధారణ పరిపాలనా శాఖలోని పరిపాలనా సంస్కరణల విభాగం ఒక సహాయ కార్యదర్శి, 8 సెక్షన్ల సిబ్బందితో మాత్రమే పని చేస్తున్నది. ఈ విభాగం నిర్వహించిన కొన్ని ముఖ్యమైన పనులను సంక్షిప్తంగా తెలియజేయడమైనది.

**సచివాలయ కార్యాలయ విధానంలో శిక్షణ :**

1-4-1968 లగాయతు 58 సచివాలయోద్యోగులకు కార్యాలయ విధానంలో పునశ్చరణ శిక్షణ ఇవ్వబడింది. 1969-70 లో కూడ అటువంటి తరగతులను నిర్వహించడానికి ఏర్పాటు చేయబడుతున్నాయి.

*సచివాలయంలో సెక్షను ఆఫీసర్లకు అధికారాల అప్పగింత :*

సచివాలయంలోని సెక్షను ఆఫీసర్ల పదవులను గెజిటెడు చేసిన మీదట, పని సత్వరంగా జరిగేటట్టు చూడడం కోసం వారికి అదనపు అధికారాలు ఇవ్వబడ్డాయి.

*అసమర్థులైన ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ :*

పింఛను నియమావళి ననుసరించి 25 లేక 40 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన అసమర్థులైన ప్రభుత్వోద్యోగులను రిటైరు చేయించడానికి గాను 1967 లో ప్రవేశ పెట్టిన పథకం అమలు జరుపబడుతున్నది. ఇప్పటికి దాదాపు 18 మందిని రిటైరు చేయించడం జరిగింది.

*శాఖాధిపతుల కార్యాలయాలను, సచివాలయ శాఖలను తనిఖీ చేయడం :*

శాఖాధిపతుల కార్యాలయాలను, సచివాలయ శాఖలను సీనియరు అధికారులు క్రమబద్ధంగా తనిఖీ చేసేందుకు ఒక పథకం ప్రవేశపెట్టబడింది. తనిఖీల ఫలితంగా అవసరమని కనిపించిన చర్యలను సకాలంలో తీసుకోవడం, సంస్కరణలను ప్రవేశపెట్టడంద్వారా పరిపాలనా స్థాయిని పెంపొందించడమే ఈ పథకం యొక్క ఉద్దేశం.

*ఫారాలు, రిజిష్టర్లు :*

నగదు పుస్తకం, వేతనాల చెల్లింపుపట్టిక వంటి కొన్ని సామాన్య రిజిష్టర్లు, ఫారాలు హైదరాబాదు, కర్నూలులలోగల రెండు ప్రభుత్వ ముద్రణాలయాలలోను అచ్చు వేయబడుతున్నాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఒకేరకం ఫారాలను రెండుచోట్ల ముద్రించే పద్ధతికి స్వస్తి చెబుతూ ఉత్తరువులివ్వబడ్డాయి. ఉభయ ప్రాంతాలలోను ఒకేరకమైన ఫారాలను ఉపయోగించాలని కూడా నిర్ణయించబడింది.

*పంచాయతీరాజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ :*

మొదట్లో ఈ శాఖ ప్రత్యేక కార్యదర్శి పంచాయతీ రాజ్ అదనపు కమీషనరుగా కూడ పని చేస్తుండేవారు. ఈ విధంగా పంచాయతీ రాజ్ సంస్థలకు సంబంధించి, సచివాలయ నిర్వాహక విధులు, అధికారాలు అయనకే అప్పగించబడ్డాయి. పంచాయతీ రాజ్ వ్యవస్థ అతివిస్తృతమైనట్టిది. ఇందులో సుమారు పదిహేనువేల పంచాయతీలు, 321 పంచాయతీ సమితులు, 20 జిల్లాపరిషత్తులు ఉన్నాయి. వాటిలో పెక్కుమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కనుక పరిపాలన సమర్థవంతంగా సాగేటట్లు సచివాలయ కార్య నిర్వాహక విధులు రెండింటిని ఒకే అధికారి నిర్వర్తించడం సాధ్యం కాదని భావించబడింది. కనుక సచివాలయంలోని పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక విధులను తప్పించి, కేవలం సచివాలయం పనిని మాత్రమే చూడాలని, కార్య నిర్వాహక విధులను పెట్టుబడి బోర్డుకు అప్పగించాలనీ, అందుకోసం బోర్డు సభ్యులలో ఒకరు

పంచాయతీ రాజ్ కమీషనరుగా వ్యవహరించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఆ ప్రకారమే సచివాలయంలోని పంచాయతీ రాజ్ శాఖను ప్రణాళిక శాఖతో విలీనం చేసి, దానిని ప్రణాళిక-పంచాయతీ రాజ్ శాఖగా వ్యవహరించడం జరుగుతున్నది. రెవిన్యూ బోర్డు సభ్యులలో ఒకరిని పంచాయతీ రాజ్ కమీషనరుగా నియమించడం జరిగింది. ఆయన పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి. అదనపు కమీషనరుకుగల అధికారాలను, కర్తవ్యాలను నిర్వహిస్తారు. జిల్లా పరిషత్తుల తనిఖీకి సంబంధించి, రెవిన్యూ బోర్డు వినియోగిస్తూ వచ్చిన అధికారాలు కూడ ఆయనకే అప్పగించబడ్డాయి.

అసెసుమెంటు రోల్ ఫారాల నిర్ణయం :

ప్రస్తుతం వున్న రహస్య నివేదికలవల్ల ఉద్యోగుల ప్రతిభ సరిగా నిర్ధారణ కావడం లేదని, కేవలం ఈ నివేదికలపై ఆధారపడి ప్రమోషన్లు ఇవ్వడంవల్ల ఎల్లప్పుడు న్యాయం జరగదన్న భావం ప్రభుత్వోద్యోగుల్లో ఏర్పడి పోయింది. అందుచేత ప్రస్తుతం వున్న రహస్య నివేదికలకుతోడు, అసెసుమెంటు రోల్ ఒకటి ప్రవేశపెట్టబడింది. గెజెటెడ్, నాన్ గెజెటెడ్ ఉద్యోగులు నిర్వర్తించవలసిన ప్రాథమిక కర్తవ్యాలకు సంబంధించి, వారు వాస్తవికంగా చేసిన కృషిని నిర్ధారణ చేయడమే దీనిఉద్దేశం. ప్రతిసంవత్సరం నిర్ణయించిన లక్ష్యాల ప్రాతిపదికపైన సాధించిన ఫలితాలనుబట్టి అధికారులను 'ప్రశంసనీయం.' 'ఉత్తమం,' 'సంతృప్తికరం,' 'అసంతృప్తికరం'అని వర్గీకరించడం జరుగుతున్నది.

నిర్ణయించిన లక్ష్యాలను పురస్కరించుకొని, ఉద్యోగుల పని తీరును గమనిస్తూ వుండడం, మూడు నెలలకొకసారి సమీక్షించడం జరుగుతున్నది సంవత్సరాంతాన, అంటే, మార్చి తరువాత నిర్ణయించిన కొలబద్ద ననుసరించి సంవత్సరం మొత్తంమీద ఉద్యోగుల పని తీరును నిర్ణయించిన మీదట, సమర్థుడైన అధికారి పైనతెలిపిన విధంగా శ్రేణీకరిస్తారు. శాఖాధిపతి లేదా యూనిటు అధికారి ఆ తరువాతి సంవత్సరం జూన్ మాసాంతంలోగా తమ ఉద్యోగులందరికీ ఆ శ్రేణీకరణను గురించి తెలియజేస్తారు.

ఉన్నతోద్యోగాలకు ప్రమోటు చేసే విషయంలో అసెసుమెంటు రోల్సును బట్టి, రహస్య నివేదికలనుబట్టి అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.

ప్రోత్సాహక బహుమతులు :

అత్యంత ఉపయోగకరమైన సూచనలు చేసినందుకు, ప్రశంసనీయమైన కృషి జరిపినందుకు, కార్యోత్సాహము చొరవ చూపినందుకు ప్రోత్సాహక బహుమతులిచ్చే విషయంలో అందిన ప్రతిపాదనలను పరిశీలించడానికి ఒక సంఘం ఉన్నది. రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి, పరిశ్రమల శాఖ కార్యదర్శి (ఇటీవలే ఈ స్థానంలో అదనపు ప్రధాన కార్యదర్శి నియమితులయ్యారు) ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. ఈ సంఘంవారు చేసిన సిఫార్సులను పురస్కరించుకొని 1968-69 లో 24 మంది ఉద్యోగులకు జాతీయ పొదుపు పత్రాలరూపంలో రూ. 13,702 ల మేరకు [illegible]

బహుమతులను, 11 మంది ఉద్యోగులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లను మంజూరు చేయడం జరిగింది.

## అధికార భాష

గత బడ్జెటు సమావేశంలో అధికార భాష గురించి నేను ప్రసంగించింది లగాయతు 1966. ఆంధ్ర ప్రదేశ అధికార భాషా చట్టాన్ని అమలు జరిపేందుకు మరికొన్ని చర్యలు తీసికోబడ్డాయి.

తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టడంలో తదుపరి చర్యగా మరొక ప్రకటన జారీ చేయబడింది అగ్నిమాపక, ఓడరేవుల, స్త్రీ సంక్షేమ శాఖలకు చెందిన తాలూకా స్థాయి కార్యాలయాలకు అధికారభాషగా తెలుగు వాడకాన్ని ఈ ప్రకటన ద్వారా విస్తరింపజేయడం జరిగింది. మరికొన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి కార్యాలయాల్లో తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టే ప్రతిపాదనకూడా ఉన్నది.

1968 ఫిబ్రవరి నుండి జూన్ వరకు తెలుగు టైపు రైటింగులో శిక్షణ ఈయబడిన మొదటి జట్టులో 106 మంది టైపిస్టులు శిక్షణ పొందారు. తెలుగు టైపు రైటింగులో సుమారు 500 మంది అభ్యర్థులకు శిక్షణ ఈయడంకోసం మరో రెండు దఫాలు తరగతులను నిర్వహించాలని కూడా నిర్ణయించబడింది. అప్పుడు తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టబడిన కార్యాలయాలన్నింటిలోను ఒక్కొక్క కార్యాలయానికి కనీసం ఒక తెలుగు టైపిస్టు చొప్పున ఏర్పాటు చేయడానికి వీలౌతుంది హైదరాబాదు, మెదక్‌లలో తప్ప ప్రతి జిల్లా ప్రధాన కార్యస్థానంలోను శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. అంతేకాక, హైదరాబాదు, మెదక్—ఈ రెండు జిల్లాలకు, జంటనగరాలలో వున్న కార్యాలయాలకుగాను ఒక కేంద్రం ఉంటుంది.

అధికార భాష సమీక్షా సంఘానికి విద్యామంత్రిగారు అధ్యక్షులుగా ఉన్నారు. మరో 5 మంది శాసన సభ్యులు దీనిలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టబడిన వివిధ కార్యాలయాలను ఈ సంఘం సందర్శిస్తున్నది. ఈ సంఘం ఇప్పటివరకు హైదరాబాదు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి వరంగల్లు, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కొన్ని తాలూకా, పంచాయతీ సమితి కార్యాలయాలను సందర్శించింది. ఈ సంఘం కాల పరిమితి 22—11—69 దాకా ఉంది.

తెలుగులో లినో—కంపోజింగు యంత్రానికి బోర్డు తయారు చేయాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది. దానికి త్వరలోనే తుదిరూపమీయడం జరుగుతుంది.

ప్రభుత్వ శాఖలలో ఉపయోగిస్తున్న వివిధ ఫారాలు తెలుగులోకి అనువదింపబడుతాయి. అవి రెండు భాషలలో ముద్రింపబడుతున్నాయి.

## కె. ఆంధ్రప్రదేశ పబ్లికు సర్వీసు కమీషను

(చార్జి చేసినది రూ. 10,88,000)

ఆంధ్రప్రదేశ పబ్లికు సర్వీసు కమీషను భారత రాజ్యాంగంలోని నిబంధనల ననుసరించి ఏర్పాటు చేయబడింది. ఇందులో ఒక చైర్మను, ముగ్గురికి మించని సభ్యులు, సహాయక సిబ్బంది ఉంటారు.

కమీషను ఈ దిగువ తెలిపిన ముఖ్య కర్తవ్యాలను నిర్వహిస్తుంది:

(i) రాష్ట్ర సర్వీసులకు నియామకం చేసే నిమిత్తం పరీక్షలు నిర్వహించడం.

(ii) సివిలు సర్వీసులలో నియామకం పద్ధతులకు, నియామకాలు చేయటంలో పాటించవలసిన సూత్రాలకు సంబంధించిన అన్ని విషయాలను గురించి నియామకాలకు, ప్రమోషన్లకు, బదిలీలకు. అభ్యర్థుల అర్హతల గురించి సలహా ఇవ్వటం. రాజ్యాంగ చట్టం క్రింద చేసిన నిబంధనల ద్వారా కమీషనుయొక్క పరిధినుంచి మినహాయించిన మేరకుతప్ప ప్రభుత్వోద్యోగికి సంబంధించిన క్రమశిక్షణ విషయాలన్నిటిపైన, వాటికి సంబంధించిన విజ్ఞప్తులు లేక అర్జీలు మొదలైన వాటిపైన సలహాలివ్వటం.

ఈ కమీషను హైదరాబాదు కేంద్రంలో పరీక్షలు జరపడంతో యూనియన్ పబ్లికు సర్వీసు కమీషనుకు, జాతీయ రక్షణ అకాడమీకి తోడ్పడుతోంది. వివిధ శాఖలలో పనిచేసే ఉద్యోగులకు శాఖీయ పరీక్షలు జరుపుతుంది. పబ్లికు సర్వీసుల ప్రమాణాన్ని, నైతికస్థాయిని కాపాడడానికి అది న్యాయంగాను, నిష్పక్షపాతంగాను వ్యవహరిస్తుంది. ఈ కమీషను వుండటం ఎంతో అవసరం.

## ఎస్. క్రమ శిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు

(ఓటు చేసినది రూ. 1,28,800)

1947, అవినీతి నిరోధక చట్టంలోని 5 (1) వ విభాగంలో నిర్వచించబడిన విధంగా ప్రభుత్వోద్యోగులపై 'దుష్ప్రవర్తన' ఆరోపణలను గురించి, 1964, ఆంధ్ర ప్రదేశ సివిల్ సర్వీసుల (ప్రవర్తన) నియమావళి విషయంలో బుద్ధి పూర్వకంగా జరిగిన ఉల్లంఘనలను గురించి విచారించేందుకు 1960, ఆంధ్రప్రదేశ సివిల్ సర్వీసుల (క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు) చట్టం క్రింద ఈ క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు ఏర్పాటు చేయబడింది. ఈ ట్రిబ్యునల్ దిగువ తెలిపిన కేసుల విషయంలో చర్య తీసుకొంటుంది:

(1) నెలకు రూ. 180 లు అంతకుమించి వేతనం తీసుకునే ప్రభుత్వోద్యోగులకు సంబంధించి దుష్ప్రవర్తనతో కూడుకొన్న కేసులు :

(2) ట్రిబ్యునలు విచారణ చేయాలని ప్రభుత్వం భావించే ఏదైనా [illegible] దుష్ప్రవర్తన కేసు లేక కేసుల తరగతి.

ట్రిబ్యునలు ప్రభుత్వం తనకు పంపిన కేసులను గురించి విచారణ జరిపి, పై చట్టం క్రింద రూపొందింపబడిన 1961, ఆంధ్రప్రదేశ సివిలు సర్వీసుల (క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు) నియమావళిలో నిర్ణయించిన విధంగా తదుపరి చర్యకోసం ప్రభుత్వానికి తన నివేదికలను సమర్పిస్తుంది.

అయితే న్యాయ నిర్ణయశాఖలో ఉత్పన్నమయ్యే కేసులు మాత్రం ఈ ట్రిబ్యునలుకు పంపబడవు.

ఈ ట్రిబ్యునలు ఉండడవలన శాఖాధిపతులు ఈ కేసులను గురించి విచారణ జరుపవలసిన అవసరం వుండదు. ట్రిబ్యునలుద్వారా విచారణ నిష్పక్షపాతంగా వుండడమే కాకుండా విచారణ సాకల్యంగాను, ఏ రీతిగాను జరుగుతోంది. 1968 లో ట్రిబ్యునలు, 96 కేసుల్లో విచారణ పూర్తిచేసి తదుపరి చర్యకోసం తన నివేదికలను ప్రభుత్వానికి పంపింది. అవినీతి నిరోధక శాఖను విస్తృతపరచి దాని శాఖలను జిల్లాలలోకూడా ఏర్పాటు చేయడంతో ఈ ట్రిబ్యునలుకు పంపబడుతున్న కేసుల సంఖ్య పెరుగుతూవున్నది. అందువలన ఈ ట్రిబ్యునలును కొనసాగించే అవసరం ఎంతైనా వున్నది.

## అవినీతి నిరోధకశాఖ

(ఓటు చేసినది రూ. 14,18,100)

సర్వీసులో పెరిగిపోతున్న అవినీతిని కట్టుదిట్టంగా అరికట్టడానికి,, పరిపాలనలో నైతికస్థాయిని పెంపొందించడానికిగాను అవినీతి నిరోధకశాఖ 1961 జనవరి 2 వ తేదీన పోలీసుశాఖతో సంబంధంలేని ఒక ప్రత్యేక శాఖగా ఏర్పడింది. అది ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ప్రత్యక్ష నియంత్రణక్రింద ఉంచబడింది.

ప్రభుత్వము, విజిలెన్సు కమిషను తనకు పంపిన కేసులనే కాకుండా, ఈ శాఖ తానే స్వయంగా ప్రాథమిక విచారణలనుకూడ జరపడానికి అధికారం కలిగి వున్నది. ఈ శాఖ తనచేగాని, ఇతరవిధంగాగాని దర్యాప్తు చేయబడిన అన్ని కేసులలోను విజిలెన్సు కమీషను ఆదేశాలననుసరించి నియతమైన విచారణలను చేపట్టుతుంది. దర్యాప్తు పూర్తిచేసి, బహిరంగ లేదా నియతమైన విచారణ జరిపినమీదట యీ శాఖ విజిలెన్సు కమీషనుద్వారా సంబంధించినశాఖ/సంస్థకు అంతిమ నివేదికను పంపుతుంది. లంచం పుచ్చుకొంటున్నట్లు పేరుమోసిన ఉద్యోగుల విషయంలో యీ శాఖ పన్నుగడలుకూడ పన్నుతుంది.

1968 లో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించి ప్రభుత్వోద్యోగులపై వచ్చిన పెక్కు ఫిర్యాదులను యీ శాఖ చేపట్టింది.

సంవత్సర ప్రారంభంనాటికి పెండింగులో ఉన్న 1967 కు చెందిన 68 ప్రాథమిక విచారణలు కాక 1968 లో 166 విచారణలు చేపట్టడం జరిగింది. వీటిలో 85 యీ శాఖ తనంతట తానుగా విచారణ జరిపింది. తక్కిన 81 కేసులు ప్రభుత్వం, విజిలెన్సు కమిషన్, మున్నగువారు కోరినమీదట చేపట్టబడ్డాయి. 95 కేసులలో ఈ శాఖ నియతవిచారణకోసం విజిలెన్సు కమిషను

నుంచి ఉత్తరువులు కోరడం జరిగింది. 18 కేసులలో తదుపరి చర్యకు పూనుకో వలసినదిగా ఆయా శాఖలను కోరడం జరిగింది. సంవత్సరం ఆఖరునాటికి, 69 కేసులు పెండింగులో ఉన్నాయి.

1967 ఆఖరునాటికి పెండింగులో ఉన్న 232 నియత విచారణలుకాక, 1968 లో 188 నియత విచారణలు చేపట్టబడ్డాయి. 210 నియత విచారణలలో (99 గెజిటెడు, 111 నాన్ గెజిటెడు) విజిలెన్సు కమిషనుద్వారా ప్రభుత్వానికి తుది నివేదికలు పంపబడ్డాయి. వాటిలో 166 విచారణలలో, అవినీతికి, లేదా తీవ్రమైన అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు రుజువైనాయి. 33 కేసులలో (11 గెజిటెడు, 22 నాన్ గెజిటెడు) క్రిమినలు ప్రాసిక్యూషనుకు, 72 కేసులలో (40 గెజిటెడు, 32 నాన్ గెజిటెడు) క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు విచారణకు, 59 కేసులలో (28 గెజిటెడు, 31 నాన్ గెజిటెడు) శాఖాపరమైన చర్యకు, 2 కేసులలో (1 గెజిటెడు, 1 నాన్ గెజిటెడు) నేర పరిశోధనశాఖ దర్యాప్తుకు సిఫారసు చేయడం జరిగింది. ఈ యేడు అవినీతి నిరోధకశాఖ జయప్రదంగా 29 వన్నుగడలు (5 గెజిటెడు, 31 నాన్ గెజిటెడు అధికార్లకు) పన్నింది. 13 కేసులలో దర్యాప్తు పూర్తయింది. వాటిలో 11 కేసులలో క్రిమినలు ప్రాసిక్యూషను సిఫారసు చేయబడింది. తక్కిన 2 కేసులలో దర్యాప్తు అధికార్లు పంపిన నివేదికలు సంవత్సరానికి యీ శాఖ పరిశీలనలో ఉన్నాయి. మిగతా కేసుల దర్యాప్తు పెండింగులో ఉన్నది.

1968 లో, ఈ క్రింద తెలిపిన విధముగా శిక్షలకు ఉత్తరువు తీయబడినాయి:

| శిక్ష స్వభావం | శిక్షింపబడిన అధికార్ల సంఖ్య | | |
|---|---|---|---|
| | గెజిటెడు | నాన్ గెజిటెడు | మొత్తం |
| బర్తరపు | 7 | 9 | 16 |
| సర్వీసునుండి తొలగింపు | — | 2 | 2 |
| నిర్బంధ పదవీ విరమణ | — | 1 | 1 |
| హోదా తగ్గింపు | — | — | — |
| వేతనం తగ్గింపు | — | 2 | 2 |
| ఇంక్రిమెంటు నిలుపుదల లేక వాయిదా | 1 | 7 | 8 |
| పించనులో తగ్గింపు | 4 | — | 4 |
| అభిశంసనలు, ఇతర శిక్షలు | 5 | 2 | 7 |
| న్యాయస్థానాలలో నేరస్థాపనలు | 1 | — | 1 |
| మొత్తం | 18 | 23 | 41 |

పరిష్కారం కావలసివున్న కేసుల సంఖ్యను తగ్గించడానికి యీ శాఖ శాయశక్తులా కృషిచేసింది. 1967 లో 162 నియత విచారణలను, 166

ప్రాథమిక విచారణలను పరిష్కరించగా 1968 లో 200 నియత విచారణలు, 160 ప్రాథమిక విచారణలు పరిష్కరించబడ్డాయి. 1968 ఆరంభంలో 232 నియత విచారణలు, 68 ప్రాథమిక విచారణలు పెండింగులో వుండగా ఆ సంవత్సరం ఆఖరునాటికి 210 నియత విచారణలు, 69 ప్రాథమిక విచారణలు పెండింగులో ఉన్నాయి. అదనపు సిబ్బంది మంజూరుకోసం అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు ప్రతిపాదనలు సమర్పించారు. అవి పరిశీలనలో ఉన్నాయి.

## ఆంధ్రప్రదేశ్ విజిలెన్సు కమీషను

(ఓటు చేసినది రూ. 1,89,800)

అవినీతి నిరోధనపై సంతానం కమిటీ నివేదికలోని సిఫార్సులను పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్ర విజిలెన్సు కమీషను మోస్తరుగానే రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య విజిలెన్సు కమీషనును 1964 లో ఏర్పాటుచేసింది. మొదటి విజిలెన్సు కమీషనరుగా ఆంధ్రప్రదేశ హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తిని నియమించడం జరిగింది. మొదటి విజిలెన్సు కమీషనరు 27-6-64 తేదీనుండి 27-6-67 తేదీవరకు పదవిలో వున్నారు. కొంతకాలం అదనపు బాధ్యతలను వహించినమీదట రెండవ విజిలెన్సు కమీషనరు 29-10-67 తేదీన పదవిని స్వీకరించారు.

ఈ పథకం క్రింద రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం వర్తించే విషయాలకు సంబంధించి ఈ కమీషనుకు విచారణాధికారం, ఇతర అధికారాలు ఉంటాయి. తగిన ఏజన్సీ ద్వారా అఖిలభారత సర్వీసులోని సభ్యులతోసహా ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి. దుష్ప్రవర్తన. నిజాయితీ లేకపోవడం లేక ఇతర విధాలైన అక్రమాలు లేక అపరాధాలకు సంబంధించిన ఏదేని వ్యవహారాన్నిగాని ఫిర్యాదునుగాని విచారణ చేయడానికి లేదా విచారణ జరిపించడానికి విజిలెన్సు కమీషనుకు అధికారాలు వుంటాయి. శాఖలు, అవినీతి నిరోధక శాఖ జరిపిన విచారణ తాలూకు నివేదికలు అందినమీదట, క్రిమినలు ప్రాసిక్యూషను జరపడం. క్రమశిక్షణ వ్యవహారాలకు సంబంధించిన ట్రిబ్యునలు విచారణ జరపడం లేదా శాఖవారి చర్యలు లేదా చర్యను విరమించుకోవడంవంటి విషయాలలో తీసుకోవలసిన తదుపరి చర్యగురించి ఈ కమీషను సంబంధించిన అధికారి వర్గానికి సలహా యిస్తుంది. క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు అందజేసే నివేదికలను కూడా అది పరిశీలిస్తుంది. అంతేకాకుండా సంబంధించిన ప్రభుత్వోద్యోగిపై విధింపబడు దండన విషయంలో ప్రభుత్వం తాత్కాలికంగా ఒక నిర్ణయానికి రాకపూర్వము. వాస్తవంగా తనమీద దండన విధించకముందు. ఆ దండన గురించి ఉద్యోగి చేసుకొన్న ఏదైన ఫిర్యాదు చేరిన తర్వాతను తీసుకోదగు తదుపరి చర్యను గురించి ఈ కమీషను ప్రభుత్వానికి సలహా యిస్తుంది.

కమీషను పథకంలో నిబంధించిన ప్రకారం ప్రతి సచివాలయ శాఖకు ప్రభుత్వ ఉప కార్యదర్శి హోదాకంటె తక్కువగాని హోదాగల ఒక ప్రధాన విజిలెన్సు అధికారిని నియమించడం జరిగింది. ప్రధాన విజిలెన్సు అధికారి, వ్యవస్థ

కరణ, కార్యవిధానాల అధికారుల విధులను ఏకంచేసి సచివాలయ శాఖలలో ఒకే అధికారికి అప్పగించవలసిందిగా ఉత్తరువు చేయడం జరిగింది. కలెక్టర్లు వారి వారి అధికార క్షేత్రాలలో ప్రధాన విజిలెన్సు అధికార్లుగా వుంటారు. విజిలెన్సు అధికార్లు శాఖాధిపతుల కార్యాలయాలలోను, సంస్థలలోను నియమించబడ్డారు.

విజిలెన్సు కమీషను తన విధులను, బాధ్యతలను సక్రమంగాను, సమర్థవంతంగాను నిర్వహించే నిమిత్తం అవసరమైన సిబ్బంది సమకూర్చబడింది అంతేగాక అక్కడికక్కడే విచారణ జరపడానికి, నిఘా వేసి ఉంచడానికిగాను ఒక ఫ్లయింగు స్క్వాడు సేవలు కూడా లభ్యం చేయబడ్డాయి.

కమీషను ప్రారంభించబడినప్పటి నుంచి అంటే 27-6-64 తేదీనుండి 31-3-66 తేదీవరకు గల కాలంలో కమీషను కార్యకలాపాలను వివరించే మొదటి నివేదిక 7-7-66 తేదీన రాష్ట్ర శాసన మండలి ఉభయ సభల సమక్షంలో వుంచబడింది. 1-4-66 తేదీ నుండి 31-3-67 తేదీవరకు గల కాలానికి సంబంధించిన రెండవ వార్షిక నివేదిక 3-8-67 ఉభయ సభల సమక్షంలో వుంచబడింది. కమీషనుకు సంబంధించి 1-4-1967 నుండి 31-3-1968 వరకు గల కాలానికి చెందిన మూడవ వార్షిక నివేదిక 1968 డిశంబరు 11 వ తేదీన శాసన పరిషత్తు సమక్షంలోను, 1969 మార్చి 8 వ తేదీన శాసన సభ సమక్షంలోను ఉంచబడింది.

1-4-68 నుండి 31-12-68 వరకు గల కాలంలో కమీషనుకు 4,231 కేసులు అందాయి. అందులో ఫిర్యాదులు, సలహాలు, అభిప్రాయాలు వగైరాలకు సంబంధించినవి వున్నాయి. ఈ కాలంలో 31 ప్రాథమిక విచారణలు, 32 నియత విచారణలు జరపడానికి కమీషను ఆదేశించింది. అవినీతి నిరోధక శాఖ పన్నిన 29 పన్నుగడలు కమీషను దృష్టికి తేబడ్డాయి. 4 కేసులలో క్రిమినలు ప్రాసిక్యూషను జరపవలసిందిగాను, 18 కేసులలో ప్రతిపాదన చేసుకొనే నిమిత్తం సంబంధించిన అధికారులను క్రమశిక్షణా వ్యవహారాల ట్రిబ్యునలు సమక్షంలోకి పంపవలసిందిగాను, 30 కేసులలో శాఖాపరమైన చర్య తీసుకోవలసిందిగాను ప్రభుత్వానికి కమీషను సలహా ఇచ్చింది. 114 కేసులలో తదుపరి చర్యలను విరమించవలసిందిగా ఆయా శాఖలకు సలహా ఇవ్వడం జరిగింది. ఈ కాలంలో 233 అడిటు నివేదికలను, కమీషను పరిష్కరించింది. క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలుకు సంబంధించిన 59 కేసులను ప్రభుత్వం కమీషనుకు నిర్దేశించింది. తదనంతరం విన్నవించుకొన్న కేసులు కూడా ఇందులో వున్నాయి. ఇందులో బ్యాచ్‌లుగా వున్న కేసులు కూడా వున్నాయి. 65 కేసుల విషయంలో తదుపరి ఏమిచర్య తీసుకోవాలో కమీషను ప్రభుత్వానికి సలహా ఇచ్చింది.

కమీషను యిచ్చిన సలహాను ప్రభుత్వ అంగీకరించకుండా వున్న సందర్భం ఇంతవరకు లేదు.

ఈ కమీషను వుండటంవల్ల తమ ఫిర్యాదులను చూడటానికి ప్రత్యేకంగా ఒక సంస్థ వున్నదనే భావం ప్రజలలో కలిగింది. కమీషను అవినీతికి సంబంధించిన కేసులు చూస్తుండడమేకాకుండా, కార్యవిధానాలు జాప్యాలు వాటికి సంబంధించిన ఇతర వ్యవహారాల విషయంలో కూడా ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది.

## [హెచ్. బి.] ప్రభుత్వ గృహాలు, గ్యారేజీలు

*(ఓటు చేసినది రూ. 6,44,300)*

ప్రభుత్వ గృహాలశాఖ నియంత్రణ క్రింద హైదరాబాదులో రెండు అతిథి గృహాలున్నాయి. అవి (1) లేక్ వ్యూ అతిథి గృహం, (2) గ్రీన్‌లాండ్సు అతిథి గృహం, రాష్ట్రం సందర్శించే అత్యంత ప్రముఖ వ్యక్తులకు. ప్రభుత్వ అతిథులకు ఇక్కడ ఉన్నంతకాలం వసతి, రాకపోకల సౌకర్యాల క్రింద అయ్యే ఖర్చు పైన పేర్కొన్న పద్దుక్రింద వ్రాయబడుతుంది. మంత్రుల నివాస గృహాల్లో సరంజామా ఏర్పాటుకు, మంత్రులు వగైరాలు వినియోగించే ప్రభుత్వ కార్ల నిర్వహణకు, ప్రభుత్వ ఉత్సవాల ఏర్పాటుకయ్యే వ్యయంకూడా ఈ పద్దుక్రిందే ఖర్చు వ్రాయబడుతుంది. ప్రభుత్వ ఉత్సవాలు జరిగే షామియానాలు నిర్వహణ వ్యయంకూడా పై పద్దుక్రిందే ఖర్చు వ్రాయబడుతుంది.

## [డి.] హైదరాబాదు హౌసు, న్యూఢిల్లీ

*(ఓటు చేసినది రూ. 3,12,500)*

న్యూఢిల్లీలోని హైదరాబాదు హౌసు భారత ప్రభుత్వంవారి బాడుగక్రింద ఉన్నది. న్యూఢిల్లీలోని హైదరాబాదు హౌసు సిబ్బంది వ్యయం, నిర్వహణ ఖర్చులు పై పద్దుక్రింద వ్రాయబడతాయి.

న్యూ ఢిల్లీలోని ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వానికి ఒక అతిథి గృహం వున్నది. న్యూ ఢిల్లీ సందర్శించే ఆంధ్ర ప్రదేశ మంత్రులకు, శాసన సభ్యులకు, ప్రభుత్వ అధికార్లకు యీ అతిథిగృహంలో వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ అతిథి గృహం నిర్వహించడానికయ్యే ఖర్చు పై పద్దుక్రింద వ్రాయబడుతుంది.

## [ఎ. II] న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ప్రత్యేక కమీషనరు

*(ఓటు చేసినది రూ. 76,400)*

ఈ దిగువ తెలిపిన కర్తవ్యాలను, బాధ్యతలను నిర్వహించడంకోసం ప్రత్యేక కమీషనరు ఒకరు ఉంటారు :

(1) కేంద్ర ప్రభుత్వంతో సన్నిహితసంబంధం పెట్టుకొని అధిక ప్రాధాన్యం గల పరిణామాలను గురించి ముఖ్యంగా ప్రణాళిక పథకాలను గురించి ఉపయోగకరమైన సమాచారాన్ని మన ప్రభుత్వానికి అందజేయడం,

(2) మన ప్రభుత్వం ప్రారంభించిన పనుల విషయంలో తదుపరిచర్య తీసికోవడం,

(3) ఢిల్లీలోని మన ప్రభుత్వ ప్రతినిధి తగు సమాచారం పొంది మన ప్రభుత్వ అధికారులస్థావే పాల్గొనదగిన సభలలోను, సమావేశాలలోను కమిటీల లోను వారి తరపున హాజరుకావడం,

(4) ప్రత్యేక సంబంధం పెట్టుకోవడంవల్ల మన రాష్ట్ర పారిశ్రామిక ఆర్థికాభివృద్ధికి లేదా ఇతర ప్రయోజనాలకు తోడ్పడగల విదేశీ సాంకేతిక బృందాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రాముఖ్యతగల విదేశీయుల రాక గురించి మన ప్రభుత్వానికి తెలపడం,

(5) అన్ని రంగాలలోను కేంద్రప్రభుత్వ కార్యకలాపాలు, ఆర్థిక, సాంఘిక, రాజకీయేతర కార్యక్రమాలను నిర్వహించే అఖిల భారత సంస్థల కార్యకలాపాలు వర్తించు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలపట్ల సాధారణ శ్రద్ధవహించడం,

(6) మన ప్రభుత్వశాఖలలో ఏ శాఖ అయినా స్పష్టంగా ఆదేశించినప్పుడు వివిధ విషయాలన్నింటిలోను ఈ ప్రభుత్వానికి ప్రతినిధిగా వ్యవహరించడం.

పైన తెలిపిన అధికారి రాష్ట్ర ప్రభుత్వంతో సదా సంబంధం కలిగివుండి త్వరగా సమాచారం అందజేయటానికై ఢిల్లీలోని ఆయన కార్యాలయంలోను. హైదరాబాదులోని సాధారణ పరిపాలన శాఖలోను టెలెక్స యంత్రం ఏర్పాటు చేయబడింది.